RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 158, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, గురువారం - 18 - సెప్టెంబర్ - 2025 , వెల రూ.5/-

## గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్.. ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి



- బుధవారం ఉదయం సమయంలో సమాచారం అందింది
- ఎదురు కాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు.
- మొడస్కే గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో యాంటీ నక్సల్ ఆపరేషన్

హైదరాబాద్ : వరుస ఎన్‌కౌంటర్లతో సతమతమవుతోన్న మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. మహరాష్ట్రలోని గడ్చ రోలి జిల్లా పరిధిలోని జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మహిళా మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. వివరాల్లోకి వెళితే.. మిగతా.. 2లో

## అమెరికా టారిఫ్‌ల ప్రభావాన్ని తట్టుకున్న భారత ఆర్థిక వ్యవస్థ: బ్యాంకు నివేదిక






- పటిష్టమైన దేశీయ వినియోగం, జీఎస్టీ సంస్కరణలే కారణం
- భారత మార్కెట్లను కాపాడుతున్న దేశీయ మ్యూచువల్ ఫండ్ల పెట్టుబడులు
- ఈ ఏడాది సెన్సెక్స్ మార్కెట్ విలువ 66.5 బిలియన్ డాలర్ల వృద్ధి
- బ్యాంక్ ఆఫ్ బరోడా నివేదికలో కీలక విశ్లేషణ

## ట్రంప్ కు మరో షాక్.. భారత్‌కు రానున్న యూకే ప్రధాని స్టార్మర్




- అక్టోబర్‌లో భారత్‌లో పర్యటించనున్న బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్
- ముంబైలో జరగనున్న ఫిన్‌టెక్ సదస్సులో పాల్గొనే అవకాశం
- ఇరు దేశాల మధ్య వాణిజ్య సంబంధాల బలోపేతమే లక్ష్యం

# తెలంగాణ సాయుధ పోరాటం చాలా గొప్పది





### : ప్రజాపాలన దినోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ కలిసి రావాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు పిలుపునిచ్చారు. ప్రజల ఆకాంక్ష మేరకు ఆవిష్కృతమైన తెలంగాణ రాష్ట్రంలో ఇప్పుడు అభివృద్ధి సాధించుకోకపోతే భవిష్యత్ తరాలకు తీరని నష్టం చేసిన వారిగా మిగిలిపోతామని అన్నారు. "తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములమవుదాం. అందుకు అందరం ప్రతిజ్ఞ తీసుకుందాం. ఈ తెలంగాణను ప్రపంచంతో పోటీ పడే విధంగా తీర్చిదిద్దుకుందాం. ఎజెండాలు, జెండాలు పక్కన పెట్టి ప్రభుత్వం ప్రణాళికా బద్ధం చేస్తున్న అభివృద్ధిలో కలిసిరండి. ఈ ప్రభుత్వం ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుంది. ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదం అండగా ఉన్నంత కాలం ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంవైపు నడిపిస్తాం. ఈ రోజు సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి ప్రపంచంతో పోటీ పడే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని తీర్చిదిద్దుతానని, అందుకు మీ అందరి.. మిగతా.. 2లో

- పబ్లిక్ గార్డెన్స్ లో జరిగిన ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి
- తెలంగాణ సాయుధ పోరాటంలో మహిళల పాత్ర అపూర్వమన్న సీఎం
- మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని వెల్లడి
- రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్న సీఎం

## ప్రధాని మోదీ బర్త్‌డే స్పెషల్.. ప్రపంచ రికార్డు దిశగా భారీ రక్తదాన శిబిరం



- అహ్మదాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద రక్తదాన శిబిరం
- ప్రారంభించిన గుజరాత్ హెూంమంత్రి హర్ష్ సంఘ్వీ
- రక్తదాన అమృత్ మహెూత్సవ్ 2.0 పేరిట భారీ ఈవెంట్
- 75 దేశాల్లో 3 లక్షల యూనిట్ల రక్తం సేకరణే లక్ష్యం
- సేవే పరమావధి అనే మోదీ స్ఫూర్తితోనే ఈ కార్యక్రమం

# ఇల్లు చక్కదిద్దేది మహిళలే!.. వారే ఇంటికి బెస్ట్? ఫైనాన్స్? మినిస్టర్?

- ఏపీలో ప్రతి ఒక్కరికీ హెల్త్?కార్డ్?
- రూ.2.5 లక్షల బీమా సదుపాయం..
- ఐదుకోట్ల మంది ఆరోగ్య రికార్డులు తయారు చేస్తున్నాం
- ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



: ప్రతి ఇంటికి బెస్ట్ ఫైనాన్స్ మినిస్టర్ ఆ ఇంటి మహిళ.. చిన్న లేదా పెద్ద కుటుంబాలలో ఇల్లు చక్కది మహిళలే అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. విశాఖలో జరిగిన 'స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి మాట్లాడుతూ దేశానికి సమర్థ ఆర్థిక మంత్రిగా నిర్మల పనిచేస్తున్నారని కొనియాడారు. నిర్మల సీతారామన్?ను చూసి గర్వపడుతున్నాను అని తెలిపారు. స్వస్థ్ నారీ-సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం చరిత్రను నిలిచిపోతుందని సీఎం అన్నారు.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ



- రాజకీయ పార్టీ పెడుతున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న
- నేడు హైదరాబాద్‌లో అధికారికంగా ప్రకటించనున్న వైనం
- బీసీల ఆత్మగౌరవమే తమ పార్టీ అజెండా అని వెల్లడి

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో మరో కొత్త అధ్యాయానికి తెరలేవనుంది. ఎమ్మెల్సీ, జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ సొంత మిగతా.. 2లో

## ఏపీ వేగంగా అభివృద్ధి చెందడానికి మూడు ప్రధాన కారణాలు ఇవే!



- గడిచిన 15 నెలల్లోనే ఏపీకి 10 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు
- చంద్రబాబు వల్లే ఇది సాధ్యమైందని వెల్లడి
- క్వాంటమ్ వ్యాలీ, డేటా సిటీలతో రాష్ట్ర రూపురేఖల మార్పు ఖాయం
- ఏఐ అవకాశాలను అందిపుచ్చుకునేలా విద్యార్థులకు ప్రత్యేక పాఠ్యాంశాలు
- పరిశ్రమల ఏర్పాటుకు అవరోధంగా ఉన్న నిబంధనల సరళీకరణ
- విశాఖలో నవంబర్ 14, 15 తేదీల్లో భాగస్వామ్య సదస్సు-2025

ఆంధ్రప్రదేశ్‌లో వ్యాపార నిర్వహణ వేగాన్ని (స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్) కేవలం మాటలకే పరిమితం చేయకుండా చేతల్లో చూపిస్తున్నామని, దీనికి నిదర్శనంగానే మిగతా.. 2లో

## శ్రీనగర్‌లో త్రివర్ణ పతాకంతో మోడీ కార్యకర్తగా నాడు.. ప్రధానిగా నేడు..

- భారతీయ జెండా చేత బట్టి చీనాబ్ రైలు వంతెనపై ఒంటరిగా కవాతు
- చీనాబ్ రైలు వంతెనపై త్రివర్ణ పతకాన్ని ఊపుతూ ప్రధాని మోడీ నడిచారు.
- అలా టీ అమ్ముతూ ఆర్ఎస్ఎస్ తో పరిచయం మోడీ జీవితాన్ని సమూలంగా మార్చేసింది.
- భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో 1991 ఏక్తా యాత్ర చేపట్టింది.
- ప్రధానమంత్రి త్రివర్ణ పతాకాన్ని ఊపడం కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం

బిజెపి అధ్యక్షుడు మురళీ మనోహర్ జోషి ఈ యాత్రకు నేతృత్వం వహించారు.




ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పుట్టిన రోజు వేడుకలను యావత్ భారత దేశం ఘనంగా జరుపుకుంటుంది. నేడు మోడీ 75వ యేట అడుగుపెట్టారు.ప్రధాని మోడీ పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి. నరేంద్ర మోడీ గుజరాత్ లోని వాద్ నగర్ లో హీరా బెన్, దామోదర్ దాస్ ముల్ చంద్ మోడీలకు 1950 సెప్టెంబర్ 17 న జన్మించారు. పెద్ద కుమారుడు సోమాభాయ్ మోడీ. మిగతా.. 2లో

## మహిళా ఆరోగ్యం.. పేదల సంక్షేమానికి పెద్దపీట

- మహిళా ఆరోగ్యం.. పేదల సంక్షేమానికి పెద్దపీట
- ఆడబిడ్డలకు అండగా తెలంగాణ ప్రభుత్వం
- : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




హైదరాబాద్ : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి బుధవారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన తిరుమలాయపాలెం గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో "స్వస్త్ నారీ - స్వశక్త్ పరివార్ అభియాన్" మిగతా.. 2లో

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



- సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 2 వరకు తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు
- తొలి ఆహ్వాన పత్రికను సీఎం చంద్రబాబుకు అందించిన టీటీడీ
- బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సీఎంకు వివరించిన టీటీడీ బృందం

నేటి శుభోదయ



# తెలంగాణ సాయుధ పోరాటం చాలా గొప్పది

మొదటి పేజి తరువాయి

సహకారం, ఆశీర్వాదం ఉండాలి" అని ప్రజాపాలన దినోత్సవ వేదిక నుంచి ముఖ్యమంత్రి గారు విజ్ఞప్తి చేశారు. నిజాం నియంతృత్వ పాలనపై సాయుధ పోరాటంతో సామాన్యుడు సాధించుకున్న విజయానికి గుర్తుగా సెప్టెంబర్ 17 న నిర్వహిస్తున్న ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా పబ్లిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి గారు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. సాయుధ బలగాల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం రాష్ట్ర ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. "నిజాం నిరంకుశ పాలనపై జరిగిన పోరాటంలో 1948, సెప్టెంబర్ 17 రోజున ప్రజలు విజయం సాధించి, స్వేచ్ఛా పతాకను ఎగుర వేసిన రోజు. అందుకే ఇది ప్రజా పాలన దినోత్సవం. రాష్ట్ర ప్రజలందరికీ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు. అణచివేత, పెత్తందారీతనం, నియంతృత్వం, బానిసత్వం సంకెళ్లను బద్ధలు కొట్టి స్వేచ్ఛకు ఊపిరి పోయడానికి ఊపిరి వదిలిన వందలాది మంది అమరులకు ఈ సందర్భంగా ఘన నివాళి అర్పిస్తున్నాను. సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక మైలురాయి. అదే విధంగా డిసెంబర్ 7, 2023 స్వరాష్ట్ర ప్రజాస్వామ్య ప్రస్థానంలో మరో మైలు రాయి. 77 ఏళ్ల తెలంగాణ ప్రస్థానాన్ని, పోరాట చరిత్రను, ఇక్కడ ఉద్భవించిన ఉద్యమాల సరళిని సంపూర్ణంగా ఆకళింపు చేసుకుని, ప్రజల ఆకాంక్షలను అర్థం చేసుకుని మేం ఈ రోజు పరిపాలన చేస్తున్నాం. అహంకారపు ఆలోచనలు, బంధు ప్రీతి, ఆశ్రిత పక్షపాతానికి మా పాలనలో తావు లేదు. కష్టమైనా, నష్టమైనా ప్రజలతో పంచుకుంటున్నాం. ప్రజల ఆకాంక్షలు, వారి ఆలోచననే ప్రమాణికంగా నిర్ణయాలు తీసుకుంటున్నాం. తీసుకున్న నిర్ణయాలలో మంచి చెడులను విశ్లేషించే అవకాశం ఇస్తున్నాం. తప్పులుంటే దిద్దుకుంటున్నాం. మంచి చేయడమే బాధ్యతగా భావిస్తున్నాం. అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడాలన్న తపనతో పని చేస్తున్నాం. విద్యనే మన విజయానికి వజ్రాయుధం అని మేం నమ్ముతున్నాం. గొప్ప విజన్‌తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ మోడల్ స్కూళ్ల ఆలోచన చేశాం. భవిష్యత్‌లో తెలంగాణ విద్య వ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు ఈ స్కూళ్లు కేంద్రాలుగా మారబోతున్నాయి. విద్యపై మేం చేస్తున్న వ్యయం ఖర్చు కాదు. భవిష్యత్ తెలంగాణకు పెట్టుబడిగా మేం భావిస్తున్నాం. రాష్ట్ర విద్యా పాలసీని త్వరలో తీసుకురాబోతున్నాం. మహిళా ఉన్నతి – తెలంగాణ ప్రగతి" నినాదంతో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్న లక్ష్యంతో మేం చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. మహిళలు నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్, మహిళా మార్ట్ లు అందుకు నిదర్శనం. హరిత విప్లవం నుండి ఉచిత విద్యుత్ వరకు, రుణమాఫీ నుండి రైతు భరోసా వరకు రైతుల కోసం మనం రూపొందించిన సంక్షేమ పథకాలు



ఎప్పటికప్పుడు కొత్త చరిత్రను సృష్టిస్తున్నాయి. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణాలు మాఫీ చేసి దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా రైతులను ఆదుకున్నాం. రైతు భరోసా కింద తొమ్మిది రోజుల్లో 9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేసి పెట్టుబడికి భరోసా ఇచ్చాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా రైతుల సంక్షేమం విషయంలో రాజీ పడలేదు. కేవలం ఏడాది కాలంలో లక్షా నాలుగు వేల కోట్ల రూపాయలు రైతుల ప్రయోజనాలపై ఖర్చు చేసిన ప్రభుత్వం ఈ దేశంలో మరొకటి లేదు. ప్రజా ప్రభుత్వం తొలి 20 నెలల్లోనే ఎలాంటి వివాదాలకు ఆస్కారం లేకుండా సుమారు 60 వేల ఉద్యోగాల భర్తీ చేశాం. సివిల్ సర్వీసెస్ అభ్యర్థులను ప్రోత్సహించాలన్న లక్ష్యంతో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ద్వారా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నాం. భూ పోరాటాల చరిత్రనే తెలంగాణ చరిత్ర. గత ప్రభుత్వం తెచ్చిన ధరణి కారణంగా తెలంగాణ రెవెన్యూ వ్యవస్థ మొత్తం అస్తవ్యస్తమైంది. అందుకే భూ భారతి చట్టం తెచ్చాం. క్షేత్ర స్థాయిలో ఈ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు ఇటీవలే 5 వేల మంది గ్రామ పాలనా అధికారులను నియమించాం. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు గ్రామాల్లో పేదల ఆత్మగౌరవ ప్రతీకలు. కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని బెండలపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్నప్పుడు ఆ పేదల కళ్లలో చూసిన ఆనందం నాకు ఎనలేని తృప్తినిచ్చింది. సన్నబియ్యం సంక్షేమ పథకానికి ఈ రోజు కేరాఫ్ అడ్రస్ తెలంగాణ. దేశంలో మరే రాష్ట్రంలో ఇటువంటి పథకం లేదు. రాష్ట్రంలోని 3.10 కోట్ల మందికి నిత్యం సన్నబియ్యంతో ఈ రోజు భోజనం చేయగలుగుతున్నారు. కృష్ణా, గోదావరి నదులు తెలంగాణ జీవనాడులు. ఆ నదుల్లో మనకు హక్కుగా దక్కాల్సిన నీటి వాటాలపై రాజీ పడేది లేదు. ప్రతి చుక్క నీటిపై పక్కా హక్కులు సాధించే దిశగా కృష్ణా జలాల విషయంలో న్యాయ పోరాటానికి సిద్ధమయ్యాం. కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయంగా రావాల్సిన 904 టీఎంసీల వాటాను సాధించి తీరేలా వ్యూహరచన చేస్తున్నాం. ఆ దిశగా మొత్తం రాష్ట్రానికి మేం మాస్టర్ ప్లాన్‌ను తయారు చేస్తున్నాం. రోడ్లు, విద్యుత్, రహదారులు, రవాణా సదుపాయాలు, మురుగు నీటి పారుదల, వాతావరణ స్వచ్ఛత ఇలా అన్నీ కోణాల్లో అత్యంత స్వచ్ఛమైన, సుఖమైన జీవన ప్రమాణాలతో కూడిన నగరంగా హైదరాబాద్‌ను మార్చాలి. లక్షల కోట్ల అంతర్జాతీయ పెట్టుబడులకు హైదరాబాద్ కేరాఫ్ అడ్రస్‌గా మారుతోంది. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు, గాంధీ సరోవర్ ప్రాజెక్టు ఉండబోతున్నాయి. మూసీ పరివాహక ప్రాంతం నైట్ ఎకానమీ కొనసాగించేలా తీర్చిదిద్దాలని సంకల్పించాం. ప్రపంచానికే ఆదర్శంగా నిలబడే మూసీ పునరుజ్జీం కోసం రూపొందించనున్న ప్రణాళికలను 2025 డిసెంబర్ 9 న ఆవిష్కరిస్తాం. ఓఆర్ఆర్‌పై తలపెట్టిన గేట్ వే ఆఫ్ హైదరాబాద్ ఒక గొప్ప స్వాగత తోరణంగా నిలుస్తుంది. 24 వేల కోట్ల రూపాయల అంచనాతో మెట్రో రెండవ దశ విస్తరణ ప్రాజెక్టును చేపడుతున్నాం. ఇప్పుడున్న 69 కిలోమీటర్ల మెట్రో మార్గానికి అదనంగా రెండో దశలో 76.4 కిలోమీటర్ల మేర మెట్రో రైలు నిర్మాణం జరుగుతుంది. రాష్ట్ర అభివృద్ధికి రాచమార్గంగా నిలబడనున్న 360 కిలో మీటర్ల రీజినల్ రింగ్ రోడ్డుకు అనుగుణంగా రీజినల్ రింగ్ రైల్ కోసం కేంద్రం దాదాపుగా అంగీకరించింది. గ్రీన్ ఫీల్డ్ హైవే తో పాటు ఫ్యూచర్ సిటీ నుంచి అమరావతి మీదుగా చెన్నై బుల్లెట్ ట్రెయిన్ అడుగుతున్నాం. ఏ గ్రామమైనా, జిల్లా అయినా, రాష్ట్రం, దేశం ముందుకు వెళ్లాలంటే ప్రణాళికలు అవసరం. 2047 నాటికి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం మాది. ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. డిసెంబర్ 9 న రాష్ట్ర ప్రజలకు అంకితం చేస్తాం. ఈ సంకల్ప పత్రాన్ని కార్యాచరణలో పెట్టి 2047 నాటికి దేశ ప్రగతిలో తెలంగాణది కీలక పాత్రగా చేయడమే మా సంకల్పం. మా సంకల్పానికి నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆశీస్సులు కావాలి. సాయుధ పోరాట స్ఫూర్తితో మొదలైన మన ప్రయాణం... ప్రపంచ వేదికపై తెలంగాణ జెండా ఎగిరే స్థాయికి చేరాలి. ఆ బాధ్యత మాది. అందుకు ప్రజల సంపూర్ణ సహకారం కావాలి.." అని అన్నారు. ఈ ప్రజా పాలన దినోత్సవ వేడుకలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు గారు, డీజీపీ జితేందర్ గారితో పాటు ఉన్నతాధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అమెరికా టారిఫ్‌ల ప్రభావాన్ని తట్టుకున్న
## భారత ఆర్థిక వ్యవస్థ: బ్యాంకు నివేదిక

అమెరికా విధించిన దిగుమతి సుంకాల ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై పెద్దగా పడలేదని, దేశీయంగా ఉన్న బలమైన ఆర్థిక మూలాలు, పటిష్టమైన వినియోగం, జీఎస్టీ 2.0 సంస్కరణలే దీనికి ప్రధాన కారణమని బ్యాంక్ ఆఫ్ బరోడా తన నివేదికలో వెల్లడించింది. విదేశీ ఇన్వెస్టర్లు అమ్మకాలకు తెగబడినప్పటికీ, దేశీయ ఇన్వెస్టర్లు భారీగా పెట్టుబడులు పెట్టడం మార్కెట్లకు రక్షణ కవచంలా నిలిచిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు. బ్యాంక్ ఆఫ్ బరోడా బుధవారం విడుదల చేసిన నివేదిక ప్రకారం, జీఎస్టీలో చేపట్టిన సంస్కరణలు, ఆర్బీఐ ముందుగానే వడ్డీ రేట్లను తగ్గించడం వంటి చర్యలు భారత ఈక్విటీ మార్కెట్ వృద్ధికి దోహదపడ్డాయి. ఈ కారణాల వల్లే విదేశీ ఒడిదొడుకుల నుంచి మార్కెట్లు తట్టుకోగలిగాయని నివేదిక స్పష్టం చేసింది. అమెరికా టారిఫ్‌లు విధించినప్పటికీ, 2025 సంవత్సరంలో సెన్సెక్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ 66.5 బిలియన్ డాలర్ల మేర పెరగడం గమనార్హం. మార్కెట్లు ఇప్పటికే టారిఫ్‌ల అనిశ్చితిని అధిగమించి, దేశ ఆర్థిక వ్యవస్థ బలంపై దృష్టి సారించాయని నివేదిక తెలిపింది. ఈ ఏడాది జనవరి నుంచి ఏప్రిల్ మధ్య కాలంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టారిఫ్‌లను ప్రకటించినప్పుడు, అమెరికా మార్కెట్లు డౌజోన్స్, ఎస్ అండ్ పీ 500 సూచీలు 6.1 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువను కోల్పోయాయి. కానీ, అదే సమయంలో భారత్, హాంగ్‌కాంగ్, బ్రెజిల్, చైనా వంటి దేశాలు సానుకూల రాబడులను నమోదు చేశాయి. జెఫరీస్ గ్లోబల్ హెడ్ ఆఫ్ ఈక్విటీ స్ట్రాటజీ క్రిస్టోఫర్ వుడ్ కూడా ఇదే విషయాన్ని బలపరిచారు. విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లు (ఎఫ్‌పీఐలు) భారీగా అమ్మకాలు జరుపుతున్నప్పటికీ, దేశీయ మ్యూచువల్ ఫండ్ల నుంచి వస్తున్న పెట్టుబడుల ప్రవాహం వల్లే ఈ ఏడాది భారత మార్కెట్లు 20–30 శాతం పతనం కాకుండా నిలబడ్డాయని ఆయన అన్నారు. గత 25 నెలలుగా దేశీయ ఇన్వెస్టర్ల నుంచి నికరంగా పెట్టుబడులు వస్తూనే ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లోనే వారు ఈక్విటీలలో 37.6 బిలియన్ డాలర్లు పెట్టుబడిగా పెట్టారు. ప్రపంచవ్యాప్తంగా చూస్తే, 2025 మధ్యలో స్టాక్ మార్కెట్లు తిరిగి పుంజుకున్నాయి. టారిఫ్‌లపై 90 రోజుల విరామం, చైనాతో వాణిజ్య యుద్ధానికి తాత్కాలిక విరామం, యూకే, జపాన్ వంటి దేశాలతో అమెరికా ఒప్పందాలు చేసుకోవడం ఇందుకు దోహదపడ్డాయి. అయినప్పటికీ, భారత మార్కెట్ల స్థిరత్వానికి మాత్రం దేశీయ బలమే ప్రధాన కారణంగా నిలుస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## ట్రంప్ కు మరో షాక్..
## భారత్‌కు రానున్న యూకే ప్రధాని స్టార్మర్

భారత్, బ్రిటన్ మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసే దిశగా మరో కీలక ముందడుగు పడనుంది. ఇదే సమయంలో భారత్‌ను ఇబ్బంది పెట్టేందుకు పలు విధాల యత్నిస్తున్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు షాక్ తగలబోతోంది. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటించేందుకు సిద్ధమవుతున్నారు. అక్టోబర్ నెలలో ఆయన పర్యటన ఉండే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో భాగంగా ముంబైలో జరిగే ప్రతిష్టాత్మక ఫిన్‌టెక్ సదస్సులో ఆయన పాల్గొంటారని తెలుస్తోంది. ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోదీ లండన్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటనలో ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం , ఫిన్‌టెక్ రంగంలో సహకారంపై కీలక చర్చలు జరిగాయి. ఆ చర్చలకు కొనసాగింపుగా, ఒప్పందాలను మరింత పటిష్ఠం చేసేందుకే స్టార్మర్ భారత్‌కు రానున్నట్లు సమాచారం. వాస్తవానికి ఈ పర్యటన వేసవిలోనే జరగాల్సి ఉన్నప్పటికీ, కొన్ని కారణాల వల్ల వాయిదా పడింది. దీంతో అక్టోబర్ చివరి నాటికి పర్యటన ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. గత కొంతకాలంగా ప్రధాని మోదీ, స్టార్మర్ పలుమార్లు సమావేశమయ్యారు. గత జూలైలో మోదీ లండన్ పర్యటన సందర్భంగా బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్–3తో కూడా భేటీ అయ్యారు. ఆ సమయంలో మోదీ గౌరవార్థం కింగ్ చార్లెస్ ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. రాబోయే సంవత్సరాల్లో ఇరు దేశాల ఆర్థిక వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని ఇరు దేశాధినేతలు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో స్టార్మర్ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది.

## గడ్చిరోలి జిల్లాలో ఎన్‌కౌంటర్..
## ఇద్దరు మహిళా మావోయిస్టులు మృతి

మొదటి పేజి తరువాయి

ఎటపల్లి తాలూకాలోని మొడస్కే గ్రామం సమీపంలోని అటవీ ప్రాంతంలో గట్టా లోకల్ ఆర్గనైజేషన్ స్క్వాడ్ కు చెందిన మావోయిస్టులు కొందరు క్యాంప్ వేసినట్లుగా బుధవారం ఉదయం సమయంలో సమాచారం అందింది. దీంతో అహేరీ నుంచి పోలీసులు, గడ్చిరోలి పోలీసులు సీ–60 స్పెషల్ యాంటీ నక్సల్ కమాండో బృందం ఐదు యూనిట్లతో కలిసి కూబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. మరోవైపు కేంద్రీయ రిజర్వ్ పోలీస్ బలగం కార్డన్ ఏర్పాటు చేసి ఆపరేషన్‌కు కొ–ఆర్డినేట్ చేసింది. అయితే, సీ–60 టీమ్ అడవిలో జల్లెడ పడుతుండగా.. వారిపైకి మావోయిస్టులు విచక్షణారహితంగా కాల్పులు జరపగా పోలీసులు కౌంటర్ అటాక్ చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మహిళా మావోయిస్టులు తీవ్రమైన బుల్లెట్ గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ మేరకు ఘటనా స్థలంలో ఓ ఆటోమేటిక్ ఏకే–47 రైఫిల్, అధునాతన పిస్టల్‌తో పాటు భారీగా మందుగుండ సామగ్రి, నక్సల్ విప్లవ సాహిత్యం స్వాధీనం చేసుకున్నట్లుగా స్పెషల్ యాంటీ నక్సల్ కమాండ్ టీమ్ స్పష్టం చేసింది. మొడస్కే గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో యాంటీ నక్సల్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతూనే ఉందని పోలీసులు పేర్కొన్నారు.

## ప్రధాని మోదీ బర్త్‌డే స్పెషల్..
## ప్రపంచ రికార్డు దిశగా భారీ రక్తదాన శిబిరం

ప్రధాని నరేంద్ర మోదీ 75వ జన్మదినాన్ని పురస్కరించుకుని గుజరాత్‌లోని అహ్మదాబాద్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. నగరంలోని నరేంద్ర మోదీ స్టేడియంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమాన్ని గుజరాత్ హోంమంత్రి హర్ష్ సంఘ్వీ లాంఛనంగా ప్రారంభించారు. అఖిల భారతీయ తేరాపంత్ యువక్ పరిషత్ (ఏబీటీవైపీ) తమ 61వ వ్యవస్థాపక దినోత్సవం కూడా ఇదే రోజు కావడంతో 'రక్తదాన అమృత్ మహోత్సవ్ 2.0' పేరుతో ఈ భారీ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా హర్ష్ సంఘ్వీ మాట్లాడుతూ.. 'సేవే పరమావధి' అనే ప్రధాని మోదీ ఆశయం స్ఫూర్తితో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రక్తదానం కేవలం ప్రాణాలను కాపాడటమే కాకుండా, సమాజంలో ఐక్యతను పెంపొందించి ఆరోగ్యకరమైన దేశ నిర్మాణానికి దోహదపడుతుందని ఆయన అన్నారు. సాధారణంగా నాయకుల పుట్టినరోజులను వేడుకలతో జరుపుకుంటారని, కానీ మోదీ పాలనలో ఆ రోజును లక్షలాది మంది ముఖాల్లో చిరునవ్వులు పూయించే సేవా దినంగా మార్చారని సంఘ్వీ ప్రశంసించారు. ఇంత భారీ స్థాయిలో శిబిరాన్ని ఏర్పాటు చేసినందుకు నిర్వాహకులను, రక్తదానం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన వేలాది మంది దాతలను ఆయన అభినందించారు. ఈ రక్తదాన కార్యక్రమం కేవలం అహ్మదాబాద్‌కే పరిమితం కాలేదని, ప్రపంచవ్యాప్తంగా 75 దేశాల్లో 7,500కు పైగా శిబిరాలను ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ప్రపంచ స్థాయి ఉద్యమం ద్వారా మొత్తం 3 లక్షల యూనిట్ల రక్తాన్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. కార్యక్రమం అనంతరం మంత్రి హర్ష్ సంఘ్వీ స్టేడియంలోని శిబిరాన్ని సందర్శించి, రక్తదాతలతో, నిర్వాహకులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏబీటీవైపీకి చెందిన సీనియర్ ప్రతినిధులు, వాలంటీర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్న కొత్త పార్టీ

మొదటి పేజి తరువాయి

రాజకీయ పార్టీని ఏర్పాటు చేయబోతున్నారు. బీసీల ఆత్మగౌరవమే ప్రధాన ఎజెండాగా ఈ పార్టీని స్థాపిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ భారత యూనియన్‌లో విలీనమైన చారిత్రక దినమైన సెప్టెంబర్ 17న పార్టీని ప్రకటించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇందుకు సంబంధించిన అధికారిక ప్రకటన నేడు వెలువడనుంది. హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణ హోటల్‌లో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో పార్టీ పేరు, జెండా, సిద్ధాంతాలను ఆయన ప్రకటించనున్నారు. ఈ సందర్భంగా మల్లన్న మాట్లాడుతూ, "తెలంగాణ గడ్డ మీద బీసీలు తమకు తాముగా ఒక రాజకీయ పార్టీని తీసుకొస్తున్నారు. బీసీల ఆత్మగౌరవ జెండా రేపటి నుంచి రెపరెపలాడబోతోంది" అని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బీసీలను కేవలం ఓటు బ్యాంకుగా చూస్తూ మోసం చేస్తున్నాయని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఏ పార్టీ బీసీలను ఎలా వంచించిందో లెక్కలతో వివరిస్తానని ఆయన పేర్కొన్నారు. సెప్టెంబర్ 17వ తేదీని ఎంచుకోవడం వెనుక ఉన్న కారణాన్ని కూడా ఆయన వివరించారు. కొందరు ఈ రోజును విమోచన దినమని, మరికొందరు విద్రోహ దినమని అంటున్నారని, కానీ వాస్తవానికి ఇది తెలంగాణ భారతదేశంలో విలీనమైన రోజని ఆయన గుర్తుచేశారు. అందుకే ఈ చారిత్రక రోజున తమ పార్టీని ప్రారంభిస్తున్నట్లు స్పష్టం చేశారు. పార్టీ విధివిధానాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి పూర్తి వివరాలు నేటి సమావేశంలో వెల్లడయ్యే అవకాశం ఉంది.

## శ్రీవారి బ్రహ్మోత్సవాలకు సీఎం చంద్రబాబుకు ఆహ్వానం



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు హాజరు కావాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబును తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) లాంఛనంగా ఆహ్వానించింది. త్వరలో ప్రారంభం కానున్న ఈ ఉత్సవాల తొలి ఆహ్వాన పత్రికను సీఎంకు అందజేశారు. టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలోని బృందం బుధవారం నాడు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో చంద్రబాబును కలిసింది. ఈ బృందంలో టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యురాలు జానకీదేవి ఉన్నారు. ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రికి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందించి, స్వామివారి తీర్థ ప్రసాదాలను సమర్పించారు. అనంతరం వేద పండితులు సీఎంకు వేదాశీర్వచనాలు పలికారు. ఈ భేటీ సందర్భంగా బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సీఎంకు వివరించినట్లు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. భక్తుల సౌకర్యార్థం చేపడుతున్న చర్యలు, కల్పిస్తున్న సదుపాయాలతో పాటు, ఇటీవల జరిగిన టీటీడీ బోర్డు సమావేశంలోని కీలక నిర్ణయాలను కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. కాగా, ఈ ఏడాది శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 24న ప్రారంభమై అక్టోబర్ 2 వరకు వైభవంగా జరగనున్నాయి.

## ఇల్లు చక్కదిద్దేది మహిళలే!..
## వారే ఇంటికి బెస్ట్? ఫైనాన్స్? మినిస్టర్?

మొదటి పేజి తరువాయి

ఆడపిల్ల ఆరోగ్యం కోసం మెడికల్ టెస్టులు తీసుకురావడం మంచి కార్యక్రమం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా పోషకాహారం ఆరోగ్య సంరక్షణ పై అవగాహన కల్పిస్తారని అన్నారు. మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం అన్నారు. జీఎస్టీ సంస్కరణల ద్వారా ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుంది.. వస్తువుల ధరలు తగ్గుతాయి అన్నారు. స్వదేశీ వస్తువుల్ని వాడాలని ప్రధాని మోదీ పిలుపు నిచ్చారని తెలి పారు. మన వస్తువుల్ని వాడదాం కావాలంటే క్వాలిటీ పెంచుకుందాం అన్నారు. మనం తయారు చేసిన బ్రాండ్లు ప్రపంచమంతా వాడే పరిస్థితి వస్తుందన్నారు. పేదరికం లేని సమాజాన్ని మనం చూడ బోతున్నామని తెలిపారు. పేదరిక నిర్మూలన కూటం ప్రభుత్వం అనే కార్యక్రమం చేపడుతుందని సీఎం అన్నారు.

### ఏపీలో ప్రతి ఒక్కరికీ హెల్త్ కార్డు

ఏపీలో యూనివర్సల్ హెల్త్ కార్డు ద్వారా రాష్ట్రంలో ప్రతీ ఒక్కరికీ రూ.2.5 లక్షల భీమా అందించనున్నామని సీఎం ప్రకటించారు. పేద వాళ్లందరికీ ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్టు ద్వారా రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స లభిస్తుందన్నారు. రాష్ట్రీయ పోషణా మాసం థీమ్స్‌లో భాగంగా ఊబకాయం నియంత్రణ, బ్రెస్ట్ ఫీడింగ్ లాంటి కార్యక్రమాలు చేపడతామన్నారు. అంగన్వాడీల్లో పిల్లలకు అందుతున్న పోషణపై తల్లితో పాటు తండ్రులనూ ఆహ్వానించి సమాచారం ఇస్తున్నామని ఆయన తెలిపారు. సంజీవని ద్వారా టెక్నాలజీ వినియోగించి వైద్య సేవలు అందించేలా పైలట్ ప్రాజెక్టు విజయవంతం అయిందన్నారు. ఐదుకోట్ల మంది ఆరోగ్య రికార్డులు తయారు చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రివెంటివ్ క్యూరెటివ్ కాస్ట్ ఎఫెక్టివ్ విధానంలో వైద్య చికిత్సలు అందించేలా చర్యలు చేపడుతున్నట్లు సీఎం తెలిపారు. విశాఖలో మెడ్ టెక్ పార్కులో వైద్య పరికరాలు రూపొందించి ప్రపంచానికి ఉత్పత్తులు ఎగుమతి చేస్తున్నాం అన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ కు జీఎస్టీ మినహాయింపు ఇచ్చారు.. తద్వారా ఆమేరకు భారం తగ్గిందన్నారు. రాష్ట్రంలో తల్లికి వందనం ద్వారా రూ.15 వేలు ఇచ్చి ప్రోత్సహించాం, దీపం2 ద్వారా మహిళలకు 3 సిలెండర్లు ఇచ్చాం.. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్నా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించేలా స్త్రీశక్తి పథకం అమలు చేస్తున్నాం అని ఆయన తెలిపారు. ప్రధాని మోదీ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లతో మహిళలు ఎమ్మెల్యేలు, ఎంపీలుగా చేయబోతున్నారని ఆయన తెలిపారు.

## ఏపీ వేగంగా అభివృద్ధి చెందడానికి
## మూడు ప్రధాన కారణాలు ఇవే!

మొదటి పేజి తరువాయి



గడిచిన 15 నెలల్లో రాష్ట్రానికి 10 లక్షల కోట్ల రూపాయల భారీ పెట్టుబడులు సాధించగలిగామని రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనిక నాయకత్వం వల్లే ఇది సాధ్యమైందని ఆయన అన్నారు. నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న ప్రతిష్ఠాత్మక 'భాగస్వామ్య సదస్సు – 2025'కు ప్రపంచ పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు లండన్‌లో నిర్వహించిన 'ఆంధ్రప్రదేశ్ – యూకే బిజినెస్ ఫోరం' రోడ్‌షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్ వేగంగా అభివృద్ధి చెందడానికి మూడు ప్రధాన కారణాలున్నాయి. మొదటిది, మాకు సుస్థిరమైన, నిరూపితమైన నాయకత్వం ఉంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గారి గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదు. ఉమ్మడి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఆయన అనుభవం ఇప్పుడు నవ్యాంధ్రకు దిక్సూచిగా మారింది" అని తెలిపారు. రెండో అంశం వ్యాపార నిర్వహణలో వేగానికి ప్రాధాన్యత ఇవ్వడమని, దీనికి ఉదాహరణగా ఆర్సెలర్ మిట్టల్ సంస్థ విషయాన్ని ప్రస్తావించారు. "భారత్‌లోనే అతిపెద్ద స్టీల్ ప్లాంట్‌ను ఏపీలో ఏర్పాటు చేస్తున్న ఆర్సెలర్ మిట్టల్ సంస్థ, తమకు ఎదురైన మూడు సమస్యలను మా దృష్టికి తీసుకురాగా, కేవలం 12 గంటల్లోనే వాటిని పరిష్కరించాం. అందుకే వారు నవంబర్‌లో నిర్మాణ పనులు ప్రారంభించబోతున్నారు" అని వివరించారు. మూడో అంశం, తమ ప్రభుత్వంలో యువ నాయకత్వం ఎక్కువగా ఉండటమని, మంత్రుల్లో 17 మంది కొత్తవారేనని, స్టార్టప్ ఆలోచనా విధానంతో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నామని పేర్కొన్నారు. రాబోయే ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు సృష్టించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని, దేశంలో మరే రాష్ట్రం ఇంత సాహసోపేతమైన హామీ ఇవ్వలేదని లోకేశ్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చబోయే కీలక ప్రాజెక్టుల గురించి వివరిస్తూ, "దక్షిణ ఆసియాలోనే తొలి 158 బిట్ క్వాంటమ్ కంప్యూటర్ జనవరిలో అమరావతికి రానుంది. ప్రధాని మోదీ క్వాంటమ్ మిషన్‌ను ముందుండి నడిపించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ, విశాఖలో డేటా సిటీ ఏర్పాటుతో రాష్ట్ర రూపురేఖలే మారిపోతాయి. ముంబై కంటే రెట్టింపు సామర్థ్యంతో 1.5 గిగావాట్ల డేటా సెంటర్లు విశాఖకు రానున్నాయి" అని తెలిపారు. ఐటీ విప్లవాన్ని భారత్ అందిపుచ్చుకున్నట్టే, ఇప్పుడు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ద్వారా వస్తున్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. దీనికోసం కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో ఏఐని ఒక పాఠ్యాంశంగా ప్రవేశపెడుతున్నామని, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలున్న యువతను తయారుచేయడానికి అక్టోబర్‌లో 'నైపుణ్యం' పోర్టల్‌ను ప్రారంభిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమల స్థాపనకు అడ్డంకిగా ఉన్న నిబంధనలను సరళీకృతం చేస్తున్నామని, ఇందులో భాగంగా కార్మిక సంస్కరణలు, ల్యాండ్ కన్వర్షన్, నాలా ట్యాక్స్ వంటి అంశాలపై కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ చేసిన సూచనలను కేవలం 45 రోజుల్లోనే అమలు చేశామని లోకేశ్ గుర్తుచేశారు. రాష్ట్రంలో 5,000 ఎకరాల్లో స్పేస్ సిటీ నిర్మించబోతున్నామని, ఇందులో భాగంగా 'స్కైరూట్' సంస్థకు వారం రోజుల్లోనే 300 ఎకరాలు కేటాయిం చామని తెలిపారు. విజన్ – 2047 లక్ష్యాలను చేరుకోవడానికి ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతు న్నామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టెక్ మహీంద్రా యూరప్ బిజినెస్ హెడ్ హర్షుల్ అస్నానీ సంధాన కర్తగా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో యూకే డిప్యూటీ హై కమిషనర్ సుజిత్ ఘోష్, ఐసీఐసీఐ బ్యాంకు యూకే సీఈఓ రాఘవ్ సింఘాల్, ఏపీఐఐసీ వైస్ ఛైర్మన్, ఎండీ అభిషిక్త్ కిశోర్ తదితరులు పాల్గొన్నారు. వివిధ అంతర్జాతీయ కంపెనీలకు చెందిన 150 మంది సీఈఓలు, ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## శ్రీనగర్‌లో త్రివర్ణ పతాకంతో మోడీ
## కార్యకర్తగా నాడు.. ప్రధానిగా నేడు..

మొదటి పేజి తరువాయి

అమృత్‌భాయ్ మోడీ రెండవ సంతానం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అతని తోబుట్టువులలో మూడవవాడు. అతని తమ్ముడు ప్రహ్లాద్ మోడీ, తరువాత అతని ఏకైక సోదరి వసంతిబెన్, అతని చిన్న సోదరుడు పంకజ్ మోడీ ఉన్నారు.

1991 ఏక్తా యాత్ర

గుజరాత్ లోని వాద్ నగర్ లో ఛాయ్ అమ్ముతూ జీవనం సాగిస్తున్న తండ్రికి సాయం చేస్తూ చదువుకునేవారు. అలా టీ అమ్ముతూ ఆర్ఎస్ఎస్ తో పరిచయం మోడీ జీవితాన్ని సమూలంగా మార్చేసింది. కార్యకర్తగా ఉన్న సమయంలోనే జమ్మూ కశ్మీర్ సంపూర్ణంగా భారత దేశంలో భాగం కావాలని కోరుకున్నారు. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో 1991 ఏక్తా యాత్ర చేపట్టింది. అప్పటి బిజెపి అధ్యక్షుడు మురళీ మనోహర్ జోషి ఈ యాత్రకు నేతృత్వం వహించారు. డిసెంబర్ 11, 1991న తమిళనాడులోని కన్యాకుమారిలో సుబ్రమణ్య భారతి జన్మదినం రోజున ప్రారంభమైన ఈ యాత్ర జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలో భారత జెండాను ఎగురవేయడంతో ముగిసింది.

లాల్ చౌక్‌లో జాతీయ జెండాను ఆవిష్కరణ

1990లలో జమ్మూ కశ్మీర్లో ఉగ్రవాదం శిఖరాగ్రంలో ఉన్నప్పుడు, వేర్పాటువాద హింస కాశ్మీర్‌ను భారతదేశం నుంచి వేరు చేయడానికి ప్రయత్నించినప్పుడు.. శ్రీనగర్ లోని లాల్ చౌక్‌లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. మురళీ మనోహర్ జోషి తో కలిసి నరేంద్ర మోడీ జాతీయ జెండాను ఆవిష్కరించిన ఫోటో మళ్ళీ ఇప్పుడు నెట్టింట్లో చక్కర్లు కొడుతోంది.

చీనాబ్ రైలు వంతెనపై త్రివర్ణ పతకంతో కవాతు

అంతేకాదు పహల్గామ్ ఉగ్రవాద దాడి, పాకిస్తాన్‌తో జరిగిన సైనిక వివాదం తర్వాత ప్రధాని మోడీ చేతిలో భారతీయ జెండా చేత బట్టి చీనాబ్ రైలు వంతెనపై ఒంటరిగా కవాతు చేశారు. శక్తివంతమైన సందేశాన్ని ఇచ్చారు. జమ్మూ అండ్ కాశ్మీర్‌లో రియాసి జిల్లాలోని చీనాబ్ రైలు వంతెనపై త్రివర్ణ పతకాన్ని ఊపుతూ ప్రధాని మోడీ నడిచారు. పాకిస్తాన్‌తో జరిగిన మినీ యుద్ధం నేపథ్యంలో దేశంలో దేశభక్తి ఉధృ తంగా పెరుగుతున్న తరుణంలో, ప్రధానమంత్రి త్రివర్ణ పతాకాన్ని ఊపుతున్న దృశ్యం ప్రపంచానికి ఒక సందేశం. ప్రధానమంత్రి త్రివర్ణ పతాకాన్ని ఊపడం కాశ్మీర్ భారతదేశంలో అంతర్భాగం అని నొక్కి చెప్పింది.

## మహిళా ఆరోగ్యం..
## పేదల సంక్షేమానికి పెద్దపీట

మొదటి పేజి తరువాయి



కార్యక్రమాన్ని ప్రారంభించి, అనంతరం అదే ఆవరణలో 21 మంది కళ్యాణలక్ష్మి లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. తదనంతరం రూ.1.50 కోట్ల అంచనా వ్యయంతో తిరుమలాయపాలెం నుండి ములకలపల్లి బ్రిడ్జి వరకు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "ఆడబిడ్డకు అన్ని విధాలా అండదండలుగా నిలుస్తూ తెలంగాణ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోంది. మహిళల ఆరోగ్య రక్షణకు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోంది" అని పేర్కొన్నారు. మారుమూల ప్రాంతాల్లో కూడా విద్యా, వైద్య రంగాలకు ఇందిరమ్మ ప్రభుత్వం పెద్దపీట వేసిందని, పూర్వ ప్రభుత్వాలు ఈ రంగాలను విస్మరించడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని విమర్శించారు. పేదలకు వైద్యం ఎక్కడా ఇబ్బంది లేకుండా డాక్టర్లు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని ఆయన సూచించారు. కేంద్రం మహిళల ఆరోగ్య భద్రత కోసం 15 రోజులపాటు మాత్రమే కార్యక్రమాలు చేపడుతుంటే, ఈ ప్రభుత్వం మాత్రం ఎప్పటికప్పుడు మహిళల ఆరోగ్య ప్రయోజనాల కోసం కృషి చేస్తుందని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం కొక్కిరేణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు సిరిగద్దె ఉపేందర్ తల్లిదండ్రులు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. చిత్ర పటాలకు పూలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి,సీపీ సునీల్ దత్,జేసీ శ్రీనివాస రెడ్డి,ఆర్డీవో నరసింహారావు,పాలేరు స్పెషల్ ఆఫీసర్ రమేశ్,ఆత్మకమిటి ఛైర్మన్ చావా డిప్యూటీ డిఎం అండ్ హెచ్చ్ఓ రాజశేఖర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు, బీరోలు పీఏసీఎస్. ఛైర్మన్ రామసహాయం నరేశ్ రెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు బెల్లం శ్రీనివాస్,మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నరేందర్ రెడ్డి,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దూదిమెట్ల వెంకట్, మాజీ ఎంపీపీలు బోడ మంగీలాల్,కొప్పుల అశోక్,నాయకులు మందడి ఇజ్రాయెల్,గుగ్గిళ్ల అంబెడ్కర్,తాటికొండ కిరణ్ కుమార్,పోట్ల కిరణ్,నీరుడు లాజర్,మండల స్పెషల్ ఆఫీసర్ పుల్లయ్య, ఇతర శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# పాత అప్పులు తీర్చడానికి కూడా చాలని ఆరోగ్యశ్రీ బడ్జెట్

## పేషెంట్లకు కష్టం, హాస్పిటల్స్ కు చెడ్డపేరు, ప్రభుత్వాలకు తమాషా

హైదరాబాద్, అమరావతి, నేటి శుభోదయ ::: పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలన్న ఆరోగ్యశ్రీ పథకానికి జబ్బు చేసింది. ప్రాణాలు కాపాడాల్సిన ఈ సంజీవని, ఇప్పుడు ప్రభుత్వాల నిర్లక్ష్యంతో నీరసించిపోయింది. తెలుగు రాష్ట్రాల్లో ఏటా ఇదే కథ. నెట్‌వర్క్ ఆసుపత్రులు సమ్మెకు దిగుతున్నాయి. ప్రభుత్వాలు బకాయిలు చెల్లించడం లేదు. ఈ రెండు వ్యవస్థల నడుమ నిరుపేద రోగి నలిగిపోతున్నాడు. అత్యవసర వైద్యం కోసం ఒక ఆసుపత్రి నుంచి మరో ఆసుపత్రికి తిరుగుతూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుంటున్నాడు.

### వేల కోట్ల బకాయిలు

సమస్య మూలం ఒక్కటే, డబ్బు. ప్రభుత్వాలు ఆసుపత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించడం లేదు. తెలంగాణలో ఈ బకాయిలు సుమారు రూ 1,400 కోట్లకు చేరాయి. ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి మరింత తీవ్రం. అక్కడ బకాయిలు ఏకంగా రూ 3,000 కోట్లు దాటాయని ఆసుపత్రుల సంఘాలు చెబుతున్నాయి. ఇంత భారీ మొత్తంలో బిల్లులు ఆగిపోతే ఆసుపత్రులు నడవడం కష్టం. వైద్యులకు జీతాలు, మందుల సరఫరాదారులకు చెల్లింపులు అన్నీ ఆగిపోతాయి. అందుకే, తమ మనుగడ కోసం ఆసుపత్రులు సమ్మె బాట పడుతున్నాయి. సేవలు ఆపేస్తామని హెచ్చరిస్తే తప్ప ప్రభుత్వాల్లో చలనం రావడం లేదు.

### లబ్ధిదారులకు వెంటనే, ఆసుపత్రులకెందుకు ఆలస్యం?

ఇక్కడే ఒక కీలక ప్రశ్న తలెత్తుతుంది. నేరుగా లబ్ధిదారుల అకౌంట్లలోకి జమయ్యే పథకాలకు ప్రభుత్వాలు ఒక్క బటన్ నొక్కితే వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నాయి. అక్కడ జాప్యం ఉండదు. మరి ఆరోగ్యశ్రీ విషయంలోనే ఈ నిర్లక్ష్యం ఎందుకు? కారణం, రెండు వ్యవస్థల మధ్య ఉన్న తేడా. రైతులకు నేరుగా డబ్బు పంపడం రాజకీయంగా తక్షణ ప్రయోజనం చేకూరుస్తుంది. ఓటు బ్యాంకుపై దాని ప్రభావం స్పష్టంగా కనిపిస్తుంది. కానీ, ఆరోగ్యశ్రీ చెల్లింపుల ప్రక్రియ సంక్లిష్టమైనది. ఆసుపత్రులు అందించిన సేవలను, బిల్లులను అధికారులు పరిశీలించి, ఆమోదించాలి. ఇది ప్రజలకు నేరుగా కనిపించని పరిపాలనా వ్యవహారం. సేవలు ఆగిపోయినప్పుడు మాత్రమే సమస్య తీవ్రత బయటపడుతుంది. అందుకే, రాజకీయంగా ఎక్కువ మైలేజీ ఇచ్చే ప్రత్యక్ష నగదు బదిలీ పథకాలకు ప్రభుత్వాలు ప్రాధాన్యత ఇస్తున్నాయి. ఆరోగ్యశ్రీ వంటి వ్యవస్థాగత చెల్లింపులను పక్కన పెడుతున్నాయి.

### హామీలకే పరిమితమైన బడ్జెట్లు

ప్రభుత్వాలు ఆరోగ్యశ్రీ పరిధిని పెంచుతున్నట్లు గొప్పగా ప్రకటిస్తాయి. చికిత్సల సంఖ్యను, బీమా మొత్తాన్ని పెంచుతాయి. తెలంగాణలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ 10 లక్షలకు పెంచారు. ఆంధ్రప్రదేశ్‌లో చికిత్సల సంఖ్యను మూడు వేలకు పైగా పెంచారు. ఈ ప్రకటనలు ప్రజల నుంచి చప్పట్లు కొట్టిస్తాయి. కానీ, పెంచిన పరిధికి అనుగుణంగా బడ్జెట్‌లో నిధులు కేటాయించరు. తెలంగాణలో రూ 10 లక్షల హామీ ఇచ్చినా, బడ్జెట్‌లో కేటాయించింది రూ 1,143 కోట్లు మాత్రమే. ఆ సమయానికే ఉన్న బకాయిలు రూ 1,200 కోట్లు. అంటే, కొత్త బడ్జెట్ పాత అప్పులు తీర్చడానికి కూడా సరిపోదు. ఇది పథకాన్ని వ్యవస్థాగతంగా నీరుగార్చడమే.

### ప్రజల దృష్టిలో వైద్యులు దోషులు

ఈ మొత్తం సంక్షోభంలో తీవ్రంగా నష్టపోతున్నది వైద్యులు, ఆసుపత్రుల ప్రతిష్ఠ. ఆరోగ్యశ్రీ కార్డుతో వచ్చిన రోగిని "సేవలు నిలిపివేశాం" అని చెప్పేది ఆసుపత్రి సిబ్బంది. దీంతో ప్రజల ఆగ్రహం ప్రభుత్వంపై కాకుండా, వైద్యులపైకి మళ్లుతుంది. డబ్బు కోసం వైద్యులు పేదల ప్రాణాలతో ఆడుకుంటున్నారనే అపోహ బలపడుతుంది. ప్రభుత్వాలు బకాయిల వాస్తవ పరిస్థితిని ప్రజలకు వివరించవు. తమ ఆర్థిక వైఫల్యం నుంచి దృష్టి మళ్లించడానికి ఈ మౌనం ప్రభుత్వాలకు సహాయపడుతుంది. ఇది పాలకుల వ్యూహమో, అసమర్థతో కానీ, ఫలితం మాత్రం వైద్య వృత్తిపై ప్రజలకు అపనమ్మకం కలగడమే. ఆరోగ్యశ్రీ ఒక ఆశయం. దానిని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రభుత్వాలదే. కేవలం సమ్మె చేసినప్పుడు స్పందించి, తాత్కాలికంగా నిధులు విడుదల చేయడం పరిష్కారం కాదు. పథకానికి వాస్తవిక బడ్జెట్ కేటాయించి, చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా మార్చినప్పుడే ఆరోగ్యశ్రీ ఆశయం నెరవేరుతుంది. లేకపోతే, ఇది పేదల ఆరోగ్యంతో ఆడుకునే ఓ రాజకీయ చదరంగంగానే మిగిలిపోతుంది. ఏ ప్రభుత్వమైనా లిక్కర్ అమ్మకాలమీదే ప్రధానంగా ఆధారపడుతోంది. ప్రజారోగ్యానికి హానిచేసే లిక్కర్ మీద వచ్చిన ఆదాయంలో కొంతైనా ప్రజారోగ్యాన్ని సంరక్షించే ఆరోగ్యశ్రీ కోసం కేటాయిస్తే ఈ సమస్య వుండదు. ప్రభుత్వాలకు ఇది తెలియని విషయం కాదు. అయినా ప్రజల్ని ఓటర్లుగా మాత్రమే చూస్తున్న రాజకీయపార్టీలు అధికారంలో వున్నపుడు తమ ముద్ర లబ్దిదాలుల్లో గాఢంగా పడటానికి మొదటి, చివరి ప్రాధాన్యత ఇస్తున్నాయి.

## జాతీయ పోషణ మాసం కార్యక్రమం ప్రారంభించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్.



నేటి శుభోదయ దినపత్రిక. సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 17.: సత్తుపల్లి పట్టణం సత్తుపల్లి ప్రభుత్వ



ఆసుపత్రిలో ఎనిమిదవ జాతీయ పోషణ మాసం ప్రధానమంత్రి మాతృ వందన పథకం పంపిణీ కార్యక్రమం లో పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే మట్ట రాగమయ దయానంద్ విజయకుమార్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ - ఆసుపత్రి డాక్టర్స్ సిబ్బంది సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు కమల్ పాషా కొత్తపల్లి శివ ఎన్సిసి అధ్యక్షులు అలవాల కర్ణాకర్ ఎన్టీఆర్ కాలనీ కాంగ్రెస్ నాయకులు సత్తుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యూత్ పాల్గొన్నారు.

## అన్న ప్రసన్న వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు





నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 17.: సత్తుపల్లి మండలం గంగారం బెటాలియన్ ఫంక్షన్ హాల్ నందు వేముల జయరాజు. శ్రావణి గార్ల కుమార్తె అన్నప్రసాన్న వేడుకల్లో. చి. జూలియా న ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ సత్తుపల్లి మండల కాంగ్రెస్ నాయకులు గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభం



ముత్తారం:నేటి శుభోదయ-17: ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ లో బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను హౌసింగ్ ఏఈ అంకుష వలీ ముగ్గు పోసి ప్రారంభించారు.గ్రామంలో 33 ఇండ్లు మంజూరు కాగా ఎంపీడీవో సురేష్ ఆదేశాల మేరకు పది ఇండ్లకు ముగ్గులు పోసి నిర్మాణం పనులను ప్రారంభించారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా నిర్మించుకుంటే బిల్లులు మంజూరు అవుతాయని ఏఈ అంకుషవలి ఈ సందర్భంగా తెలిపారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు





నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 17.: సత్తుపల్లి మార్కెట్ కమిటీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవ వేడుకలు. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకల్లో జాతీయ జెండా ఆవిష్కరించి సాయుధ పోరాటంలో అమరులైన వారికి నివాళు లు అర్పించిన మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సెక్రటరీ మరియు సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

## పుట్ట మధు వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

### మాట్లాడే తీరు మార్చుకోవాలని హెచ్చరిక



ముత్తారం:నేటి శుభోదయ-17: రాజకీయంలో ఓనమాలు నేర్పించి రాజకీయ బిక్ష పెట్టిన స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాద రావు పై మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ చేసిన అనుచిత వ్యాఖ్యల పట్ల ముత్తారం కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.బుధవారం ముత్తారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో పుట్ట మధు చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ జెడ్పిటిసి చొప్పరి సదానందం,పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ,ఏఎంసి వైస్ చైర్మన్ మద్దెల రాజయ్యలతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ స్పీకర్ శ్రీపాద రావు విగ్రహాలపై పుట్ట మధు చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని అన్నారు.శ్రీపాద రావు వల్లే రాజకీయంగా ఎదిగిన పుట్ట మధుకు ఆయనను అవమానించే హక్కు లేదని అన్నారు. శ్రీధర్ బాబు నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్నారని అనవసరపు ఆరోపణలతో మంథని ప్రాంతంలో అలజడి సృష్టిస్తున్నారని అన్నారు. లాయర్ వామనరావు దంపతుల హత్య కేసులో సీబీఐ విచారణ భయంతోనే మధు ఇలాంటి మాటలు అంటున్నాడని ఆరోపించారు.ఇకపై శ్రీపాద రావు,శ్రీధర్ బాబు లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.మంథని నియోజకవర్గ ప్రజలు శ్రీ పాద రావు ను మూడుసార్లు శ్రీధర్ బాబును ఐదుసార్లు ఈ ప్రాంత ప్రజలు గెలిపించడం జరిగిందన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నిత్యం ప్రజల్లో ఉంటూ ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజానీకా సమస్యలు పరిష్కరిస్తూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అందించినటువంటి రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వారందరిని సమానంగా చూస్తూ ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.రాబోయే రోజులలో ఈ ప్రాంతాల్లో ఉన్నటువంటి శ్రీపాదరావు విగ్రహాలను కుల్చుతామని మాట్లాడడం సిగ్గు చేటని అన్నారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ అల్లాడి యాదగిరిరావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బొల్లినేని బుచ్చమరావు,మాజీ సర్పంచులు తూటి రజిత రఫీ,తాటిపాముల వరలరాణి శంకర్,మండల సోషల్ మీడియా ఇన్చార్జి కోల విజయ్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవేనా సంపత్,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్,మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు వాజిద్ పాష,కిషన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్,నాయకులు కుక్కల చందు,అమ్ము వెంకటస్వామి, గుడి కొండల్ రెడ్డి,కశిఒజ్జుల చారి,అల్లం దేవేందర్ రెడ్డి,తోడేటి శశికుమార్,ఆకోజు అశోక్,లక్కం రాజు,మాదాసిరాజు, కలవచర్ల రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం వేడుకలు

నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 17.: సత్తుపల్లి తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించి సాయుధ పోరాటంలో అమరులైన వారికి నివాళులర్పించిన సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టరాగమయి దయానంద్ విజయ్ కుమార్ 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ రాష్ట్రానికి స్వతంత్రం వచ్చింది ఆనాటి నిజాం పరిపాలకుల గడిల్లో జీవించిన మనం ప్రజలందరూ కలిసి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి నేతృత్వంలో మన తెలంగాణని భారతదేశంలో కలుపుకోవడం జరిగింది. అప్పటినుంచి ప్రజలందరూ కూడా స్వేచ్ఛ వాయువుగా జీవిస్తూ వారి వారి హక్కుల గురించి తెలుసుకొని గౌరవంగా బతకడం జరుగుతుంది నిజాం పరిపాలకుల మధ్యలో జీవించిన మనం వారి





కట్టడిలో జీవించిన మనం 1948 సెప్టెంబర్ 17 నుంచి స్వతంత్రంగా ఎంతో సంతోషంగా జీవిస్తున్నాం దానికి కారణమే నేడు ఈ తెలంగాణ ప్రజాపాల దినోత్సవం వేడుకలు దురదృష్టకరమైమిటంటే ఇప్పటికీ కూడా బిజెపి పార్టీ దీనిని కూడా రాజకీయం చేస్తూ మతపరమైన విధానాలని ప్రజల్లోకి తీసుకెళ్తుంది ప్రజలందరూ అలాంటి తీరును గమనించి వారి తీస్తున్న విధానాన్ని తిప్పి కొట్టాల్సిన అవసరం ఉంది మనమందరం భారతదేశంలో జీవిస్తున్నాం కలిసిమెలిసి అన్నదమ్ముల అక్కచెల్లెళ్ల జీవిస్తున్నాం ఎలాంటి మతతత్వ ఆలోచనల్లో మనలో లేవు ప్రతి ఒక్కరూ గౌరవంగా బతికే గడ్డ మన భారతదేశం గడ్డ అలాంటి మన గడ్డం మీద మన ప్రజల్లోనే మనకు స్వతంత్రం అనే అన్న గట్టి మనలో ఇబ్బంది పట్టే ప్రయత్నం చేస్తుంది దాన్ని గమనించి ప్రజలందరూ కూడా అలాంటి వారి డ్రాప్ లో సోదరి భావంతో కలిసిమెలిసి ఉండాలని ఆకాంక్షిస్తున్న. అదే విధంగా గత రెండు సంవత్సరాలు నుంచి తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన ఇందిరమ్మ ప్రభుత్వం గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి చెందుతుందని తీరు మనమందరం చూస్తున్నాము అదేవిధంగా సత్తుపల్లి నియోజకవర్గం లో కూడా ఈ రెండు సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చేయడం జరుగుతుంది కావున నియోజవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రెవెన్యూ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మరియు తెలంగాణ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను మీ మట్ట రాగమయి దయానంద్ విజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ ఆనందబాబు మున్సిపల్ వైస్ మాజీ చైర్మన్ తోట సుజలా రాణి మాజీ కౌన్సిలర్ సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు దొడ్డ శ్రీను చల్లగళ్ళ కృష్ణయ్య కమల్ భాష వెల్ది జగన్ మోహన్ రావ మాజీ ఎంపీపీ చల్లారి వెంకటేశ్వరరావు సత్తుపల్లి నియోజకవర్గ ఎన్ ఐ సి యు అధ్యక్షులు సందీప్ గౌడ్ సామేలు ఐ శ్రీను విరివాడ భూషణం సత్తుపల్లి పట్టణ మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టుల త్యాగాలతోనే తెలంగాణ

## విలీనం చరిత్రను వక్రీకరిస్తే జాతి క్షమించదు

## పోరాట వారసత్వాన్ని కొనసాగిద్దాం

## తెలంగాణ సాయుధ పోరాట వార్షికోత్సవ సభలో బాగం

## ఖమ్మంలో కదం తొక్కిన సి.పి.ఐ శ్రేణులు

ఖమ్మం, నేటి శుభోదయ ::: కమ్యూనిస్టుల త్యాగాలతోనే భారతదేశంలో తెలంగాణా విలీనమైందని ఇందులో మరో అభిప్రాయానికి తావులేదని సి.పి.ఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు స్పష్టం చేశారు. తెలంగాణ పోరాట చరిత్రను,









కమ్యూనిస్టుల త్యాగాలను వక్రీకరిస్తే జాతి క్షమించదని ఆయన హెచ్చరించారు. తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవ ముగింపుసభ బుధవారం ఖమ్మం లోని జెడ్పీ మీటింగ్ హాల్లో జరిగింది. అంతకు ముందు సి.పి.ఐ శ్రేణులు కదంతొక్కాయి. పాత బస్టాండ్ సెంటర్ నుంచి జెడ్పీ వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. జనసేవాదళ్ కార్యకర్తలు నిర్వహించిన కవాత్ పట్టణ, నగర ప్రజలను ఆకట్టుకుంది. వైరా రోడ్ అరుణావర్ణం పులుముకుంది. జెడ్పీమీటింగ్హాల్లో జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో హేమంతరావు మాట్లాడుతూ తెలంగాణా సాయుధపోరాటం నాటి సామాజిక, ఆర్థిక పరిస్థితుల పట్ల అవగాహన లేని వారు ఇది మతపరమైన పోరాటంగా చిత్రీకరించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు.



నిజాం రాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ ముస్లిం అయినప్పటికీ ఆయన కింద ఉన్న జమిందార్లు, జాగిరుదారుల, పటేల్లు, పట్వారీలు 95 శాతం హిందువులేనని ఆయన తెలిపారు. వీరి చేతుల్లోనే ఎక్కువ భూమి ఉండేదని, గ్రామీణ ప్రాంతాలలో వీరి అరచాకాలు ఎక్కువగా ఉండి ప్రజల మాన ప్రాణాలకు, ఆస్తులకు రక్షణ ఉండేదికాదన్నారు. దీనికి తోడు భాషాపరమైన ఇబ్బంది కూడా ఒక కారణమైందని హేమంతరావు తెలిపారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తరువాత నిజాం రాజు స్వతంత్ర రాజుగా ప్రకటించుకున్నారని ఆ సమయంలో 1947 సెప్టెంబర్ 11న ఆంధ్ర మహాసభ సి.పి.ఐ ఎ.ఐ.టి.యు.సి పక్షాన రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, మఖూమోహినుద్దీన్లు సాయుధపోరాటానికి పిలుపు నిచ్చారన్నారు. సామాన్యులు సాయుధలై పోరాడారని కర్ర, వడిసెల, గొడ్డలి ఆయుధాలుగా చేబూని ప్రజలు పోరాడారాని ఆ పోరాట ఫలితంగా నైజాం గద్దెదిగక తప్పదన్నారు. అప్పటి కేంద్రప్రభుత్వం కుట్రపూరితంగా చాటుమాటు వ్యవహారాలతో మిర్ ఉస్మాన్ అలీ ఖాన్తో రహస్య ఒప్పంద కుదుర్చుకుందన్నారు. తెలంగాణ కమ్యూనిస్టులపరం అవుతుందని దేశంలో పలు చోట్ల ఉద్యమాలకు ప్రేరణగా నిలుస్తుందని భావించి యూనియన్ సైన్యాలను తెలంగాణకు పంపించారని హేమంతరావు ఆరోపించారు. యూనియన్ సైన్యాలు ప్రవేశించి నిజాంకు వ్యతిరేకంగా పోరాడలేదని, కమ్యూనిస్టు యోధులను యూనియన్ సైన్యాలు హతమర్చాయని హేమంతరావు తెలిపారు. నిజాం రాజును రాజ్ ప్రముఖ్ గా గుర్తించి రాజభరణం ఇచ్చిన పటేల్ పరమ కిరాతకుడు ఖాసీం రజ్విన్ సైతం సురక్షితంగా బయటకు పంపించిన ఘటనలను మరిచి చరిత్రను వక్రీకరిస్తున్నారని తెలిపారు. సాయుధ తెలంగాణ పోరాటం లేకుంటే తెలంగాణ దేశం మధ్యలో మరో కాశ్మీర్లో రగులుతుండేదన్నారు. సాయుధ పోరాటం ద్వారా లబ్ది పొందేందుకు ఒకరు విమోచన అంటే మరొకరు సమైఖ్యతా దినోత్సవంమని, మరొకరు ప్రజా పాలన దినోత్సవమని చరిత్రను వక్రీకరించి లబ్ది పొందేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. ఎవరు ఏమి చెప్పినా కమ్యూనిస్టుల త్యాగం, పోరాటం లేకుండా విలీనం జరగలేదన్నారు. మతోన్మాద శక్తులు తమకు సంబంధం లేని తెలంగాణ పోరాటంలో పోరాట చరిత్ర కోసం ప్రాకులాడటం సరైందికాదన్నారు. అమరుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఒకపక్క వ్యవసాయ రంగ సంక్షోభం వట్టిపోయిన ఉద్యోగ, ఉపాధి కల్పనా రంగాలు పెరుగుతున్న ఆర్థిక అంతరాలు, మతోన్మాధం తదితర అంశాలపై బహుముఖ పోరాటాలు నిర్వహించడమే అమరులకు సరైన నివాళి అన్నారు. సి.పి.ఐ జిల్లా సహాయకార్యదర్శి జమ్ముల జితేందర్రెడ్డి ఆహుతులను వేదికపైకి ఆహ్వానించగా, సి.పి.ఐ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మెన్ మహ్మద్ మౌలానా, రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, బి.జి. క్లెమెంట్, మహ్మద్ సలాం. అజ్మీర రామ్మూర్తి తదితరులు. పాల్గొన్నారు.



### రెడ్ షర్ట్ వలంటీర్ల కవాత్ - భారీ ప్రదర్శన

సాయుధ పోరాటవారోత్సవాల ముగింపును పురస్కరించుకొని ఖమ్మంలో సి.పి.ఐ శ్రేణులు కదం తొక్కాయి. వందలాది మంది జనసేవాదల్ కార్యకర్తలు కవాత్ నిర్వహించారు. ఎర్రజెండా చేబూని నినాదాలు చేస్తూ సాగిన ఈ కవాత్ నగర ప్రజలను ఆకర్షించింది. పాత బస్టాండ్ సెంటర్ నుంచి ప్రారంభమైన ప్రదర్శన అంబేద్కర్ సెంటర్ మీదుగా జెడ్పీ మీటింగ్ హాల్ వరకు సాగింది. పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. సి.పి.ఐ కవాత్తో వైరారోడ్ అరుణావర్ణమైంది.

# పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజాపాలన

## తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

- అర్హులందరికీ అభయహస్తం గ్యారెంటీ పథకాలు అమలు
- అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ విద్యాలయాల నిర్మాణం
- తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలలో పాల్గోన్న డిప్యూటీ సీఎం

ఖమ్మం, నేటి శుభోదయ ::: పేద ప్రజల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో బుధవారం ఉదయం నిర్వహించిన తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకావిష్కరణ చేసి ప్రజలను ఉద్దేశించి తన సందేశాన్ని తెలియజేసారు. రైతాంగం, కూలీలు భూమి కొరకు, భుక్తి కొరకు భూ పోరాటాలు చేసి, నిజాంప్రభుత్వ సాయుధ రజాకార్లను





ఎదురించారని, నిజాం సంస్థానాన్ని సమాఖ్య భారతదేశం ప్రజా పాలనలో భాగంగా చేయుటకు ఎన్నో పోరాటాలు జరిగాయనీ, ఖమ్మం జిల్లాకు కూడా ఇట్టి పోరాటాలలో ప్రముఖమైన పాత్ర ఉందని తెలిపారు. ఆనాడు స్వామి రామానంద తీర్థ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సర్దార్ జమలాపురం కేశవ రావు మహనీయులు, కొమరం భీమ్, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ లాంటి అనేక మంది పోరాటంలో భాగస్వామ్యం అయ్యారని, రజాకార్లకు వ్యతిరేకంగా వీరొచితంగా పెద్ద ఎత్తున పోరాటం చేసి ఈ ప్రాంతాన్ని ప్రజాస్వామ్య పాలనలో భాగస్వామ్యం చేశారని, ఈ సందర్భంగా వారిని స్మరించుకోవడం మనందరి బాధ్యత అని తెలిపారు. మాహాకవి దాశరథి ఖమ్మం జిల్లా నుంచి ప్రయాణం సాగించారని, ఆనాడు సంఘాల ఏర్పాటులో, గ్రంథాలయ ఉద్యమాలలో, రజాకార్లకు వ్యతిరేకంగా, వీరొచితంగా జరిగిన పొరాటంలో ఖమ్మంకు ప్రముఖ పాత్ర ఉందని, బొమ్మ కంటి సత్యనారాయణ రావు, రామ్ చందర్ రావు, శీలం సిద్ధారెడ్డి, నల్లమల్ల గిరిప్రసాద్, మహ్మద్ రజబ్ అలీ, వెంగళరావు లాంటి అనేక ప్రముఖులు మన జిల్లా నుంచి ప్రముఖ పాత్ర పోషించారని, ఖమ్మం ప్రాంతం నుండి ఇమ్రోజ్ ఉర్దూ పత్రికా ఎడిటర్ అయిన షోయబ్ ఉల్లా ఖాన్ నిజాం పరిపాలనకు వ్యతిరేకంగా కలమెత్తి రజాకార్ల చేతిలో మరణించారని అన్నారు. ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే అమలు చేయడం ప్రారంభించడం జరిగిందని, ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయి నప్పటికీ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు అభయహస్తం గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, 500 రూపాయలకె గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. తెలంగాణ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను ప్రజా ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని అన్నారు. 2030 నాటికి లక్షా 98 వేల కోట్ల పెట్టుబడి తో 20 వేల మెగా వాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేసి లక్షా 14 వేల మంది నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించా లని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఇందిరా మహిళ శక్తి పథకం క్రింద మహిళా సంఘాల ద్వారా రెండు మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామని, ఇందిరా సౌర గిరి జల వికాసం క్రింద మన జిల్లాలో మొదటి విడత క్రింద 550 లబ్ధిదారులను ఎంపిక చేసి సోలార్ పంపు సెట్ల ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఎస్సీ, ఎస్టి, బీసి, మైనారిటీ సంక్షేమ శాఖ ద్వారా 128 రెసిడెన్షియల్ పాఠశాలలో 20 వేల 502 మంది విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యమైన భోజనం వసతి కల్పిస్తున్నామని అన్నారు. జిల్లాలో 5 అసెంబ్లీ నియోజకవర్గాలలో 20 నుంచి 25 ఎకరాల విస్తీర్ణంలో 200 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో, ఇంగ్లీష్ మీడియం బోధనతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం చేపట్టామని అన్నారు. రేషన్ కార్డులను అర్హులైన పేద కుటుంబాల అందరికీ పంపిణీ చేస్తున్నామని, మన జిల్లాలో నూతనంగా 24 వేల 818 కుటుంబాలకు రేషన్ కార్డ్ లను జారీ చేశామని అన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచామని, మధిర, సత్తుపల్లి పట్టణాలలో 34 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ 100 పడకల ఆసుపత్రి, కల్లూరులో 10 కోట్ల 50 లక్షలతో 50 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్, పెనుబల్లి నందు 7 కోట్ల 50 లక్షలతో 30 పడకల కమ్యూనిటి హెల్త్ సెంటర్ నిర్మాణం పూర్తి చేయడం జరిగిందన్నారు. పాలేరు, సత్తుపల్లి పట్టణాల్లో 25 కోట్ల చొప్పున ఖర్చు చేస్తూ చేపట్టిన నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, వైరా పట్టణంలో 37 కోట్ల 50 లక్షలు ఖర్చు చేస్తూ చేపట్టిన 100 పడకల ఆసుపత్రి భవనం, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి నందు 23 కోట్ల 50 లక్షలతో చేపట్టిన 50 పడకల క్రిటికల్ కేర్ నిర్మాణ





పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు. బీసి లకు 42 శాతం రిజర్వేషన్ తో సామాజిక తెలంగాణ సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆర్ అండ్ బీ శాఖ ద్వారా 180 కోట్లతో మున్నేరు నదిపై తీగల వంతెన నిర్మాణ పనులు,130 కోట్లతో వైద్యకళాశాల భవన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయనీ, 139 కోట్లతో 10 రెండు వరుసల రహదారిని 4 వరుసల రహదారులుగా విస్తరించడం జరిగిందనీ, సీతారామ ఎత్తిపోతల పథకం ద్వారా జిల్లాలో లక్షా 38 వేల 790 ఎకరాలలో కొత్త ఆయకట్టుకు సాగునీటి వసతి కల్పన చేస్తున్నామని, దీని ద్వారా నాగార్జున సాగర్ ఎడమ కాలువ, వైరా, లంక సాగర్ ప్రాజెక్టులు, చిన్న నీటి వనరుల సాగునీటి సప్లిమెంట్ చేసేందుకు పాలేరు లింక్ కాలువ నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు. పర్యావరణ సమతుల్యత పాటించడానికి, భూతాపాన్ని తగ్గించడానికి ప్రభుత్వం వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రారంభించి 2025-26 సంవత్సరంలో జిల్లాలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద 35 లక్షల 32 వేల మొక్కలు నాటడం లక్ష్యంగా చర్యలు చేపట్టి, ఇప్పటి వరకు 29 లక్షల 68 వేల ఒక వంద మొక్కలు నాటడం జరిగిందనీ తెలిపారు. అంతకుముందు దేశ భక్తి గేయాలపై న్యూ విజన్ కాన్సెప్ట్ స్కూల్, టేకులపల్లికి చెందిన టీజిఎస్.డబ్ల్యూఆర్ ఎస్ గురుకుల బాలికల విద్యార్థినిలు చేసిన ప్రదర్శనలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం గిరిజన సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, గురుకుల శాఖలు, మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, చేనేత జౌళి శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య, వ్యవసాయ, విద్యుత్, తదితర శాఖలు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్ లను డిప్యూటీ సి.ఎం. సందర్శించి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ కళాశాలలపై గత వైసీపీ పాలనలోని పి. పి జీవోనే, సీఎం చంద్రబాబు కొత్తగా చేసిందేమిలేదు

- పనిలేని వైసీపీ నాయకులు, కొందరు రౌడీ వెదవలు మెడికల్ కళాశాల గురించి మాట్లాడడం విడ్డురంగా ఉంది
- ఆధునిక వైద్యం పేదలకు అందాలన్నదే పీఎం మోడీ, సీఎం చంద్రబాబు లక్ష్యం
- ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పేద విద్యార్థులు చదువకూడదనే వైసీపీ పీజుల మోత జీవో
- మహిళలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది
- దేశ వ్యాప్తంగా మహిళల కోసం లక్ష మెడికల్ క్యాంపులు
- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

నంద్యాల, నేటి శుభోదయ ::: రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాల పై గత వైసీపీ పాలనలోని ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్య పి పి జీవో నే అమలు చేస్తున్నారని, కొత్త గా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎలాంటి మార్పులు చేయలేదని, రాష్ట్రంలో పనీ పాట లేని వైసీపీ నాయకులు, కొందరు రౌడీ వెధవలు మెడికల్ కళాశాలపై అడ్డదిడ్డంగా మొరుగుతుంటే తాను డాక్టర్ గా ప్రజలకు వాస్తవాలు చెప్పాల్చి వస్తుందని, వైసీపీ అవాస్థవ ప్రచారాలు ప్రజలు నమ్మవద్దని, మహిళల ఆరోగ్యం కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల నాయకత్వంలో దేశ వ్యాప్తంగా లక్ష ఉచిత మెడికల్ క్యాంపులు జరుగుతున్నాయని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. బుధవారం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకల సందర్బంగా పలు ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించారు. ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అతిథిగా పాల్గొని విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్బంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ ఆకాశంలో సగం, అవకాశంలో సగం మహిళలు అన్న నినాదంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని, అభివృద్ధిలో మహిళలకు పీఎం నరేంద్ర మోడీ, సీఎం చంద్రబాబు నాయుడులు పెద్ద పీఠ వేస్తున్నారని, మహిళలు ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం, రాష్ట్రం, దేశం సుభిక్షంగా ఉంటుందని, మహిళా చైతన్యంతోనే దేశం అభివృద్ధిలో ముందుకు సాగుతుందని నమ్మిన నేతలు పీఎం మోడీ, సీఎం చంద్రబాబు అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. ఉమ్మడి ప్రభుత్వంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, అది



జీర్ణించుకోలేని వైసీపీ నాయకులు మెడికల్ కళాశాలలపై పడి అవాస్థవ ప్రచారాలు చేస్తున్నారని, రాష్ట్రంలోని 17 మెడికల్ కళాశాలలకు కేంద్ర ప్రభుత్వం రూ. 8,500 వేల కోట్లు మంజూరు చేసిందని, గత వైసీపీ జగన్ పాలనలో కేవలం రూ. 1400 వందల కోట్లు మాత్రమే ఖర్చు చేసి అన్ని పనులు అసంపూర్తిగా మిగిలించిందని, సీఎం చంద్రబాబు నాయుడు కేంద్ర ప్రభుత్వంతో ప్రత్యేక చొరవతో గత వైసీపీ ప్రభుత్వ జీవో ప్రకారంమే ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యంతో మెడికల్ కళాశాలల పూర్తికి కృషి చేస్తున్నారని, అది ఓర్వలేని వైసీపీ తప్పుడు ప్రచారం మెడికల్ కళాశాలలపై చేస్తుందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. రెండు రోజుల క్రితం నంద్యాల వైసీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రవిచంద్రకిశోర్ రెడ్డి నంద్యాల మెడికల్ కళాశాల గురించి మాట్లాడారనీ, వాస్తవాలు మాట్లాడింటే బాగుండేదని, సూపర్ స్పెషాలిటి ఆసుపత్రి ఎక్కడా అని ఆమె రవిని ప్రశ్నించారు. మరొక వైసీపీ రౌడీ వెదవ మీ జోబుల్లోంచి ఇచ్చారా, ఎవడబ్బ సొమ్ము మెడికల్ కళాశాలలకు ఇచ్చారని నోటికోచ్చినట్లు మాట్లాడడంపై బైరెడ్డి శబరి ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం 8,500 కోట్లు 17 మెడికల్ కళాశాలలకు ఇస్తే పనులు చేయకుండా మళ్ళీ మీరే నోరుపారేసుకోవడం ఏంటని వైసీపీ నాయకులను ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి నిలధీశారు. ప్రభుత్వ, ప్రయివేటు భాగస్వామ్యం కు కూడా వైసీపీ నాయకులకు తేడా తెలియదు. రాష్ట్రంలో 5 మెడికల్ కళాశాలలు పూర్తి చేసేందుకు వైసీపీ కీ ఇదేళ్ళు పట్టింది. అవి కూడా అసంపూర్తిగానే వదిలేసి వెళ్లి పోయారు. మెడికల్ కళాశాలలు త్వరగా పూర్తి చేసి పేద విద్యార్థుల వైద్య విద్య, పేద రోగులకు అత్యాధునిక వైద్యం అందించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు. నంద్యాల ప్రభుత్వ మెడికల్ కళాశాల అని ఎందుకు వచ్చింది రవి , మీ తప్పుడు నిర్ణయాలపై ఇక్కడి రైతులు హైకోర్టుకు వెళ్ళితే ప్రభుత్వ, ప్రయివేట్ భాగస్వామ్యం అంటే కుదరదు అని కోర్టుకు ప్రభుత్వ మెడికల్ కళాశాల అని చెప్పి అనుమతి తెచ్చుకుంది అందరికీ తెలుసన్నారు. 2023 లో 108 జీవో లో ఏముందో వైసీపీ నాయకులు ప్రజలకు చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలో పేద విద్యార్థులు పీజు చెల్లించే పరిస్థితి ఈ 108 జీవో లో ఉందా అని ఎంపీ బైరెడ్డి శబరి నిలధీశారు. క్యాటగిరి బి. సి. లో రూ. 65 లక్షలు, కోటి రూపాయలు ఎందుకు నిర్ణయించారని ఈ అధిక ఫీజు పేద విద్యార్థులు చెల్లించి వైద్య విద్య నేర్చుకోగలరా వైసీపీ నాయకులు సమాధానం చెప్పాలని ఆమె డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుపరిపాలన ఉందని, ఇటీవల అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ సభ సూపర్ గా విజయవంతం నిదర్శనం అని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్, సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, కౌన్సిలర్ శ్యాం సుందర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజ నిర్మాణమే ప్రభుత్వ లక్ష్యం

- తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- వైద్య, విద్యా రంగాలకు పెద్దపీట
- మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు మెరుగైన సేవలు అందించాలి
- స్వస్థ నారీ సశక్తి పరివార్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లతో కలిసి ప్రారంభించిన మంత్రివర్యులు

ఖమ్మం, తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ఆరోగ్యకరమైన కుటుంబాలు, సాధికారత సమాజాల నిర్మాణం ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. స్వస్థ నారీ సశక్తి పరివార్ కార్యక్రమ అమలుకు పైలెట్ మండలంగా తిరుమలాయపాలెం మండలంలో బుధవారం కార్యక్రమాన్ని



మంత్రి, జిల్లా కలెక్టర్, పోలీస్ కమీషనర్ లతో కలిసి తిరుమలాయపాలెం ఏరియా ఆసుపత్రి వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. ఈ రెండు రంగాలకు పుష్కలంగా నిధులు వెచ్చించి, పేదవారిప్రభుత్వం ఆడబిడ్డలకు అన్ని విధాలుగా అండదండలు అందిస్తుందన్నారు. ప్రధానమంత్రి ఆలోచనలకు అనుగుణంగా ఆడబిడ్డలకు ఎటువంటి ఇబ్బంది, బాధలు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. విద్య, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వైద్యాధికారులు, సిబ్బంది దేవుళ్ళతో సమానమని, భగవంతుని రూపమని, రోగులకు అందుబాటులో ఉంటూ, మెరుగైన సేవలు అందించాలన్నారు. పేదవారికి, ధనికులతోపాటు మెరుగైన వైద్య సేవలు అందాలన్నారు. తిరుమలాయపాలెం ఏరియా ఆసుఅత్రి 30 పడకల నుండి 50 పడకల కు అప్ గ్రేడ్ అయిందన్నారు. ఆసుపత్రిలో క్రొత్త స్కానింగ్, ఎక్స్-రే మిషన్లు, డెంటల్ చెయిర్ నెలాఖరుకు ఏర్పాటుచేయనున్నట్లు మంత్రి తెలిపారు. మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణకు చేపట్టిన ఈ కార్యక్రమం 15 రోజుల కార్యక్రమంలా కాకుండా చిత్తశుద్ధి తో చేపట్టాలని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఇట్టి కార్యక్రమం సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు చేపడతారని అన్నారు. ఆశాలకి లక్ష్యాలను ఇచ్చి, ప్రతి ఒక్క మహిళ, పిల్లలు పరీక్షలు చేయించుకొనేలా చైతన్యం తేవాలన్నారు. వ్యాధులు రాకుండా నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జీవనశైలి వ్యాధులు పూర్తిగా ముదిరేదాక తెలియదని, సమస్యలు ఉన్నా లేకున్నా పరీక్షల ద్వారా తెలుస్తుందని అన్నారు. స్పెషలిస్ట్ డాక్టర్లతో క్యాంపులు నిర్వహిస్తారని, ఉచిత పరీక్షలు, చికిత్స తో పాటు ఫాలో అప్ చేస్తారని, ఇట్టి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మాట్లాడుతూ, బుధవారం నుండి ప్రారంభం అయ్యే స్వస్థ నారీ - సశక్తి పరివార్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యానికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి పోషణమాసం 2025 కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను ఆవిష్కరించారు. మంత్రి, మండలానికి చెందిన 21 మంది కళ్యాణలక్ష్మి/షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అంతకుముందు మంత్రి, ఏరియా ఆసుపత్రి తనిఖీ చేశారు. ఫార్మసీ, ఏఎన్సి ఓపి, మెడికల్ ఓపి, క్యాజువాలిటి విభాగాలను సందర్శించి, రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులతో మంత్రి ఆసుపత్రి లో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి భవనంలో లీకేజుల మరమ్మత్తులు వెంటనే చేపట్టాలన్నారు. ఆసుపత్రిలో కావాల్సిన సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని సదుపాయాల కల్పన చేయనున్నట్లు, మెరుగైన సేవలతో ప్రభుత్వ ఆసుపత్రుల పట్ల ప్రజల్లో నమ్మకం కల్గించాలన్నారు. మంత్రి పర్యటన లో 1 కోటి 50 లక్షలతో చేపట్టనున్న తిరుమలాయపాలెం- ముల్కలపల్లి హై లెవల్ బ్రిడ్జి అప్రోచ్ మరమ్మత్తు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ చందు నాయక్, వైద్యాధికారులు డా. కృపా ఉషశ్రీ, డా. శ్రీనివాసరావు, డా. వైదేహి, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, తిరుమలాయపాలెం మండల తహసీల్దార్ విల్సన్, ఎంపిడివో సిలార్ సాహెబ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.











## భాజపా ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు మోడీ జన్మదినోత్సవం సందర్భంగా మేఘ రక్తదాన శిబిరం



నేటి శుభోదయ దినపత్రిక సత్తుపల్లి ప్రతినిధి. సెప్టెంబర్ 17.: భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా. ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు జాతీయ జెండా ఎగరవేశారు. అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ 75 వ పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ బిజెపి నాయకుల ఆధ్వర్యంలో బిజెపి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో మేఘ రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరు రామలింగేశ్వరరావు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇవి రమేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగా సత్తుపల్లి నియోజకవర్గంలో మేఘ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఈ రక్తదాన శిబిరంలో భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు కళాశాల యువకులు వీరి వీరి గా మోడీ 75వ పుట్టినరోజు కాబట్టి 75 యూనిట్లు రక్తదాన్ని దాతలు నుంచి స్వీకరించినట్లు తెలిపారు స్వీకరించి రక్తాన్ని తల సేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు అందించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేసిన కార్యకర్తలకు యువకులకు కళాశాల యాజమాన్యులకు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నాయుడు రాఘవరావు నియోజవర్గ కన్వీనర్ భాస్కర్ ని వీరం రాజు జిల్లా అధికార ప్రతినిధి పడిగల మధుసూదన్ రావు పాలకొల్లు శ్రీనివాస్ ఆపత్తి రామారావు దొడ్డపునేని కృష్ణయ్య భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి రహమతుల్లా మంద శివ సాయి చీకటి వసంతరావు చంద్రమోహన్ రెడ్డి మాదిరాజు శ్రీనివాస్ కిరణ్ కృష్ణారావు సుధాకర్ మంగేశ్వరరావు మహేష్ మెరుగు శేషగిరి ఏరా గణేష్ శివశేఖర్ అశోక్ కార్తీక్ యాదవ్ దుర్గా సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు



## కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం





ఖమ్మం, నేటి శుభోదయ ::: ఘనంగా ప్రజాపాలన దినోత్సవాన్ని బుధవారం కాంగ్రెస్ కార్యాలయం లో నిర్వహించారు. తొలుత పార్టీ నాయకులతో కలిసి జెండావిష్కరణ చేసిన డిసిసి అధ్యక్షులు, పువ్వాళ్ల దుర్గా ప్రసాద్. జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా నగర కాంగ్రెస్ కమిటి వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, శాసనమండలి మాజీ సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, శాసనసభ మాజి సభ్యులు కొండబాల కోటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్, పార్టీ శ్రేణులతో కలిసి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నందు తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆవిష్కరించారు . అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో ఎప్పుడూ గుర్తుండిపోయే రోజు. ఏళ్ల తరబడి నిజాం పాలనలో ఉన్న తెలంగాణను ప్రజాస్వామ్యంలో కలిపిన రోజు. 1948 సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో కలిపిన రోజు తధానుగుణంగా తెలంగాణ విముక్తి కోసం ఎందరో పోరాడి నీళ్లు నియామకాలు స్వపరిపాలన కోసం నిరంతరం ఉద్యమించి రాష్ట్రాన్ని సిద్ధించుకుంటె గత పాలకులు పదేళ్లలో రాష్ట్రాన్ని దోచుకుతిని రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేసి నిరంకుశ పరిపాలన కళ్ళకు కట్టినట్టు ఈ పదేళ్ల పరిపాలన జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇదంతా దోపిడి రాజ్యం దొంగల రాజ్యంలో ఎలాగైతే జరిగిందో గత పాలకులు అంతే చేశారని ఈరోజు భారతదేశంలో విలీనమైన హైదరాబాద్ సంస్థానాన్ని తెలంగాణ రాష్ట్రంలోని తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం గా నామకరణం చేసి ప్రతి జిల్లాలో, ప్రతి ఆఫీసులో జాతీయ జెండాను ఎగరేయటం ఇది ప్రజా పాలనకు నిదర్శనమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్, రాపర్తి శరత్, గజ్జల లక్ష్మీ వెంకన్న,జిల్లా కాంగ్రెస్ నాయకులు మిక్కిలినేని నరేంద్ర, మద్దినేని రమేష్,మూడుముంతల గంగరాజు యాదవ్, లింగాల రవికుమార్, జిల్లా ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు గజ్జి సూర్య నారాయణ, నగర ఓ బి సి సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ కుమార్,బీరెడ్డి రమేష్,నాళం సతీశ్, ఆశ్రిఫ్,కల్వకుంట్ల గోపాల్, ఏలూరి రవికుమార్, దొడ్డా ప్రవీణ్, కిలారి అనిల్ కుమార్, గద్దం వెంకటయ్య, బోడా శ్రావణ్ ,మహమూద్, కాశిని శ్రీనివాస్,కోటియా నాయక్, బచ్చలకూరి నాగరాజు,విప్లవకుమార్, హరినాథ్,చంద్రమౌళి, చారి,నారాయణ, అవేజ్ గౌస్,చల్లా ప్రతిభారెడ్డి, బలుసు లక్ష్మీ, సుకన్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి అంగన్‌వాడీ కేంద్రాలే బలమైన పునాది

### ఖమ్మం రూరల్ సీడీపీవో సీహెచ్ కమలప్రియ



ఖమ్మం, నేటి శుభోదయ ::: చిన్నారుల మానసిక, శారీరక వికాసానికి, సంపూర్ణ ఆరోగ్యానికి అంగన్‌వాడీ కేంద్రాలు బలమైన పునాదులుగా నిలుస్తున్నాయని ఖమ్మం రూరల్ సీడీపీవో సీహెచ్ కమలప్రియ అన్నారు. ఆరేళ్ళలోపు చిన్నారుల సరైన ఎదుగుదలతో పాటు సృజనాత్మకత, సామాజిక వికాసాలను పెంపొందించే దిశగా ప్రారంభించిన 'పోషణ్ భీ, పఢాయి భీ' కార్యక్రమంపై స్థానిక ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాలలో మంగళ వారం నుంచి మూడు రోజుల పాటు అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణా తరగుతులు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా బుధవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమాల్లో సీడీపీవో సీహెచ్ కమలప్రియ మాట్లాడుతూ స్త్రీశిశు సంరక్షణ, మాతాశిశు మరణాల నివారణలో అంగన్‌వాడీ కేంద్రాల ఆవశ్యకతను వివరించారు. పోషకాహార లోపాన్ని నివారించడంలో, ఆరోగ్యకరమైన భవిష్యత్ తరాలకు బాటలు వేయడంలో అంగన్‌వాడీ కేంద్రాలే కీలకమని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంతో పాటు పోషకాహారలోపాన్ని ప్రారంభంలోనే గుర్తించి సరైన చికిత్స, అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారుల్లో శారీరక, మానసిక వికాసం పెంపొందించడం, ఆటపాటలతో కూడిన బోధన ద్వారా ఒత్తిడి లేని, సృజనాత్మకతతో కూడిన భోదన అందించడం జరుగుతుందన్నారు. చిన్నారుల్లో మరింత మానసిక వికాసం, తెలివితేటలు పెంపొందించే దిశంగా ప్రారంభించిన 'పోషణ్ భీ, పఢాయి భీ' కార్యక్రమం విజయవంతంగా అమలయ్యేలా అంగన్‌వాడీ టీచర్లంతా కృషి చేయాలని సూచించారు. శిక్షణా తరగతుల్లో నేర్చుకున్న అంశాలను కేంద్రాల్లో తప్పనిసరిగా అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు, బ్లాక్ కోఆర్డినేటర్,అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం స్వదేశీ కార్యాలయం ప్రారంభం




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక వస్తువుల వాడకాన్ని ప్రోత్సహించే 'వాకల్ ఫర్ లోకల్' భావనకు ఊరట ఖమ్మంలో స్వదేశీ కార్యాలయం ప్రారంభం జరిగింది. ఈ కార్యాలయం ద్వారా 'వాకల్ ఫర్ లోకల్' భావనను ప్రోత్సహించడం, స్థానిక ప్రజలలో స్థానిక వస్తువుల వాడకం గురించి అవగాహన కల్పించడం, స్థానిక ఉత్పత్తులను ప్రమోట్ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి, స్వదేశీ ఉద్యమాన్ని మరింత డెవలప్ చేయాలనే ఉద్దేశ్యం ఉంది. స్థాపక ట్రస్టీగా ఉన్న డాక్టర్ జి. వెంకటేశ్వర్లు (జీవీ) మాట్లాడుతూ "స్థానిక వస్తువుల వాడకం ద్వారా మన ఆర్థిక వ్యవస్థ బలపడుతుంది. ఈ కార్యాలయం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, స్థానిక ఉత్పత్తులను ప్రోత్సహిస్తామని" తెలిపారు. ఆయన మాటల్లో, మన స్థానిక పరిశ్రమలు, వ్యవసాయం, చిన్న తరహా పరిశ్రమలు ఈ ఉద్యమం ద్వారా మరింత ఉత్తేజనం పొందుతాయని, దీని ద్వారా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టీలుగా మోతుకూరి నారాయణరావు, కామ్రేడ్ వెంకటేశ్వరరావు, బి. తిర్మల్ రావు, బాబు (చార్డ్ సంస్థ), నరసింహరావు (జాగృతి సంస్థ), రుద్ర ప్రదీప్, డాక్టర్ ఏడుకొండలు, రాకేష్ దత్త, రాజేష్, సైదా, తదితరులు పాల్గొన్నారు. ఈ సంస్థలు, వ్యక్తులు స్వదేశీ ఉద్యమానికి మద్దతుగా నిలబడి, కార్యక్రమానికి సహకరించారు. మరిన్ని వివరాలకు మా కార్యాలయాన్ని సంప్రదించండి: 7002410024?వెబ్‌సైట్: www.khammamswadeshi.com ఖమ్మం స్వదేశీ డాక్టర్ జి. వెంకటేశ్వర్లు (జీవీ)?స్థాపక ట్రస్టీ?ఖమ్మం స్వదేశీ.



## తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం



వైరా, నేటి శుభోదయ ::: వైరా రెసిడెన్షియల్ పాఠశాలలో "తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం" ఘనంగా నిర్వహించారు కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అధ్యక్షత వహించారు.దటగా విద్యార్థులుమరియుఉపాధ్యాయులు జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, 1948 సెప్టెంబర్ 17న జరిగిన "ఆపరేషన్ పోలో" ద్వారా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమైన చారిత్రక సంఘటనను విద్యార్థులకు వివరించారు. ఈ రోజును ప్రజా పాలనదినోత్సవంగాజరుపుకోవడం వెనుక ఉన్న ప్రాధాన్యతను తెలియజేశారు.తరువాత విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, నినాదాలతో కార్యక్రమం మరింత ఉత్సాహంగాసాగింది.ఉపాధ్యాయులు కూడా ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి పౌరుని పాత్రను గుర్తు చేస్తూ విద్యార్థులకు మార్గదర్శనం చేశారు.చివరగా, పాల్గొన్న వారందరికీ ధన్యవాదాలు తెలియజేసి కార్యక్రమాన్ని విజయవంతంగా ముగించారు.



## ఆకట్టుకున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల స్టాల్స్



ఖమ్మం , నేటి శుభోదయ ::: స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్లో బుధవారం నిర్వహించిన ప్రజా పాలన దినోత్సవ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాల స్టాల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ స్టాల్స్ ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా అధికారులతో కలిసి వివిధ రకాల స్టాల్స్ ను పరిశీలించారు. విద్యుత్ శాఖ స్టాల్ ను విద్యుత్ అధికారి టౌన్ వన్ ఎఈ క్రాంతి సింహా డిప్యూటీ సీఎం, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కు వివరించారు. అదేవిధంగా గిరిజన సంక్షేమం, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమం, గురుకుల శాఖలు, మహాత్మా జ్యోతి బా పూలే తెలంగాణ బ్యాక్వర్డ్ క్లాసెస్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ, చేనేత జౌళి శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, జిల్లా పౌర సరఫరాలు, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, జిల్లా వైద్య ఆరోగ్య, వ్యవసాయ, విద్యుత్, తదితర శాఖలు అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్ లను డిప్యూటీ సి.ఎం. సందర్శించి పరిశీలించారు.

## స్వస్థనారీ సంస్థ పరిహార కార్యక్రమం ప్రారంభించిన ఎమ్మెల్యే



వైరా, నేటి శుభోదయ ::: దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్థనారి స్వస్థ పరివార్ కార్యక్రమం అన్ని ప్రభుత్వ హాస్పిటల్లో వైరా నియోజకవర్గంలో వైరాపట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మొదలు పెట్టారు ఈకార్యక్రమం ఒకముఖ్య ఉద్దేశం మహిళలందరినీ హెల్త్ స్క్రీనింగ్ చేసి అవసరమైన ట్రీట్మెంట్ స్పెషలిస్ట్ వైద్యుల చేత ఇప్పించడం. ఈ కార్యక్రమంలో భాగంగా 12 రోజులు మన ఏరియా ఆసుపత్రిలో స్పెషలిస్టులు అందుబాటులో ఉంటారు. అలాగే సోమవారం లోని పీహెచ్సీలో నాలుగు రోజులు స్పెషలిస్టులు అందుబాటులో ఉంటారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే బొర్రా రాజశేఖర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నర్సిరెడ్డి , కాంగ్రెస్ నాయకులు గంగారావు గారు, పమ్మి అశోక్, ఏరియా హాస్పిటల్ ఆర్ఎంవో డాక్టర్ బాలు,సివిల్ సర్జన్ డాక్టర్ బి వెంకటేశ్వర్లు, డాక్టర్ రవి, ఆర్థోపెడిక్ డాక్టర్ వరుణ్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ విజయ్, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీహర్ష,సూపర్వైజర్లు ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## నిజాం, రజాకార్ల పాలనలో తెలంగాణ ప్రజల అగచాట్లు



దమ్మపేట ప్రతి నిధి నేటి శుభోదయ: హైదరాబాద్ రాష్ట్రం 1948వ సం .లో భారత యూనియన్‌లో విలీనం అయిన సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ప్రజా పాలన దినోత్సవంగా జరుపుకుంటున్న నేపథ్యంలో దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పానుగంటి సుబ్బారావు (80 సం.లు) ఆనాటి జ్ఞాపకాలను తెలియజేశారు. తనకి 4 సం. ల వయస్సు ఉండేదని తమ పెద్దలు, తల్లిదండ్రులు మాట్లాడుకునే వారు అని రజాకారులు చేసే దురాగతాలకు అంతు ఉండేదికాదు అని, రైతులు పండించిన పంటలకు లాకున్నే వారు అని, ఎదిరించే వాళ్ళను చిత్రహింసలకు గురిచేసి శరీరం కోసి గాయాలపై కారం పోసేవారు అని, ప్రజల వద్ద దౌర్జన్యంగా పన్నులు వసూలు చేసేవారు అని. ప్రజలు తిండిలేక చస్తున్న పట్టించుకునే వారు కాదు అని. నిజాంలు ఉసిగొల్పిన రజాకార్లు గ్రామాలపై పడి ఇండ్లను తగలబెట్టి, అందినకాడికి దోచుకొనేవారు. ఆ భయంకర పరిస్థితులు వీడి, నిజాం అరాచక పాలన, రజాకార్ల ఆగడాలు ఆగిన రోజు సెప్టెంబర్ 17 తర్వాత తెలంగాణ లో పూర్తి స్వాతంత్ర్యం వచ్చిందని, భారత మువ్వన్నెల జెండా దమ్మపేట గ్రామంలో సైతం రెప రెపలాడిన పర్వదినం అని తనకి ఇంకా గుర్తు ఉంది అని తెలియజేశారు. 1948 సెప్టెంబర్ 17 కి ముందు దమ్మపేట ప్రాంత పరిసరాలలో రజాకార్లు వస్తున్న విషయం తెలిస్తే ప్రాణ భయంతో ప్రజలు గ్రామాలు వదిలి, ఆస్తుల తాలుఖా పత్రాలు, సంపాదించిన డబ్బులు, బంగారు ఆభరణాలను భూమిలో తవ్వి పాతిపెట్టి, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దగ్గరగా ఉండడంతో బంధువుల ఇళ్ళ వద్ద కొంత మంది తలదాచుకునే పరిస్థితులు, ప్రజలకు ఎదుర్కొన్న ఆనాటి జ్ఞాపకాలు మరువలేనివి. దమ్మపేట ప్రాంతాన్నికి చెందిన సోయం గంగులు, మంగళి వెంకన్న ఇరువురు నిజాం పాలనలో రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా ప్రాణాలు పణంగా పెట్టి పోరాడి బ్రిటిషర్లను, జమీందార్లను ఎదిరించిన సామాన్యులు అని, చరిత్రలో ఇప్పటికీ వారి పోరాటాల స్ఫూర్తిని దమ్మపేట పరిసర ప్రాంతాల ప్రజలు గుర్తు చేసుకుంటున్నారు అని తెలియజేశారు.

## ఎర్రగడ్డలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు

### మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు నిధులు అందించడం వల్ల గ్రామానికి మేలు



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో ప్రజల దీర్ఘకాలిక కోరిక నెరవేరింది. ఆర్ అండ్ బి రోడ్డునుండి మాతంగి వీరయ్య ఇంటివరకు సీసీ రోడ్డును మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు నిధుల నుండి 2022-23 సంవత్సరంలో మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాధవి, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలేపొంగు వెంకటేశ్వర్లు, గుగ్గిళ్ల కన్నయ్య మేడ వెంకన్న, పిడియాల రామయ్య, చిర్ర కృష్ణయ్య, గోవిందా అన్వేష్, గోవింద ఉపేందర్, రోడ్ల ఆంజనేయులు, మాతంగి ఆదెమ్మ, చిర్ర వెంకటేశ్వర్లు, వంగూరి ఉపేందర్ తదితర గ్రామ ప్రముఖులు పాల్గొని శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ ఈ సీసీ రోడ్డుతో గ్రామంలోని రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గిపోతాయి. గ్రామాభివృద్ధి దిశగా ఇది ఒక మంచి ముందడుగు" అని అభిప్రాయపడ్డారు. రోడ్డు పనులు త్వరగా పూర్తి చేసి గ్రామ ప్రజల వినియోగానికి అందించాలని కోరారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ "మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు నిధులు అందించడం వల్ల గ్రామానికి మేలుచేసే పనులు జరుగుతున్నాయి. ఈ రోడ్డుతో పాఠశాలకు వెళ్లే విద్యార్థులు, రైతులు, వృద్ధులు అందరూ సులభంగా ప్రయాణించగలుగుతారు" అని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామస్థులు ఈ రోడ్డు వల్ల వాణిజ్య కార్యకలాపాలు సులభతరం అవుతాయని, గ్రామానికి కొత్త ఊపిరి లభిస్తుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో నేరేడ్‌మెట్ చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరణ....



నేరేడ్‌మెట్, సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ): ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా నేరేడ్‌మెట్ చౌరస్తాలో జాతీయ జెండా ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్యే మైనాంపల్లి హన్మాంత రావు ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించబడిందని మాజీ కౌన్సిలర్‌లు ఎస్.ఆర్. ప్రసాద్, ఇందిరా చంద్రశేఖర్ లు పేర్కొన్నారు. వారి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు దేశభక్తి గీతాలు పాడుతూ స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు. స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి జాతీయ పతాకానికి గౌరవప్రదంగా వందనం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ కౌన్సిలర్ చిత్ర గోకుల్, సీనియర్ నాయకులు పీ. చంద్రశేఖర్, గోకుల్ కుట్టి శ్రీను, డివిజన్ అధ్యక్షుడు చిర్ర రాజలింగం, మహిళా అధ్యక్షురాలు ప్రభ, వర్కింగ్ ప్రెసిడెంట్ యాది నర్సింహారావు, నాయకులు చెన్నారెడ్డి, మహేష్, శంకర్ రాజు, నారాయణరెడ్డి, భాష కృష్ణ, చార్లీ బాల, అజయ్, జి. కృష్ణరాజు, పాస్టర్ సుధా, మల్లికా, కోటేశ్వరి, మైథిలి, లక్ష్మి, విజయలక్ష్మి, కవిత, ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

## పెరమన వద్ద ఘోర రోడ్డు ప్రమాదం, ఏడుగురు మృతి

### కారును ఢీకొన్న టిప్పర్



నెల్లూరు, నేటి శుభోదయ ::: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. సంగం మండలం పెరమన వద్ద జాతీయ రహదారిపై కారును టిప్పర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో చిన్నారి సహా ఏడుగురు మృతిచెందారు. రాంగ్ రూట్లో టిప్పర్ వేగంగా వచ్చి కారును ఢీకొట్టి కొద్దిదూరం లాక్కెళ్లింది. టిప్పర్ కిందకు కారు వెళ్లడంతో అందులోని మృతదేహాలు నుజ్జునుజ్జయ్యాయి. కారు నెల్లూరు నుంచి కడప వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పోలీసులు, స్థానికులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు.

### ఈ ఘటనపై మంత్రి ఆనం తీవ్రత దిగ్భ్రాంతి



రోడ్డు ప్రమాద ఘటన పై హైవే అథారిటీ పర్యవేక్షణ తీరు పై మంత్రి సీరియస్ అయ్యారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.తరచూ జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా 4 లైన్ రోడ్డు ఏర్పాటు కు తక్షణమే చర్యలు తీసుకోవాలని, జాతీయ రహదారి రీజినల్ అధికారి ప్రతిపాదనలు కేంద్రానికి పంపించాలని మంత్రి కోరారు. క్షతగాత్రులకు తక్షణ సాయం అందించాలని వైద్యాధికారులను, సంబంధించిన అధికారులను మంత్రి ఆదేశించారు.

## కారంచేడు లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన ఎమ్మార్వో నాగరాజు.



(నేటి శుభోదయ): కారంచేడు లో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం బుధవారం ఎమ్మార్వో నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డులు వల్ల ఎంతో ఉపయోగముందని రేషన్ సరుకులు ఎక్కడి నుండి అయినా తీసుకోవచ్చని అన్నారు కార్యక్రమంలో ఆర్ఐ, వీఆర్వో విమోచన రెవెన్యూ సిబ్బంది రేషన్ డీలర్లు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# క్లౌడ్ టెక్నాలజీపై అవగాహన శిక్షకులకు సుసంపన్నమైన అనుభవం



నేరెడ్ మెట్, సెప్టెంబర్ 17 :నేటి శుభోదయ.: భవన్ వివేకానంద డిగ్రీ కళాశాల ఆఫ్ సైన్స్, హ్యూమానిటీస్ అండ్ కామర్స్‌లో ఆఫ్‌లైన్ విధానంలో జరిగిన ఆటల్ అకాడమీ ప్రాయోజిత అధ్యాపక అభివృద్ధి కార్యక్రమం (ఎఫ్‌డీపీ) మూడవ రోజు సెషన్‌లు విజయవంతంగా పూర్తయ్యాయి అని నిర్వాహకులు పేర్కొన్నారు. బుధవారం ఉదయం 9:30 గంటలకు ప్రారంభమైన సాంకేతిక సదస్సులో హైదరాబాద్ విశ్వవిద్యాలయం కంప్యూటర్ శాస్త్ర విభాగం ప్రొఫెసర్ నాగేందర్ కుమార్ సూర్యదేవర "క్లౌడ్ సేవల కోసం 5జి నెట్‌వర్క్ స్లైసింగ్" అంశంపై విపులంగా వివరణ ఇచ్చారు. 5జి వేగవంతమైన, తక్కువ ఆలస్య నెట్‌వర్క్ సదుపాయాలను ఎలా అందిస్తుందో, భారీ స్థాయిలో పరికరాలను క్లౌడ్ ద్వారా ఎలా అనుసంధానం చేస్తుందో వివరించారు. ఈ సందర్భంగా సైనిక్‌పురి కేంద్ర భారతీయ విద్యా భవన్ గౌరవ కార్యదర్శి గ్రూప్ కెప్టెన్ డి రమణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎస్.వి.ఆర్.కె. చౌదరి పాల్గొన్నారు. అనంతరం "ఫెడరేటివ్ లెర్నింగ్ ఫర్ క్లౌడ్ అండ్ ఎడ్జ్ సెక్యూరిటీ" అనే వ్యాసంపై చర్చ జరగగా, క్లౌడ్ మౌలిక సదుపాయాలు ఆధునిక పరిశ్రమలకు ఎలా తోడ్పడతాయో పాల్గొన్నవారికి మరింత అవగాహన కలిగిందని తెలిపారు. మరో సెషన్‌లో డిజిటల్ మార్పిడి సేవల సీనియర్ ఉపాధ్యక్షుడు హనుమంతరావు ఎన. "పవర్ బి ఐ – క్లౌడ్ ఆధారిత డేటా విశ్లేషణ విప్లవం" అనే అంశంపై ప్రసంగించారు. పరిశ్రమల్లో వేగవంతమైన నిర్ణయాలు తీసుకోవడానికి క్లౌడ్ డేటా విశ్లేషణ ఎంత ముఖ్యమో వివరిస్తూ, స్కేలబిలిటీ, భద్రత, తక్షణ సమాచారం ప్రాధాన్యతను రుజువు చేశారు. జరిగిన శిక్షణ ముగింపులో పాల్గొనేవారికి ప్రత్యక్ష అనుభవం కలిగేలా ప్రాక్టికల్ కార్యక్రమాలు నిర్వహించగా, వారు క్లౌడ్ ఆధారిత సాధనాలతో అనుసంధానమై రియల్‌టైమ్ అనుభవాన్ని పొందారని పేర్కొన్నారు. మూడవ రోజు జరిగిన సెషన్‌లలో మొత్తం 44 మంది అధ్యాపకులు చురుకైన భాగస్వామ్యం వహించగా, ఇది సమగ్ర అభ్యాసానికి దోహదపడిందని నిర్వాహకులు తెలిపారు.







## రాచకొండలో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం......



నేరెడ్ మెట్,రాచకొండ కమిషనరేట్,సెప్టెంబర్ 17,నేటి శుభోదయ: రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు మంగళవారం అంబర్‌పేట్ కార్ హెడ్‌క్వార్టర్‌లో ఘనంగా నిర్వహించారు. సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఉన్నతాధికారులు, సిబ్బంది హాజరయ్యారు. వేడుకల అనంతరం సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రజాపాలన దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. "1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, హైదరాబాద్ సంస్థానం నిజాం పాలనలోనే కొనసాగింది. అనంతరం సర్దార్ వల్లభభాయ్ పటేల్ గారి నేతృత్వంలో ఆపరేషన్ పోలో విజయవంతమై 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ భారత యూనియన్‌లో విలీనం అయింది. అందుకే ఈ రోజును తెలంగాణ ప్రజాపాలన దినోత్సవంగా నిర్వహిస్తున్నాం" అని గుర్తు చేశారు. ప్రజలకు పారదర్శక పరిపాలన ద్వారా లభించే ప్రయోజనాలను వివరించిన సీపీ, ప్రతి పోలీసు సిబ్బంది ప్రజా భద్రత, శాంతి భద్రతా పరిరక్షణలో మరింత కృషి చేయాలని సూచించారు. "ప్రజా పాలన అంటే ప్రజల కోసం ప్రజలతో కలసి పనిచేయడం. అందుకే పోలీసులు సేవామార్గంలో నిలిచి, ప్రజలకు న్యాయం, భద్రతను అందించాలి" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ పద్మజా, ఎల్బినగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ ఎస్ఓటి రమణ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీలు మనోహర్, శ్రీనివాసులు, డీసీపీ సైబర్ క్రైమ్స్ నాగలక్ష్మి, డీసీపీ ఉమెన్ సేఫ్టీ ఉషా విశ్వనాథ్, హెడ్‌క్వార్టర్ డీసీపీ శ్యామ్ సుందర్, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ కలెక్టరేట్‌లో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం



మేడ్చల్ మల్కాజ్గిరి,సెప్టెంబర్ 17 :నేటి శుభోదయ.: మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం బుధవారం ఘనంగా జరిగింది.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి ప్రధాన అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించి, తెలంగాణ గీతానికి గౌరవ వందనం సమర్పించారు. కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు తమ విధుల్లో నిజాయితీగా పనిచేస్తూ, ప్రజలకు తమ వంతు సేవ అందించడమే నిజమైన ప్రజా పాలన అని అన్నారు. సేవలతో పాటు ఉద్యోగులు తమ వ్యక్తిగత గౌరవాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రజల అంచనాలకు అనుగుణంగా కృషి చేస్తేనే ప్రభుత్వం ప్రతిష్ట పెరుగుతుందని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, విజయేందర్ రెడ్డి, జిల్లా అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహాలు, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, డిఇఓ విజయకుమారి, కలెక్టరేట్ పరిపాలన అధికారి రాంమోహన్, ఇంచార్జ్ డిఆర్డిఓ పిడి కాంతమ్మతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణం దేశభక్తి వాతావరణంతో మార్మోగింది. అధికారులు, సిబ్బంది అందరూ దేశభక్తి నినాదాలు చేస్తూ, ప్రజా పాలన స్ఫూర్తిని ప్రతిబింబించారు.





## 765 కె.వి విద్యుత్ లైన్ మార్పు కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

### దీక్షలకు డిసిసిబి డైరెక్టర్ గంప వెంకటేష్ గుప్తా -గిరిజన రాష్ట్ర నాయకులు డా.పత్య నాయక్



కడ్తాల్,సెప్టెంబర్ 17(నేటి శుభోదయ): కడ్తాల్ మండల కేంద్రంలో సన్న,చిన్నకార రైతుల వ్యవసాయ పొలాల నుండి బీదర్–మహేశ్వరం 765 కే.వి విద్యుత్ లైన్ అలైన్మెంట్ మార్పు కోసం చేస్తున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం 10వ రోజుకు చేరుకున్నాయి.రిలే నిరాహార దీక్షలో జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు బాచి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు గంప శ్రీనివాస్ గుప్తాతోపాటు మరో ఐదు మంది కేశవులు,వెలగమోని పాండు యాదవ్,చేగురి రాములు దీక్షలో కూర్చున్నారు.వీరి దీక్షకు డిసిసిబి డైరెక్టర్ ఆమనగల్,కడ్తాల్ సింగల్ విండో ఛైర్మన్ గంప వెంకటేష్ గుప్తా పూలమాలలు వేసి దీక్షకు మద్దతు తెలిపి తన సంఘీభావాన్ని ప్రకటించారు.ఈ సందర్భంగా వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ గత పది రోజుల నుంచి రైతులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు.వీరి దీక్షకు కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డి,గిరిజన రాష్ట్ర నాయకులు డా.పత్య నాయక్,రైతులు కడారి రామకృష్ణ,సుధాకర్ గౌడ్,పెంటారెడ్డి,అశోక్ రెడ్డి,మహేష్ గౌడ్,మంగళపల్లి నరసింహ,దూదే రాములు,దూదే పర్వతాలు,కుమార్,జగన్,పప్పు కృష్ణ,సిద్ది గారి సురేష్,వెంకట్,రాములు గౌడ్,రమేష్ గౌడ్,శ్రీరాముడు గౌడ్,రావుల మహేష్ గౌడ్ తదితరులు మద్దతు తెలిపారు.

# 'స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమంపై ఎంపీ సందేశం

**ఆరోగ్య శిబిరాలను మహిళలు ఉపయోగించుకోవాలి : ఎంపీ పుట్టా మహేష్ కుమార్**

**గత పదేళ్లలో దేశంలో ప్రసూతి మరణాలు తగ్గాయి**

**మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, సమాజం ఆరోగ్యంగా ఉంటుంది**

**తల్లి-బిడ్డ పోషకాహారంపై అవగాహన రావాలి**

**గర్భిణులు, బాలింతలు ఉచిత ఆరోగ్య పరీక్షలు చేయించుకోండి**



ఏలూరు, నేటి శుభోదయ ::: సమాజంగానీ, దేశంగానీ పురోగతి సాధించాలంటే ముందు మన కుటుంబాలలో మహిళలు బాగుండాలన్నారు ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. అటువంటి మహిళల కోసం మన ప్రధాని మోడీ 'స్వస్థ్ నారి, సశక్త్ పరివార్ అభియాన్' (ఆరోగ్యవంతమైన మహిళ, సాధికార కుటుంబం) అనే దేశవ్యాప్త కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారన్నారు. అక్టోబర్ 2, గాంధీ జయంతి వరకు జరిగే ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులకు మెరుగైన ఆరోగ్య సేవలు, సంరక్షణపై అవగాహన కల్పిస్తారని , దేశవ్యాప్తంగా నిర్వహించే ఆరోగ్య శిబిరాలలో అనేక ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేస్తారని, వీటిని మహిళలంతా ఉపయోగించుకోవాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు. ఇందులో భాగంగా హైపర్‌టెన్షన్, డయాబెటిస్ కోసం స్క్రీనింగ్, ఓరల్ క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ కోసం స్క్రీనింగ్, కౌమార బాలికలు మరియు మహిళలకు రక్తహీనత స్క్రీనింగ్, కౌన్సెలింగ్, క్షయవ్యాధి పరీక్షలు, గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ డిసీజ్ (ఎస్ సిడి) స్క్రీనింగ్, ఎస్ సిడి కార్డుల పంపిణీ చేస్తారని ఎంపీ వెల్లడించారు. ఈ ఆరోగ్య శిబిరాల్లో గైనకాలజిస్ట్, కంటి నిపుణుడు, ఈఎన్ టి స్పెషలిస్ట్, చర్మవ్యాధి నిపుణుడు, మానసిక వైద్యుడు, దంత వైద్య నిపుణుడు వంటి వారు అందుబాటులో ఉంటారన్నారు. దీనితో పాటు "రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు" కూడా నిర్వహిస్తున్నారని, దీనిలో భాగంగా తల్లి-బిడ్డ తీసుకోవాల్సిన పోషకాహారంపై అవగాహన కల్పిస్తారని మహిళలంతా దీనిలో భాగస్వాములు కావాలని ఎంపీ కోరారు. 2014 తో పోల్చితే 2021 నాటికి భారతదేశంలో ప్రసూతి మరణాల రేటు (ఎం ఎం ఆర్ ) లక్షకు 130 నుండి 93కి తగ్గింది. అలాగే, శిశు మరణాల రేటు (ఎన్ ఎం ఆర్ ) వెయ్యికి 26 నుండి లో 19కి తగ్గిందని, ఇది ప్రధాని మోదీ నాయకత్వంలో ఎన్డీయే ప్రభుత్వం సాధించిన పురోగతికి నిదర్శనం అన్నారు. ఇప్పుడు గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ తన పుట్టినరోజునే ఈ 'ఆరోగ్యవంతమైన మహిళ, సాధికార కుటుంబం' కార్యక్రమం ప్రారంభించడం మహిళల సంక్షేమం పట్ల ఆయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. సెప్టెంబర్ 17 నుంచీ అక్టోబర్ 2 వరకూ జరిగే ఈ కార్యక్రమాల్లో భాగంగా దేశవ్యాప్తంగా ఒక లక్షకు పైగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారని, ఏలూరు పార్లమెంట్ పరిధిలో కూడా ప్రభుత్వ ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. మహిళలు, చిన్నారులు, గర్భిణులు, బాలింతలలో రక్తహీనత, పోషకాహార లోపాలను నివారించేందుకు చేపడుతున్న ఈ కార్యక్రమాలు మహిళలకు వరం వంటివని, వీటికి హాజరై, వైద్యులు ఇచ్చే సూచనలను పాటిస్తూ ఆరోగ్యకరమైన కుటుంబం, ఆరోగ్యకరమైన సమాజం దిశగా ముందడుగు వేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పిలుపునిచ్చారు.

### ప్రధానికి జన్మదిన శుభాకాంక్షలు

ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ప్రపంచ వేదికపై భారత్ ను బలమైన దేశంగా నిలబెడుతున్న మోదీ నాయకత్వం దేశానికి ఎంతో అవసరమని, కోట్లాదిమందికి స్ఫూర్తినిస్తూ, ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో నిండు నూరేళ్ళు జీవించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్.

# సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తున్నాం

## కేంద్ర కమిటీ సభ్యులు అభయ్

ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: సాయుధ పోరాటాన్ని తాత్కాలికంగా విరమిస్తున్నామని కేంద్ర సిపిఐ మావోయిస్టు పార్టీ ప్రతినిధి అభయ్ పేరుతో ప్రధాని మోడీకి, కేంద్రమంత్రి అమీద్ షాకు ఆగస్టు 15న ఒక లేఖ విడుదల చేశారు . ఆ లేఖ మంగళవారం రాత్రి వెలుగులోకి వచ్చింది. భారతదేశంలోని పీడిత ప్రజల సమస్యలు పరిష్కారం కోసం ప్రజా పోరాటాల్లో పాల్గొంటామని ఆ లేఖలో పేర్కొన్నారు.ఆ పత్రికా ప్రకటన ద్వారా, గౌరవనీయులైన భారత ప్రధానమంత్రిబీ హెూంమంత్రిబీ మావోయిస్టు ఉద్యమం ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హెూంమంత్రులుబీ శాంతి చర్చల పట్ల అనుకూల వైఖరిని అవలంబించిన పాలక మరియు ప్రతిపక్ష పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, ప్రజల ముందు మా పార్టీ మారిన వైఖరిని మేము స్పష్టం చేస్తున్నామని పేర్కొన్నారు.మార్చి 2025 చివరి వారం నుండి, తమ పార్టీ ప్రభుత్వంతో "శాంతి చర్చలు" నిర్వహించడానికి తీవ్రంగా, నిజాయితీగా ప్రయత్నాలు చేస్తోందన్నారు. మే 10న, మా పార్టీ గౌరవనీయ ప్రధాన కార్యదర్శి స్వయంగా తమ పార్టీ కేంద్ర కమిటీ ప్రతినిధి కామ్రేడ్ అభయ్ పేరుతో ఒక పత్రికా ప్రకటన విడుదల చేశామని,అందులో, ఆయన మా పార్టీ ఆయుధాలు విడిచిపెట్టాలనే ఉద్దేశ్యాన్ని ప్రస్తావించారన్నారు. ఈ కీలకమైన అంశంపై మా పార్టీ అత్యున్నత నాయకత్వ సహచరులతో సంప్రదించడానికి ఒక నెల సమయం కావాలని ప్రభుత్వానికి కాల్పుల విరమణను ప్రతిపాదించామని పేర్కొన్నారు. దురదృష్టవశాత్తు, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంపై అనుకూలమైన వైఖరిని వ్యక్తం చేయలేదని. బదులుగా, జనవరి 2024 నుండి కొనసాగుతున్న దాని ముట్టడి, నిర్మూలన సైనిక దాడులను తీవ్రతరం చేసిందని. పర్యవసానంగా, వేలాది మంది సాయుధ పోలీసులను మోహరించి, చుట్టుముట్టి, నిర్మూలన దాడి ప్రారంభించారని. మే 21న అబూజ్ మాడ్‌లోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకర దాడిలో ధైర్యంగా ప్రతిఘటిస్తూ తమ పార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బసవరాజుతో పాటు 28 మంది కేంద్ర కమిటీ సిబ్బంది సహచరులు వారి భద్రతా సిబ్బంది అమరులయ్యారని పేర్కొన్నారు.ఈ సందర్భంలో, గతంలో జరిగిన శాంతి చర్చల ప్రక్రియను సగంలో వదిలేయకుండా, ఆయన ఆలోచనలకు అనుగుణంగా శాంతి చర్చలను ముందుకు తీసుకెళ్లాలని తాము ఈ నిర్ణయం తీసుకున్నామని, దానిపై ఈ పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నామన్నారు. పార్టీ గౌరవనీయ ప్రధాన కార్యదర్శి చొరవతో ప్రారంభమైన శాంతి చర్చల ప్రక్రియను ముందుకు తీసుకెళ్తూ, మారిన ప్రపంచం, దేశ పరిస్థితుల దృష్ట్యా, అలాగే దేశ ప్రధానమంత్రి, హెూంమంత్రి నుండి సీనియర్ పోలీసు అధికారులు ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతిలో చేరాలని నిరంతరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా, తాము ఆయుధాలను వదులుకోవాలని నిర్ణయించుకున్నామని స్పష్టం చేస్తున్నాము. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని మేము నిర్ణయించుకున్నామని తెలిపారు . భవిష్యత్తులో, ప్రజా సమస్యలపై అన్ని రాజకీయ పార్టీలు, పోరాడుతున్న సంస్థలతో వీలైనంత వరకు భుజం భుజం కలిపి పోరాడతామని తాము స్పష్టం చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అంశంపై కేంద్ర హెూంమంత్రితో లేదా ఆయన నియమించిన వ్యక్తులతో లేదా ప్రతినిధి బృందంతో చర్చలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు . కానీ మా మారిన అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయాలి. ఇది మా బాధ్యత. తరువాత, పార్టీలో ఈ అంశాన్ని అంగీకరించేవారు లేదా వ్యతిరేకించేవారు శాంతి చర్చలలో అంగీకరించి పాల్గొనే సహచరుల నుండి స్పష్టంగా ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేస్తారని.ప్రస్తుతం, మాతో టచ్‌లో ఉన్న పరిమిత క్యాడర్, కొంతమంది నాయకత్వ సహచరులు ఈ కొత్త విధానంతో పూర్తిగా ఏకీభవిస్తున్నారు, కాబట్టి, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైలులో ఉన్న వారితో సంప్రదించడానికి మాకు ఒక నెల సమయం ఇవ్వమని కేంద్ర ప్రభుత్వానికి మా అభ్యర్థన చేస్తున్నామన్నారు.. ఈ విషయంపై ప్రభుత్వంతో వీడియో కాల్ ద్వారా అభిప్రాయాలను పంచుకోవడానికి కూడా మేము సిద్ధంగా ఉన్నామని. అందువల్ల, వెంటనే ఒక నెల పాటు ప్రభుత్వం అధికారికంగా కాల్పుల విరమణ ప్రకటించడం, శోధన కార్యకలాపాలను నిలిపివేయడం, శాంతి ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడం, రక్తంతో తడిసిన అడవులను శాంతి అడవులుగా మార్చడం ప్రభుత్వం నుండి తీసుకున్న అనుకూల వైఖరిపై ఆధారపడి ఉంటుందని తాము మరోసారి స్పష్టం చేస్తున్నామని పేర్కొన్నారు.మారిన పరిస్థితులలో, పార్టీ, దేశంలోని విప్లవాత్మక ఉద్యమం ఎదుర్కొంటున్న చాలా చెడు పరిస్థితులలో తాము తీసుకున్న ఈ నిర్ణయాన్ని అర్థం చేసుకోవాలని దేశంలోని అన్ని శ్రామిక ప్రజలు, దళితులు, గిరిజనులు, మహిళలు, మతపరమైన మైనారిటీలు, మేధావులు, మానవ హక్కుల కార్యకర్తలు, శాంతి కమిటీ స్నేహితులు, రచయితలు, కళాకారులకు తాము విజ్ఞప్తి చేస్తున్నాము. అందరు దీన్ని హృదయం లోతుల్లోంచి అర్థం చేసుకుంటారని, పూర్తి సహకారాన్ని అందించడం ద్వారా ఈ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని తాము ఆశిస్తున్నామన్నారు. మావోయిస్టు పార్టీపై, మొత్తం దేశంలోని అన్ని మావోయిస్టు ఉద్యమ ప్రాంతాలపై జరుగుతున్న భయంకరమైన సైనిక దాడులను ఆపాలని, రక్తసిక్తమైన అడవులలో శాంతియుత వాతావరణాన్ని ఏర్పాటు చేయాలని, వాటిని ఆపమని ప్రభుత్వాన్ని కోరాలన్నారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో పనిచేస్తున్న పార్టీ నాయకత్వం, స్నేహితులు, భారత విప్లవ ఉద్యమ శ్రేయోభిలాషులు, ప్రజాస్వామ్య, ప్రగతిశీల శక్తులు, వామపక్ష శక్తులు, దేశంలోని సంస్థలు మా మారిన వైఖరిపై వారి అభిప్రాయాలను తమకు తెలియజేయడానికి ఇబ్బంది పడితే, మేము వారిని హృదయపూర్వకంగా అంగీకరించడానికి, వాటిని పరిగణనలోకి తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం తమ ప్రతిపాదనకు అంగీకరించి సహకారాన్ని హామీ ఇచ్చినప్పటి కి ఇంటర్నెట్‌కు దూరంగా ఉన్న మా పార్టీ కార్యకర్తలందరికీ చేరేలా ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఆల్ ఇండియా రేడియో, దూరదర్శన్ ద్వారా ప్రసారం చేయాలని తాము అభ్యర్థిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన సమయ వ్యవధిలోపు మన పార్టీ సహచరులు తమ అసలు ఆలోచనలను మాకు తెలియజేయలేకపోతే, దయచేసి చింతించ వద్దని . చర్చల ప్రక్రియలో కూడా మీ ఆలోచనలను సమర్పించవచ్చునని, దేశవ్యాప్తంగా వివిధ జైళ్లలో ఉన్న తోటి ఖైదీలు కూడా జైలు అధికారుల అనుమతితో మీ అభిప్రాయాలను పంపవచ్చునని, రాష్ట్ర కమిటీ, ప్రత్యేక ప్రాంత కమిటీ, ప్రత్యేక జోనల్ కమిటీ, సబ్ జోనల్ వివరాలు సహా పార్టీలోని వివిధ స్థాయిలలో అధికార ప్రతినిధి బాధ్యతను నిర్వర్తిస్తున్న కామ్రేడ్లు, వారు తమ అభిప్రాయాన్ని ఏకగ్రీవంగా వ్యక్తం చేస్తే, దానిని ప్రతినిధి పేరుతో కూడా పంపవచ్చునని పేర్కొన్నారు.ఇమెయిల్: nampet (2025)@gmail..కామెంట్..facebook - nampetalk అనేక కారణాల వల్ల, ఈ ప్రకటన ఆలస్యంగా జారీ చేయబడుతోందని ఆ లేఖలో పేర్కొన్నారు.

## విశ్వ నాయకుడు నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు

### తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగురవేసిన కల్వకోలు యాదగిరి.

### గ్రామ పంచాయతీ సిబ్బంది కి శాలువాలతో సత్కరించిన బిజెపి నాయకులు

### ఎండి,ఆరీఫ్ సహకారం తో గ్రామ పంచాయతీ సిబ్బంది కి నిత్యవసర వస్తువుల పంపిణీ



నేటిశుభోదయ తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో భారత ప్రధానమంత్రి విశ్వ నాయకుడు, నవ భారత నిర్మాత భారత ప్రధాని మంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ జన్మదిన వేడుకలు బిజెపి పార్టీ బూత్ అధ్యక్షుడు కల్వకోలు యాదగిరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబురాలు చేసుకున్నారు. అనంతరం తెలంగాణ విమోచన దినోత్సవ సందర్భంగా వెల్జాల్ గ్రామపంచాయతీ ఆవరణలో జాతీయ జెండా ను ఎగురవేసిన కల్వకోలు యాదగిరి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి పార్టీ యువ నాయకుడు ఎండి ఆరీఫ్. సహకారంతో గ్రామపంచాయతీ సిబ్బందికి శాలువాలతో సత్కరించి వారికి సబ్బులు షాంపూలు చేతి బ్లౌజులు. కోల్ గేట్ నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల జనరల్ సెక్రటరీ సుదర్శన్ ముదిరాజు. కిసాన్ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి. బిజెపి సీనియర్ నాయకులు బొడ్డు పల్లి వెంకటయ్య.రాఘవేంద్ర గౌడ్.వెంకటయ్య..ఇంజుమూరి నర్సింహ. సతీష్ చారి.బాలస్వామి. గ్రామ పంచాయతీ సిబ్బంది.బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.



## ఘనంగా పోషణ మాసోత్సవం



పులిచెర్ల, సెప్టెంబర్ 17,(నేటి శుభోదయ) : రాష్ట్రీయ పోషణ మాసం సుసోషిత్ భారత్– సాక్ష్యం భారత్ వారోత్సవాలు నిర్వహించినట్లు ఐసిడిఎస్ సిడిపిఓ వాణిశ్రీదేవి తెలిపారు. పులిచెర్ల ప్రాజెక్టు పరిధిలోని 106 రామి రెడ్డి గారి పల్లె, చెరువు ముందరపల్లె అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ . వాణి శ్రీదేవి మాట్లాడుతూ పిల్లలలో తుల కాయం నివారణకు చక్కెర మరియు నూనె వినియోగం తగ్గించాలని బాల్య దశ సంరక్షణ మరియు విద్యాభివృద్ధి చేయాలని శిశువు, చిన్నపిల్లల ఆహారపు అలవాట్లు తల్లిదండ్రుల సంరక్షణలో ఉంచాలన్నారు. పిల్లలు ,గర్భవతులు, బాలింతలలో పోషకాహారం లోపం లేకుండా ప్రకృతి సాసిద్దంగా లభించే ఆకుకూరలు, కూరగాయలు మరియు పండ్లు తీసుకోవాలని అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో పాలు గుడ్లు, బాలామృతం కిట్ లబ్ధిదారులకు అందిస్తే పోషకాహారంలోపం లేకుండా ఆరోగ్య పరిక్షణ కలిగి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అనిత, హెచ్ఎం శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి శ్రీ బాబు,ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయలక్ష్మి, మహిళా సంరక్షణ కార్యదర్శి సాజిదా, సంఘమిత్ర లక్ష్మీదేవి, అంగన్ వాడి కార్యకర్తలు లక్ష్మీదేవి, బుజ్జమ్మ, స్వాతి, సురేఖ, జబీనా దేవరాజమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## అబూజ్ మడ్ లో లో లొంగిపోయిన 12 మంది మావోయిస్టులు

### 18 లక్షల రివార్డు




చింతూరు, నేటి శుభోదయ ::: భద్రత దళాల నిరంతర దాడుల కారణంగా మావోయిస్టు సంస్థ బలహీన పడుతుంది. కేంద్ర ప్రభుత్వం లొంగిపోవాలని మావోయిస్టులకు విజ్ఞప్తి చేయడం వల్ల బుధవారం ఐదుగురు మహిళలతో సహా 12 మంది మావోయిస్టులు నారాయణపూర్ జిల్లా ఎస్పీ ప్రభాత్ కుమార్ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన మావోయిస్టులందరికి 18 లక్షల రూపాయల రివార్డు ప్రభుత్వం ప్రకటించింది. అబూజ్ మాడ్ లో కొత్త శిబిరాల ఏర్పాటు, కొనసాగుతున్న మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాల కారణంగా మావోయిస్టులు లొంగి పోతున్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్, ఐటిబిపి దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మోడీ జన్మదిన సందర్భంగా వృద్ధులు, పేదలకు దుప్పట్లు పంపిణీ




గోకవరం నేటి శుభోదయ: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు గోకవరం గ్రామం తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు గారు వృద్ధులు, పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో మన దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందన్నారు. మనం దేశం ఇంత సురక్షితంగా, పటిష్టంగా ఉందంటే నరేంద్ర మోడీయే కారణమన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో వెలుగు నింపాయని అన్నారు. నరేంద్ర మోడీ స్ఫూర్తితో రాజకీయాల్లోకి రావడం జరిగిందనన్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, పసల గణేష్, దేశాల నరేష్, నాగ రమేష్, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, తుమ్మల బుజ్జి, కాకర దుర్గారావు, నందూరి దుర్గారావు, మందపాటి సతీష్, మురళి, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

## రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి

## నగరంలోని 1వ డివిజన్ లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి



ఖమ్మం, నేటి శుభోదయ ::: అభివృద్ధి కి దూరంగా ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టి, అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నగరపాలక సంస్థ పరిధిలోని 1వ డివిజన్ కైకొండాయగూడెం లో సిసి రోడ్ల నిర్మాణ పనులకు, మంత్రి, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి శంఖుస్థాపన చేశారు. మునిసిపల్ సాధారణ నిధులు రూ. 133.4 లక్షల వ్యయంతో 6 సిసి రోడ్లు, రూ. 176.1 లక్షల వ్యయంతో 9 సిసి రోడ్ల నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, 1వ డివిజన్ లోని మారుతినగర్, బాలాజీనగర్ లలోని 8 కాలనీలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ కాలనీల అభివృద్ధి కి పనులు చేపట్టినట్లు తెలిపారు. మళ్లీ వర్షాకాలం వచ్చేలోగా డివిజన్ లో అన్ని సిసి రోడ్లు పూర్తి చేస్తామన్నారు. సిసి రోడ్ల పూర్తి పిదప డ్రెయిన్ల నిర్మాణాలు చేస్తామన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా, ఇచ్చిన ఒక్కొక్క మాటను ప్రజా ప్రభుత్వం అమలుచేస్తుందని, భవిష్యత్తులో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నగరపాలక సంస్థ డిఇ ధరణి కుమార్, ఏఇ నరేంద్ర తేజ, ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# స్త్రీ యొక్క ఆరోగ్యమే కుటుంబానికి బలం....

## జ్యోతుల లక్ష్మి దేవి



(నేటి శుభోదయ): స్త్రీ యొక్క శక్తి కుటుంబానికి సమాజానికి ఎంతో మేలు చేస్తుందని టిడిపి మహిళా నాయకురాలు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కోడలు, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ సతీమణి జ్యోతుల లక్ష్మీదేవి అన్నారు. బుధవారం నాడు గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో జరిగినటువంటి స్వస్తినారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో జ్యోతుల లక్ష్మిదేవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జ్యోతి ప్రజ్వలన ఆమె ప్రారంభించారు. మహిళలకు గర్భిణీలకు చిన్న పిల్లలకు అందిస్తున్నటువంటి వైద్య సేవలను ఆమె స్వయంగా పరిశీలించారు. గర్భిణీ స్త్రీలకు, చిన్నపిల్లలకు, టీబీ పేషెంట్లకు లక్ష్మీదేవి చేతుల మీదగా పౌష్టికాహారం అందించారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనకాపల్లి వద్ద ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. స్త్రీలకు ప్రత్యేకించి వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించి వైద్య సదుపాయం అందించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం అంతా ఎంతో పటిష్టంగా ఉంటుందని, తద్వారా సమాజానికి కూడా ఎంతో మేలు జరుగుతుందన్నారు. జిల్లా వైద్యాధికారి పద్మ మాట్లాడుతూ మహిళలను ఆరోగ్యవంతులుగా చేయడానికి ముందస్తుగా కొన్ని ముఖ్యమైన పరీక్షలు నిర్వహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని , వివిధ రకాల వైద్య నిపుణులు గోకవరం ఆస్పత్రికి రావడం జరిగిందన్నారు. ఎన్ సి డీ స్క్రీనింగ్,క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు, గర్భిణీ సంరక్షణ (ఏఎన్ సి), టీకాలు, రక్తహీనత స్క్రీనింగ్ మరియు మాసిక పరిశుభ్రత, ఏబి డీఎం కార్డులు జారీ, టీబి స్క్రీనింగ్ టెస్టులు, మహిళల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు అందించడం జరుగుతుందన్నారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రధాన వైద్యాలు రామలక్ష్మి మాట్లాడుతూ ఏబీడీఎం కార్డుల పేషెంట్లకు అందించడం జరుగుతుందని , ఆధార్ కార్డు లింక్ తో ఈ కార్డు నమోదు చేయబడుతుందని, వ్యక్తి ఆరోగ్యానికి సంబంధించిన విషయాలను కార్డు ద్వారా తెలుసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్థాయి జిల్లా స్థాయి నియోజవర్గ స్థాయి మండల స్థాయి కూటమి నాయకులు పాల్గొన్నారు.





# సుదీర్ఘ పోరాటాల నేల తెలంగాణ

## - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

## కలెక్టరేట్ లో జాతీయ పతాకావిష్కరణ చేసిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: సుదీర్ఘ పోరాటాల నేల తెలంగాణ అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం తన అస్తిత్వం, గుర్తింపు కోసం సుదీర్ఘంగా పోరాటం చేసిందని, ఆనాడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశామని, దశాబ్దాల పాటు ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడి సాధించుకున్నామని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం వచ్చిన తరువాత మన బతుకమ్మ, బోనాలు, సంస్కృతికి , మన కళలకు, సంప్రదాయాలకు మంచి గుర్తింపు, ప్రాముఖ్యత లభించిందని అన్నారు. అభివృద్ధి ప్రమాణాలలో దేశంలోని అనేక రాష్ట్రాల కంటే తెలంగాణ ముందు ఉందని, ప్రజల జీవన ప్రమాణాలు క్రమంగా మెరుగు పడ్డాయని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే పరమావిధిగా అధికారులందరూ కలిసికట్టుగా పని చేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలులో ఖమ్మం జిల్లా మంచి పనితీరుతో ముందంజలో ఉందని, ఇదే స్ఫూర్తి కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.







# వెల్జాల్ లో ఘనంగా విశ్వకర్మ జయంతి



నేటిశుభోదయ తలకొండపల్లి: విశ్వకర్మలు అద్భుతమైన నైపుణ్యం కలవాలని, తమలోని అద్భుతమైన కళలను ఎన్నో శతాబ్దాల కిందటే ప్రపంచానికి చాటి చెప్పారని బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్. శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వకర్మ జయంతి సందర్భంగా స్వామివారి ప్రత్యేక పూజలు,గీతా పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...కళా నైపుణ్య విశ్వకర్మల సొంతం అన్నారు విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఎం సి డైరెక్టర్. చర్ల వెంకట్ రెడ్డి,కార్యదర్శి శరత్,నరేందర్ గౌడ్,విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు. విష్ణుమూర్తి,రవి చారి,సంపత్ చారి, రవి కుమార్ చారి,రమేష్ చారి,రవి చారి,మురళి చారి,సత్యం చారి,సింహాంయ్య చారి, అంజయ్య చారి,మల్లేష్ చారి,అశోక్ చారి, వినయ్,గీతా పారాయణం భక్తులు ఆయిల్ శంకరయ్య గౌడ్,అయ్యప్ప రెడ్డి,చంద్రయ్య గౌడ్,లక్ష్మయ్య,ప్రాబకర్,గోపాల కృష్ణ, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు..



# స్వస్థ్ నారీ' మెగా వైద్య శిబిరం ప్రారంభం

## మూకమామిడి ఏకలవ్య పాఠశాల దేశంలో ఆదర్శ పాఠశాలగా నిలవాలి

## " విద్య, సౌకర్యాల సమగ్రతతో మోకమామిడి ఏకలవ్య పాఠశాల దేశానికి మోడల్ పాఠశాలగా"

## గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో 8 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనుల శంకుస్థాపన చేసిన

## తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం, ములకపల్లి, నేటి శుభోదయ ::: ములకలపల్లి మండలం మంగపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో "స్వస్థ్ నారీ - సశక్త్ పరివార్



అభియాన్" లో భాగంగా ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి ఆరోగ్య కేంద్రంలోని రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు. అనంతరం గిరిజన మహిళల తో కోయ భాషలో మాట్లాడుతూ, ఆరోగ్యం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను వినియోగించుకొని మహిళలు ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు. పిల్లలకు విద్య అత్యంత ముఖ్యమని, ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని వాటిని వినియోగించుకొని అభివృద్ధి సాధించాలన్నారు. తరువాత మంత్రి ములకలపల్లి మండలం మోకమామిడి ఏకలవ్య పాఠశాలలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.



విద్యార్థులు ఘన స్వాగతం పలికిన ఈ సందర్భంగా మంత్రి తరగతి గదులు, సంగీత గది పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు.



రాష్ట్రవ్యాప్తంగా 23 ఏకలవ్య పాఠశాలలు ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజన విద్యాభివృద్ధి కోసం 8 పాఠశాలలు ఏర్పాటు చేశామని మంత్రి తెలిపారు. విద్యార్థులకు హెల్త్ కార్డులు అందజేసి ఆరోగ్య వివరాలు నమోదు చేసే విధానాన్ని అమలు చేయడం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగమని పేర్కొన్నారు. విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి రహదారులు కీలకమని, జిల్లాలో రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు. మూకమామిడి ప్రాజెక్టు సమయంలో పది ఎకరాలు కేటాయించడం ద్వారా ఈ పాఠశాల ఏర్పాటు సాధ్యమైందని వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, క్రీడా సామాగ్రి అందించి వారిని అన్ని రంగాల్లో ముందుకు నడిపేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జిల్లా ఖ్యాతి పెంచే విధంగా దేశంలోనే మొట్టమొదటి డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ స్థాపించామని, దీని ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఏకలవ్యుడి ఏకాగ్రత, పట్టుదలను ఆదర్శంగా తీసుకుని ఈ పాఠశాల దేశానికి మోడల్‌గా నిలవాలని పిలుపునిచ్చారు. అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ మాట్లాడుతూలి "నేను సైతం చేయుట" కార్యక్రమం ద్వారా ఇప్పటివరకు రూ.1.75 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, వాటిలో పాఠశాల భవనాలు, వసతి గృహాలు, ఆవరణ గోడలు, తాగునీటి సదుపాయాలు, రహదారుల మెరుగుదల వంటి పనులు ఉన్నాయని వివరించారు. గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకోసం తరగతి గదులు, లైబ్రరీలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, క్రీడా సామాగ్రి వంటి సౌకర్యాలను విస్తృతంగా కల్పిస్తున్నామన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువులో మాత్రమే కాకుండా క్రీడలు, సాంకేతిక రంగాల్లోనూ రాణించాలని సూచించారు. గిరిజన విద్యార్థుల అభివృద్ధి, సాధికారత ద్వారా గ్రామాలు, జిల్లా, రాష్ట్రం మొత్తానికి మేలుకలుగుతుందని, ఆ దిశగా ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు కలిసి ప్రతి చర్యను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ పూర్వంలో విద్యార్థులకు సదుపాయాలు లేకపోయినా ఇప్పుడు ప్రభుత్వం విద్య ప్రమాణాలను పెంచే విధంగా అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల త్యాగాలను దృష్టిలో ఉంచుకొని



కష్టపడి చదివి ఉన్నత స్థానాలను సాధించాలని సూచించారు. మన జిల్లా భూగర్భ సంపదల కోసం ప్రసిద్ధి చెందిందని, జియోలాజికల్ మ్యూజియం ద్వారా భవిష్యత్తు తరాలకు ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగి జిల్లా ఖ్యాతి పెంచాలని పిలుపునిచ్చారు. అలాగే, ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు పోటీ పరీక్షల్లో రాణించాలని, క్రీడలు, సాంకేతిక రంగాల్లో ప్రతిభ కనబరచాలని సూచించారు. పాఠశాలలు కేవలం చదువుకే పరిమితం కాకుండా, వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. గ్రామీణ మరియు గిరిజన ప్రాంతాల విద్యార్థులు పట్టుదలతో ముందుకు వస్తే రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తారని కలెక్టర్ గారు అభిప్రాయపడ్డారు. అనంతరం మంత్రి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తదుపరి దమ్మపేట మండలం గండుగులపల్లి ఏకలవ్య పాఠశాలలో రూ.8.60 కోట్ల వ్యయంతో వసతి గృహాలు, తరగతి గదులు, ప్రహరీ గోడ నిర్మాణాలకు శంకుస్థాపన చేసి, కొత్తగా నిర్మించిన బాలుర వసతి గృహాన్ని ప్రారంభించారు. అద్వంత ఎంటర్‌ప్రైజెస్ సహకారంతో రూ.46 లక్షలతో నిర్మించిన కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు ఆట మైదానం, క్రీడా సామాగ్రి త్వరగా అందించాలని, నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు, ఐటీడీఏ పీవో రాహుల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ జయంతి ఉత్సవాలు



వినుకొండ :-నేటి శుభోదయ: బొల్లాపల్లి :- వినుకొండ నియోజకవర్గం బొల్లాపల్లి మండలం వెల్లటూరు గ్రామంలో వెల్లటూరు విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా అంగరంగ అంగరంగ వైభవంగా జరిగాయి ఈ కార్యక్రమంలో గ్రామంలోని విశ్వబ్రాహ్మణుడే కాకుండా అన్ని కులాలకు సంబంధించిన పెద్దలు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్వబ్రాహ్మణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మోతడక వీరాచారి పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డైరెక్టర్ వీరాచారి మాట్లాడుతూ విశ్వకర్మ జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరగడం చాలా పులిహోర పంపిణీ తీర్థప్రసాదాలు అందించటం సంతోషదాయకంగా ఉందని ఇదేవిధంగా అన్ని మండలాల్లో అన్ని నియోజకవర్గాలలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలు జరపాలని అదేవిధంగా సెప్టెంబర్ 17 తారీఖున అధికారిక సెలవు దినంగా ప్రకటించాలని గవర్నమెంట్ లాంచనాలతో అధికారికంగా జరపాలని గవర్నమెంట్ ని కోరారు విశ్వబ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ నేను ఈ ప్రాంత అభివృద్ధికి విశ్వబ్రాహ్మణ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని సంఘ సభ్యులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలియజేశారు డెవలప్మెంట్ లో రిలీజ్ అయిన ప్రతి ఒక్క రూపాయి సంఘ అభివృద్ధికి తోడ్పడే విధంగా ద్రోహదపడతానని కొనియాడారు ఈ సందర్భంగా ద్రోణాలను మల్లికార్జున మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ సంఘం లో వీరాచారి డైరెక్ట్ రావటం చాలా సంతోషంగా ఉందని అదేవిధంగా డైరెక్టర్ల చరిత్రలో వినుకొండకు ప్రథమంగా డైరెక్టర్ గా ఎన్నుకోబడినటువంటి వీరాచారి శుభాకాంక్షలు తెలియజేశారు విశ్వకర్మ లేనిదే విశ్వంబు లేదు అని చెబుతూ విశ్వకర్మ అంటే విశ్వాన్ని తయారు చేసిన వాడిని విశ్వంలో ఏది పుట్టకముందే విశ్వాన్ని సృష్టించిన వ్యక్తిగా కొనియాడారు శిరసనగండ్ల లక్ష్మణాచారి మాట్లాడుతూ విశ్వకర్మకు సంబంధించి ఐదు వృత్తులు ఉన్నాయని ఆ ఐదువృత్తులు కమ్మరము కంచరము వడ్రంగము శిల్పము స్వర్ణము వృత్తులని కొనియాడారు ఈరోజు సమాజంలో కులవృత్తులు మరుగున పడిపోయాయని కులాలకు సంబంధించి వృత్తులు లేక విశ్వబ్రాహ్మణులు నరకయాతన పడుతున్నారని ఎప్పటికైనా దయవుంచి ప్రభుత్వాలు విశ్వబ్రాహ్మణ ఆదుకోవాలని విశ్వబ్రాహ్మణ కులవృత్తులను కాపాడి వాళ్లకు న్యాయం జరిగే విధంగా చూడాలని అదేవిధంగా బంగారం పని చేసే వాళ్లకు బంగారు షాపుల వాళ్లకి తాళిబొట్లు కేటాయించే పద్ధతిని విశ్వబ్రాహ్మణులకు కేటాయించాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో వినుకొండ త్రిపురాచారి ద్రోణాదుల మల్లికార్జున చారి ద్రోణాదుల బాలనాగచారి సిరసనగండ్ల బాల బ్రహ్మాచారి మహంకాళి శ్రీనివాసచారి అంగలకుదురు గోవింద ఆచారి దువ్వూరు సత్యనారాయణ చారి దువ్వూరు గోవిందయ్య చారి దువ్వూరి పవనాచారి దువ్వూరి వెంకయ్య చారి జగదీశ్ ఆచారి కోటిలింగాచారి ఈగయా తదితరులు పాల్గొన్నారు

# శంషాబాద్ లో కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కులు పంపిణీ



రాజేంద్రనగర్,సెప్టెంబర్17(నేటి శుభోదయ): శంషాబాద్ మండలం,మున్సిపాలిటీ పరిధిలోని దాదాపు రూ.45లక్షల కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజేంద్రనగర్ నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. అనంతరం మున్సిపల్ మాజీ చైర్మన్ కొలన్ సుష్మా మహేందర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి మరియు దూడల వెంకటేష్ గౌడ్ లతో కలిసి వారి చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్, పిఏసిఎస్ చైర్మన్ లు బొమ్మ దవనాకర్‌గౌడ్,ప్రభు సాగర్, ఏఎంసీ నార్సింగ్ డైరెక్టర్ ఆనేగౌని శ్రీకాంత్ గౌడ్,పార్టీ ప్రధానకార్యదర్శి చిలకమర్రి మహేందర్ ముదిరాజ్,పార్టీ ఉపాధ్యక్షులు కోటేశ్వర్ గౌడ్,పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఫక్రుద్దీన్,మాజీ కౌన్సిలర్లు అజయ్,కుమార్,శ్రీనివాస్ గౌడ్,నందు,ప్రవీణ్ గౌడ్,మాజీ సర్పంచులు రమేష్ యాదవ్,జగన్ గౌడ్,రవి,దిద్యాల అశోక్,యాదయ్య,నరేష్ గౌడ్,ప్రభాకర్ యాదవ్,మనోజ్,ఆనంద్,వివిధ గ్రామాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగిందని తెలిపారు.









# సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహమే

## సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ

## 17న నిరసన దినం జరపండి న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్




తిరుమలయ పాలెం, నేటి శుభోదయ ::: తెలంగాణ సాయుధ పోరాటంలో ఏమాత్రం పాత్రలేని మతోన్మాది బిజెపి విష ప్రచారాన్ని తిప్పి కొట్టాలని సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం మహత్తర తెలంగాణ గేరిల్లా సాయుధ రైతాంగ పోరాటం వీరోచితంగా జరిగింది. ఈ పోరాటంలో నాలుగు వేల మంది వీరులు అమరులయ్యారు. పది లక్షల ఎకరాల భూములను ప్రజలు స్వాధీనం చేసుకొని నిరుపేదలు పంచుకున్నారు. మూడు వేల గ్రామాలలో గ్రామ స్వరాజ్యాలను నిర్మించుకున్నారు. తెలంగాణ ప్రజలను నిజాం నవాబు, రాజాకార్లు సగ భాగం దోపిడీ చేస్తే,హిందువుల పేరుతో కొనసాగిన దొరలు, భూస్వాములు, పటేల్, పట్వారిల దోపిడీ, అరాచకాలు సగ బాగానికి పైగా చేశారు. కానీ బీజేపీ, ఆర్.ఆర్.ఎస్ ఈ పోరాటాన్ని హిందూ, ముస్లిం ల మద్య జరిగిన పోరాటంగా చరిత్రకు మసి పూసి వక్రీకరిస్తూ యువత మేధళ్ళలో విష బీజాలు నాటుతున్నారు. తెలంగాణ సాయుధ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు చేసే విష ప్రచారాన్ని యువత, తెలంగాణ సమాజం తిప్పికొట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తిరుమలాయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పిలుపునిచ్చారు.

# ఖమ్మంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను జయప్రదం చేయండి



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో బుధవారం జరిగే వీరే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ సభను జయప్రదం చేయాలని మండలంలో వివిధ గ్రామాల్లో చేయాలని విస్తృత ప్రచారం నిర్మించారు మండల పరిధిలో వెదుళ్ల చెరువు పిండిప్రోలు దమ్మాయిగూడం మేడిదపల్లి సుబ్లేడ్ హస్నాబాద్ బచ్చోడ్ బంధం పల్లి బీరోలు తాళ్ళచెరువు తదితర గ్రామాల లో రేపు ఖమ్మం లో జరగబోయే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ భక్త రామదాసు కళాక్షేత్రంలో జరుగుతుందని ఈ సభకు ముఖ్య అతిధులుగా సిపిఎం జాతీయ కార్యదర్శి ఎంఏ బేబీ కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఈ బహిరంగ సభకు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను పిలుపు నిచ్చారు ఈ సందర్భంగా గ్రామ గ్రామాన గ్రూప్ మీటింగ్ ల ద్వారా ప్రచారం చేపట్టారు రేపు సాయంత్రం ఐదు గంటలకు జరగబోయే ర్యాలీకి ఎర్ర చొక్కాలు ఎర్ర చీరలు ధరించి వరంగల్ క్రాస్ రోడ్ తమ్మినేని సుబ్బయ్య భవనం వద్ద నుంచి జరిగే ర్యాలీలో కార్యకర్తలు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు అట్లాగే 18 వ తారీఖున యుటిఎఫ్ రాష్ట్ర నాయకుడు సిపిఎం మాజీ మండల కార్యదర్శి ఎస్ డి జియావుద్దీన్ సమస్మరణ సభ ఉదయం 10 గంటలకు సుబ్లేడ్ లో నిర్వహిస్తున్నట్లు సభకు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తుళ్లూరు నాగేశ్వరావు కోడి లింగయ్య బింగి రమేష్ తంగేళ్ల రమేష్ మచ్చల రాజశేఖర్ బండారి సైదులు దొండేటి నిర్మలరావు దొడ్డలింగస్వామి నె ర్సుల వెంకటేష్ కొత్తపల్లి దామోదర్ రెడ్డి కోడి రామకృష్ణ తుళ్లూరు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం,ఎమ్మెల్యే

## విశ్వకర్మ జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే




నేటిశుభోదయ/ తలకొండ పల్లి: తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణరెడ్డి,జెండా ఆవిష్కరణ చేశారు.తదపరి విశ్వకర్మ జయంతి సందర్భంగా కల్వకుర్తి పట్టణంలో ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. అనంతరం తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మరియు స్కిల్ డెవలెప్మెంట్ సెంటర్ కు స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డి,అనంతరం చారకొండ మండలం జూపల్లి గ్రామ బాధితునకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు 1,50,000 రూపాయలను వివిధ మండలాల ముఖ్య నాయకుల సమక్షంలో అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకలలో

## ముఖ్య అతిథి వేం నరేందర్ రెడ్డి ముఖ్యమంత్రి సలహాదారు (ప్రజా వ్యవహారాలు)



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ): తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ వేడుకకు విచ్చేసిన ప్రజా ప్రతినిధులకు,ఇతర ప్రముఖులకు,జిల్లా అధికారులకు,అనధికారులకు,పత్రికా విలేఖరులకు,ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి,జిల్లా ప్రజలకు,తెలంగాణ సాయుధ పోరాట వీరుల కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా తెలంగాణ ప్రజా పాలన దినోత్సవ శుభాకాంక్షలు.తెలంగాణ సాయుధ పోరాట ఫలితంగా అప్పటి వరకు పల్లెలలో నెలకొన్న వెట్టి చాకిరీ,భావ వ్యక్తీకరణపై ఆంక్షలు,మాతృ భాష అణిచివేత,మతపరమైన నిరంకుశ ధోరణులు తొలగి 17 సెప్టెంబర్ 1948 న హైదరాబాద్ సంస్థానం రాచరిక వ్యవస్థ నుండి ప్రజాస్వామ్య వ్యవస్థలోకి మారినది.తెలంగాణ రాష్ట్రంలో జరిగిన మార్పు వలన రాష్ట్రం దేశ వ్యాప్తంగా కీర్తిగాంచింది.సుస్థిర ప్రజా పాలనతో సంక్షేమాన్ని పంచుతూ సర్వ మతాలనూ సమాదరిస్తూ శాంతి సామరస్యాలకు ప్రతీకగా నిలిచింది.గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం దిశగా ఆదర్శవంతమైన పల్లెలు,పట్టణాలతో ప్రభవిల్లుచున్నది.అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షిస్తూ పరిశ్రమలకు స్వర్గధామంగా పేరొందింది.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంది.ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు అభయ హస్తం హామీలను ఒక్కొక్కటిగా అధికారంలోకి వచ్చిన 48 గంటల నుంచే అమలు చేయడం ప్రారంభించింది.ఇందిరమ్మ గ్రామ సభలు నిర్వహించి,ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించి,సంక్షేమ పథకాలు అమలుచేస్తున్నాం.

### ప్రజాపాలన:

గ్రామీణ ప్రాంతాలలో గ్రామ స్థాయిలో,పట్టణ ప్రాంతాలలో వార్డు స్థాయిలో సదస్సులు నిర్వహించి ప్రజల సమస్యలు నేరుగా విని సమస్యలు పరిష్కరించుట గురించి,ప్రజలకు సుపరిపాలన అందించుటకు,పరిపాలనను గ్రామ స్థాయిలోకి తీసుకవెళ్ళి,సమస్యల పరిష్కారమునకు ప్రభుత్వం సరికొత్త కార్యక్రమం తీసుక వచ్చింది.అదే “ప్రజాపాలన”.

ప్రజాపాలనలో భాగంగా ప్రభుత్వం మహిళల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయటానికి వివిధ పథకాలు తీసుకరావడం జరిగింది.వాటి వివరములు.

### 1. వ్యవసాయం

ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యవసాయ చరిత్రను తిరగ రాసి అన్నదాతల సంక్షేమానికి 1 లక్ష 13 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేశారు

### పంటల సాగు వివరాలు



నిజామాబాద్ జిల్లాలో వానాకాలం 2025 సంవత్సరం ఇప్పటి వరకు వరి 4 లక్షల 37 వేల ఎకరాలు,మొక్క జొన్న 52 వేల ఎకరాలు,సోయా చిక్కుడు 34 వేల ఎకరాలు, పసుపు 24 వేల ఎకరాలు మొత్తం 5 లక్షల 47 వేల ఎకరాలలో రైతులు పంట సాగు చేస్తున్నారని తెలిసినది.రైతు రుణమాఫీ పథకం గత ఏడాది ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టారు.రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు,20,616 కోట్ల రూపాయల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని పని చేయడము విశేషము రాయని కొత్త చరిత్ర రాశాం.ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా,రైతుల విషయంలో రాజీ పడకుండా,తెలంగాణ రైతును రుణ విముక్తి చేసి,దేశంలో అత్యధిక పంట పండిచే దిశగా ప్రోత్సహించారు.ఈ పథకం ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు 97,696 మంది రైతులకు పంట రుణాలు 755 కోట్ల 29 లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం ప్రశంసనీయము.రైతు భరోసా ఇందిరమ్మ రైతు భరోసా” కింద ఎకరాకు 12 వేల రూపాయల పెట్టుబడి సాయం ప్రకటించారు.పరిమితులు లేకుండా ప్రతి రైతుకు ఈ పథకం కింద సాయం చేశారు.జూన్ 16న ప్రారంభించి కేవలం తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లు రైతుల ఖాతాల్లో వేశారు.రాష్ట్రంలోని 70 లక్షల,11 వేల184 మంది రైతులకు ఈ సాయం అందించారు.కొత్తగా దరఖాస్తు చేసుకున్న 1.2 లక్షల మంది రైతులకు కూడా పెట్టుబడి సాయం అందించారు.నిజామాబాద్ జిల్లాలో ఈ వానాకాలం సీజనులో ఇప్పటి వరకు 2,72,589 మంది రైతుల బ్యాంకు ఖాతాలలో 316 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగింది.రైతు బీమా జిల్లాలో 2024-25 సంవత్సరమునకు గాను ఇప్పటి వరకు రైతు బీమాకు అర్హత కలిగి వివిధ కారణాలతో చనిపోయిన 966 మంది రైతులకు సంబంధించిన వారి వారి నామినీ బ్యాంకు ఖాతాలలో 48 కోట్ల 30 లక్షల రూపాయలు నేరుగా జమ చేయడం ద్వారా ఆయా కుటుంబాలకు మేలు జరిగింది.

### 2. భూ భారతి

కీలక సంస్కరణల్లో ఒకటిగా భూ భారతి చట్టం - 2025 నిలిచింది.ఇది జనవరి 4,2025 న గెజిట్‌లో ప్రచురించబడింది,ఏప్రిల్ 14,2025 న



అమలులోకి వచ్చింది.ఈ చట్టం ద్వారా భూ పరిపాలనలో పారదర్శకత,భద్రత,ప్రజలకు సులభమైన సేవలు అందించే దిశగా ముందడుగు వేయబడింది.జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో రైతులకు అవగాహన సదస్సులు తేది:17-04-2025 నుండి 30-04-2025 వరకు నిర్వహించబడ్డాయి.రెవెన్యూ సదస్సుల వలన భూ సంబంధిత సమస్యలు గ్రామస్థాయిలోనే పరిష్కరించే అవకాశముంటుంది.జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు తేది:03-06-2025 నుండి 20-06-2025 వరకు జరిగిన సదస్సుల్లో 40,462 దరఖాస్తులు అందాయి,అట్టి దరఖాస్తులు పరిష్కారానికి వివిధ దశలలో ఉన్నాయి.

### 3. ఇందిరమ్మ ఇండ్ల పథకం

ఇంటి స్థలం కలిగి ఉన్న వారు,ఇల్లు లేని వారు,అద్దె ఇళ్ళల్లో నివాసం ఉన్న వారికి అర్హత ప్రకారం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొనుటకు ఆర్థిక సహాయం చేయడానికి ఈ పథకము ప్రారంభించడం జరిగింది.తొలి విడతగా ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశారు.అవన్నీ శరవేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయి. దీనికి 22,500 కోట్లు రూపాయలు వెచ్చిస్తున్నారు.గ్రీన్ ఛానెల్ లో నిధులు విడుదల చేస్తున్నారు.ఒక్క ఏడాదిలో నాలుగు లక్షల 50 వేల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయబోతున్నారు.జిల్లాలో 19,397 ఇందిరమ్మ ఇండ్లు లక్ష్యం కాగా 18,155 ఇండ్లు మంజూరు చేయబడ్డాయి.అందులో 9,503 ఇండ్లు ప్రారంభించబడి,వివిధ దశలలో ఉన్నాయి,ఇప్పటివరకు 84.14 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.

### 4. పౌర సరఫరాల శాఖ:

70 ఏళ్లుగా పి డి ఎస్ వ్యవస్థ పేద ప్రజల ఆహార భద్రతకు భరోసా ఇస్తోంది.అదే స్ఫూర్తితో ఉగాది నుంచి “సన్న బియ్యం” పంపిణీని ప్రారంభించింది.13 వేల కోట్ల రూపాయల వ్యయంతో,3 కోట్ల 10 లక్షల మందికి సన్నబియ్యం అందిస్తున్నారు.రేషన్ కార్డు... ప్రజల ఆత్మగౌరవానికి మరో ప్రతీక.ఒక భరోసా...భావోద్వేగం.ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించారు.పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది.మహా లక్ష్మి పథకము ఈ పథకం ద్వారా 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్లను అర్హులైన రేషన్ కార్డుదారులకు ఇవ్వడం జరుగుతుంది.జిల్లాలో ఇప్పటి వరకు “మహాలక్ష్మి” పథకం నందు 2,19,330 గ్యాస్ వినియోగదారులకు, 10,19,994 సిలిండర్లకు సబ్సిడీ విడుదల చేసి మొత్తం 30 కోట్ల 73 లక్షల రూపాయలు చెల్లించడం జరిగింది.కనీస మద్దతు ధర పై ధాన్యం కొనుగోలు: 7,178 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి చివరి గింజ వరకు ధాన్యం కొన్నాం.సన్నాలకు క్వింటాల్ కు రూ.500 బోనస్ ఇస్తున్నారు.ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులను రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. వ్యవసాయానికి ఉచిత విద్యుత్ లో భాగంగా 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నారు.దీని కోసం16,691 కోట్ల రూపాయల సబ్సిడీని విద్యుత్తు సంస్థలకు చెల్లిస్తున్నారు.జిల్లాలో 2024-25 వానాకాలం సీజన్ లో 676 కేంద్రాల ద్వారా 4,91,497 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 78,488 రైతుల నుండి కొనుగోలు చేసి 1,140 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది.అలాగే యాసంగి సీజన్ లో 700 కేంద్రాల ద్వారా 8,40,279 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 1,16,000 రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసి 1,949 కోట్ల రూపాయలను రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది.ధాన్యం కొనుగొలులో మన జిల్లా ఖరీఫ్,రబీ సీజను లో రాష్ట్రం లోనే ప్రథమ స్థానంలో నిలిచింది.

### 5. విద్యుత్ శాఖ:

జిల్లాలోని అన్ని క్యాటగిరిల వినియోగదారులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం జరుగుతుంది.పాడైన విద్యుత్ నియంత్రికల స్థానంలో పట్టణాలలో 24 గంటలలో,గ్రామాలలో 48 గంటలలో బాగు చేసిన విద్యుత్ నియంత్రికలతో మార్చడం జరుగుతుంది.

### గృహ జ్యోతి

మార్చ్- 2024 నుండి జులై - 2025 వరకు ప్రతి నెల 2,67,707 మంది వినియోగదారులకు ‘0’ బిల్లులు మంజూరు చేయడం జరిగింది.వారికి ‘0’ బిల్లు సబ్సిడీ క్రింద ప్రభుత్వం 174 కోట్ల 90 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది.నాయీబ్రాహ్మణ,రజక వృత్తుల వారికి జులై - 2025 వరకు ఈ పథకం క్రింద 3,023 మంది లబ్దిదారులకు 250 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తును అందించడం జరిగింది.టిజి-ఐపాస్ పథకం క్రింద ఏప్రిల్-2025 నుండి జులై-2025 వరకు క్రొత్తగా 12 ఇండస్ట్రీలకు మొత్తంగా 686 ఇండస్ట్రీలకు విద్యుత్ సరఫరా ఇవ్వబడినది.సి.యం. గిరివికాస్ పథకం క్రింద జులై-2025 వరకు 78 మంది లబ్దిదారులకు వ్యవసాయ పంపు సెట్లకు విద్యుత్తు సౌకర్యం కల్పించడం జరిగింది.

### 6. తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ:

### మహాలక్ష్మి పథకం:

మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించారు.ఈ పథకం కింద ఆడబిడ్డలకు 6790 కోట్ల రూపాయలు ఆదా అయ్యింది.ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం జరిగింది.రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం,అభివృద్ధి కోసం మొత్తంగా 46,689 కోట్ల రూపాయలు సమకూర్చారు.జిల్లాలో 6 కోట్ల 30 లక్షల మంది మహిళా ప్రయాణీకులు ఉచిత ప్రయాణాన్ని ఉపయోగించుకున్నారు.పల్లె వెలుగు,ఎక్స్ ప్రెస్ బస్సుల్లో తెలంగాణ మహిళా ప్రయాణీకులకు ఉచిత ప్రయాణ పథకం అమల్లోకి వచ్చిన తర్వాత 31.08.2025 నాటికి ఈ పథకం వలన జిల్లాలోని మహిళలకు 260 కోట్ల 22 లక్ష రూపాయలు ఆదాయం ఆదా అయింది.సగటున ప్రతిరోజు ఒక లక్ష మంది మహిళా ప్రయాణీకులు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకుంటున్నారు.మహిళలతో పాటు బాలికలు,విద్యార్థినిలు,ట్రాన్స్ జెండర్లు కూడా ఉచితంగా ప్రయాణించ వచ్చును.24.12.2024 రోజు నుండి ఎలక్ట్రికల్ ఎక్స్ ప్రెస్ బస్సులు ప్రారంభించబడినవి.వీటిలో కూడా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించబడినది.

### 7. ఆసరా పింఛనులు:



జిల్లాలోని 2,50,610 మంది వివిధ రకాల ఆసరా పింఛనుదారులకు నెలవారి పింఛను 2,016 రూపాయలను చెల్లించడము జరుగుతుంది.18,564 మంది వికలాంగులకు నెల వారి పింఛన్ 4,016 రూపాయలు ఇవ్వడము జరుగుతుంది.జిల్లాలో పెన్షన్ ల రూపేణ ప్రతి నెల 2,69,174 మందికి 57 కోట్ల 98 లక్షల రూపాయలు పంపిణీ చేయబడుతుంది.

### 8. వైద్య మరియు ఆరోగ్యశాఖ:

27 ఎకరాల విస్తీర్ణంలో 2,700 కోట్ల రూపాయల వ్యయంతో నయా ఉస్మానియా ఆస్పత్రి భవన సముదాయాన్ని నిర్మిస్తున్నారు.రాష్ట్రంలో అనేక చోట్ల వైద్య విద్యా కళాశాలలు నిర్మిస్తున్నారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వైద్యారోగ్య రంగంపై 16 వేల 521 కోట్ల రూపాయలు వ్యయం చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని పేదలందరికీ ఉచితంగా కార్పొరేట్ స్థాయి వైద్యము అందించాలనే ఉద్దేశంతో దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న పేద ప్రజలందరికి మెరుగైన వైద్యాన్ని ఉచితంగా అందించాలనే లక్ష్యంతో కేంద్ర - ఆరోగ్య పథకంతో కలిపి ఆయుష్మాన్ భారత్,ప్రధాన మంత్రి ఆరోగ్య యోజన - రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని అమలు జరుగుతుంది.ఈ పథకం క్రింద గతంలో ఉన్న ఒక కుటుంబానికి 5 లక్షల పరిమితిని 10 లక్షల వరకు పెంచడం జరిగింది.గుర్తింపు పొందిన 15,214 మందికి సేవలు అందించడం జరిగింది.టి.బి.ముక్త్ భారత్ (క్షయ రహిత భారత్): ప్రస్తుతం జిల్లాలో కేవలము 1,211 క్షయ వ్యాధి గ్రస్తులు మాత్రమే చికిత్స పొందుతున్నారు.పోషకాహారము అందించుటలో భాగంగా నెలకు 500 రూపాయల చొప్పున 8,523 మంది వ్యాధిగ్రస్తులకు ఇప్పటివరకు వరకు 2 కోట్ల 75 లక్షల 92 వేయిల రూపాయలు అందించటం జరిగింది.నవంబర్,2024 నుండి ఇట్టి పారితోషికం 1,000 రూపాయలకి పెంచడం జరిగింది.

### 9. అమ్మ ఆదర్శ పాఠశాల:

760 పాఠశాలల్లో అత్యవసర మరమ్మత్తు పనులు మంజూరు చేయబడ్డాయి. వీటిలో 598 పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి.162 పాఠశాలల్లో పనులు ముగింపు దశలో ఉన్నాయి.ఈ పథకానికి ఇప్పటి వరకు 22 కోట్ల 19 లక్షల 73 వేల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది.కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు (%ఖ+దీఎం): ఖ+దీఎ% లలో 7,913 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 2024-25 సంవత్సరం నకు గాను నూతనముగా 2 %ఖ+దీఎ% పాఠశాలలను మంజూరు చేయబడినవి,ఈ విద్యా సంవత్సరంలో ధర్పల్లి,ఇందల్వాయి,మెండోర,రుద్రూర్,ముగుపాల్ కెజిబివిలలో ఇంటర్మీడియట్ విద్యను ప్రవేశపెట్టడం జరిగినది.

### 10. డైట్ మరియు కాస్మోటిక్ చార్జీలు పెంపు

బి.సి.,యస్.సి.,యస్.టి., మైనారిటీ సంక్షేమ గురుకులాలలో అక్టోబర్ 2024 నుండి పోస్ట్ మెట్రిక్ చదివే విద్యార్థుల వరకు (40%) “కాస్మోటిక్” మరియు (200%) “డైట్ చార్జీలు” పెంచడం జరిగింది.

### 11. షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ:

2025-26 సంవత్సరములో జిల్లాలోని 32 సాంఘీక సంక్షేమ శాఖ వసతి గృహములలో 2,398 మంది విద్యార్థినీ విద్యార్థులకు వసతి గృహములలో ప్రవేశము కల్పించనైనది.ఈ సంవత్సరములో బెస్టు అవలబుల్ స్కూల్స్ స్కీమ్ క్రింద 6 పాఠశాలలో చదువుచున్న 203 మంది యస్.సి.విద్యార్థినీ,విద్యార్థులకు అడ్మిషన్ ఇవ్వడము జరిగింది.ఈ సంవత్సరములో కులాంతర వివాహములు చేసుకున్న 4 జంటలకు 10 లక్షల రూపాయల ఆర్థిక ప్రోత్సాహకము మంజూరు చేయడము జరిగింది.

### 12. జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ:

జిల్లాలో మొత్తము షెడ్యూల్డు తెగల జనాభా 1,07,035 కలదు.గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 10 విద్యా సంస్థలు,వసతి గృహాలు నిర్వహించబడుచున్నవి.2025-26 సంవత్సరములో వసతి గృహ విద్యార్థుల నిర్వహణ కొరకు 1 కోటి 7 లక్షల రూపాయలు విడుదల చేయడం జరిగింది.దీని వలన 1,510 మంది వసతి గృహ,కళాశాల విద్యార్థినీ విద్యార్థులు లబ్దిపొందినారు.ఈ సంవత్సరములో బెస్ట్ అవలేబుల్ స్కూల్ స్కీం క్రింద 3వ,5వ,8వ తరగతులలో 29 మందిని ఎంపిక చేయడం జరిగింది.పూర్వపు విద్యార్థులు కలిపి మొత్తము 213 విద్యార్థినీ విద్యార్థులు అందుకు గాను 2 కోట్ల 99 లక్షల రూపాయలు మంజూరు అయినవి.

### 13. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ:

జిల్లాలో వెనుకబడిన తరగతుల విద్యార్థులు విద్యాభ్యాసము చేయుటకు బాలురకు,బాలికలకు వేర్వేరుగా ప్రిమెట్రిక్ విద్యార్థులకు మొత్తము 34 వసతి గృహములు నడుపబడుచున్నవి. 2025-26 ఆర్థిక సంవత్సరములో బిసి ప్రి మెట్రిక్,పోస్ట్ మెట్రిక్ వసతి గృహముల నిర్వహణ కొరకై వివిధ పద్దుల క్రింద నేటి వరకు 7 కోట్ల 22 లక్షల రూపాయలు విడుదలకాగా 6 కోట్ల 59 లక్షల రూపాయలు ఖర్చు చేయబడినవి.

### 14. అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ:

జిల్లాలో మొత్తం 19 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు,కళాశాలలు నడపబడుచున్నవి.ప్రతి విద్యార్థికి సంవత్సరమునకు 1 లక్ష 20 వేల రూపాయల చొప్పున ప్రభుత్వము ఖర్చు చేయడం జరుగుతుంది.

### 15. కళ్యాణ లక్ష్మి/ షాది ముబారక్:

పేదవారికి ఆడపిల్ల పెళ్ళి భారం కాకూడదని ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన పథకం కళ్యాణ లక్ష్మి - షాదిముబారక్.ఈ పథకం క్రింద పెళ్లి అయిన ఆడ పిల్లకు 1,00,116 రూపాయలు మంజూరు చేయడం జరుగుతుంది.జిల్లాలో కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరములో 1,080 మంది లబ్దిదారులకు 10 కోట్ల 81 లక్షల రూపాయలు పంపిణి చేయడం జరిగింది.అదేవిధంగా షాదీ ముబారక్ పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరములో 672 మంది లబ్దిదారులకు సుమారు 6 కోట్ల 72 లక్షల రూపాయలు పంపిణి చేయడం జరిగింది.

### 16. రహదారులు,భవనముల శాఖ:

ప్రణాళిక పనులు 2024-25: 18 కోట్ల రూపాయలతో,8 కి.మీ రహదారి అభివృద్ధి చేయుటకు ఒక పని మంజూరు కాగా,ఈ పని అభివృద్ధి దశలో ఉన్నది. ప్రణాళికేతర పనులు 2024-25: 24 కోట్ల రూపాయలతో 6 రహదారి పనులు,1 బ్రిడ్జి పని మంజూరు కాగా,బ్రిడ్జి పని పూర్తి అయినది,రహదారి పనులు అభివృద్ధి దశలో ఉన్నవి.ఎస్.టి.ఎస్.డి.ఎఫ్ 2024-25:15 కోట్ల రూపాయలతో 2 రహదారి పనులు,ఒక బ్రిడ్జి పని మంజూరు కాగా 2 పనులు అభివృద్ధి దశలో ఉన్నవి,బ్రిడ్జి పని మొదలు పెట్టవలసి ఉన్నది.ఆర్.ఓ.బి నిర్మాణము: మాధవనగర్ వద్ద ఎల్.సి నం.193 ఆర్.ఓ.బి పని 93 కోట్ల రూపాయలతో మంజూరు చేయబడినది.పని అభివృద్ధి దశలో ఉంది.అర్సపల్లి ఎల్.సి నం 191 ఆర్.ఓ.బి పనికి 137 కోట్ల రూపాయలతో మంజూరు చేయబడినవి,ఈ పని అభివృద్ధి దశలో ఉన్నది.

### 17. మిషన్ భగీరథ:

మిషన్ భగీరథ పథకం ద్వారా మన జిల్లాలో 2,74,056 ఇళ్ళకు గాను 2,66,405 ఇళ్ళకు నీటి కుళాయిల కనెక్షన్ లు పూర్తి అయినవి.ఈ పథకం క్రింద 785 గ్రామాలకు నీరు అందిచబడుతుంది.

### 18. పరిశ్రమల శాఖ:

జిల్లాలో 8 భారీ,మధ్య తరహ పరిశ్రమలు 368 కోట్ల 45 లక్షల రూపాయల పెట్టుబడితో స్థాపించబడినవి.వీటి ద్వారా 7,324 మందికి ఉపాధి కల్పించబడినది.జిల్లాలో 856 సూక్ష్మ,చిన్నతరహ పరిశ్రమలు,485 కోట్ల రూపాయల పెట్టుబడితో స్థాపించబడి,6,662 మందికి ఉపాధి కల్పించ బడినది.

### 19. ఉద్యాన,పట్టు పరిశ్రమ శాఖ:

ఈ ఆర్థిక సంవత్సరమునకు గాను 3,000 ఎకరములలో ఆయిల్ పామ్ సాగు చేయుట,బిందు సేద్యం ఏర్పాటు చేయుటకై లక్ష్యానికి గాను ఇంతవరకు 396 రైతుల పేరుపై ఉన్న 949 ఎకరాలకు పరిపాలన ఆమోదము ఇవ్వనైనది.ఇప్పటివరకు 262 ఎకరాలలో ఆయిల్ పామ్ మొక్కలు నాటడం జరిగినది.167 ఎకరాలలో బిందు సేద్య పరికరాలను కూడ అమర్చడం జరిగింది మిగితా 95 ఎకరాలలో సర్వే పనులు పురోగతిలో ఉన్నవి.

### 20. శాంతి భద్రతల పరిరక్షణ:

జిల్లావ్యాప్తంగా డయల్ 100 లో వచ్చే ఫిర్యాదుల ద్వారా స్వీకరించడం జరుగుతుంది.ఇందులో ప్రతి ఫోన్ కాల్ కు సాధ్యమైనంత త్వరితగతిన 5 నిమిషాలలో సమస్య పరిష్కరించడం జరిగుతుంది.ఫిర్యాదు దారుడు పోలీస్ స్టేషన్ కు రాకుండానే టి.యస్.కాప్,ట్విట్టర్,హాక్ఐ,ఫేస్ బుక్ ద్వారా ఫిర్యాదు చేసినట్లయితే వారి ఫిర్యాదులను స్వీకరించి వారికి సత్వర న్యాయం అందేలా చేయడం ట్రాఫిక్ లో సమూలమైన మార్పులు చేపడుతూ పారదర్శకత, జవాబుదారి తనంగా ఉండడము కోసం కేసులు నమోదుచేస్తూ కాంట్రాక్టు,నాన్ కాంట్రాక్టు విధానం ఉపయోగిస్తున్నాము.శాంతి భద్రతలను,సామరస్యాన్ని కాపాడినందుకు,జిల్లాలో ఎక్కడ కూడా అవాంఛనీయ సంఘటనలు జరగకుండ చర్యలు తీసుకున్నందుకు జిల్లా పోలీస్ యంత్రాంగానికి అభినందనలు.ప్రజా ప్రభుత్వానికి అండగా ఉంటారని ఆశిస్తూ... అందరికీ ధన్యవాదాలు.

## ఘనంగా తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 17: రంగారెడ్డి జిల్లా జిల్లా కార్యాలయాల సముదాయం కొంగరకలాన్ లో బుధవారం తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ఈ వేడుకలకు జిల్లా యంత్రాంగం విస్తృత స్థాయిలో ఏర్పాట్లు చేసింది. ముఖ్య అతిథిగా గౌరవ రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన మంత్రి దుద్దీళ్ళ శ్రీధర్ బా ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పుర ప్రముఖులను, అధికార అనధికారులను కలిసి ప్రజాపాలన దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా ప్రగతిని, సెప్టెంబర్ 17 ప్రాముఖ్యతను వివరిస్తూ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ వేడుకల్లో టి యు ఎఫ్ ఐ డి సి ఛైర్మన్ శ్రీ చల్లా నరసింహారెడ్డి, తెలంగాణ





రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్ రెడ్డి రంగారెడ్డి, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలక మధుసూదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, మహేశ్వరం డిసిపి సునీత రెడ్డి, అదనపు కలెక్టర్లు చంద్రా రెడ్డి, శ్రీనివాస్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, కలెక్టరేట్ ఏ.ఓ. సునీల్, ప్రజా ప్రతినిధులు, అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదిన వేడుకలు



రాజేంద్రనగర్,సెప్టెంబర్17(నేటి శుభోదయ): మణికొండ మున్సిపాలిటీలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాక ఆవిష్కరణ జెండా కార్యక్రమం మర్రిచెట్టు సర్కిల్లోని జెండాని ఎగరవేయడం జరిగింది.అలాగే ప్రధాని నరేంద్ర మోడీ75వ పుట్టినరోజు సందర్భంగా మణికొండ మర్రిచెట్టు సర్కిల్ కమిటీ హాల్ లో దాన్వి హెల్త్ కేర్ వారి డాక్టర్స్ చే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. రక్తదాన శిబిరంలో 75 మంది కార్యకర్తలు పాల్గొని రక్తం డొనేట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రవి కాంత్ రెడ్డి,మాజీ వైస్ ఛైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి అంజన్ కుమార్ గౌడ్,మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ స్వామి,వందనా నాగేష్,శ్వేతా, రవికాంత్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ నెంబర్ జొన్నాడ సిద్ధప్ప,జొన్నాడ లక్ష్మి,రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సిహెచ్ ఇందిరా,సంగీత,సరస్వతి,స్రవంతి,భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శులు జి వినోద్,భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కే శివరాంరెడ్డి,రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్స్ సి బీరప్ప,కోశాధికారి వై యాదయ్య,వైస్ ప్రెసిడెంట్ వెంకటాచారి,వైస్ ప్రెసిడెంట్ మధు,ఓరిస్ సెక్రటరీ రాజేష్,రేఖ,ఆనందరావు, కందుల శ్రీనివాస్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బి శివ కుమార్,శంకర్ సింగ్,శ్రీనివాస్,దిలీప్ కక్కడ్,కే శ్రీనివాస్,ఈ వెంకటేశ్వరరావు,ఎం గణేష్,కిరణ్,కే మల్లారెడ్డి,మనోజ్, మధుసూదన్ రెడ్డి,మనోజ్ భీమ్ రెడ్డి,ఓదేలు,మున్సిపాలిటీ పెద్దలు భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 17 ( నేటి శుభోదయ): ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తిరుమలా యపాలెం మాజీ జెడ్పిటిసి సభ్యులు బెల్లం శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని ఎర్రగడ్డ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు షూస్(బూట్లు) పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలపై భరోసా కల్పించే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు అన్ని మౌలిక వసతులు ఉంటాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల్లోనే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కేశయ్య నాయక్‌మాట్లాడుతూ పాఠశాలలో ఉన్న ఇబ్బందులు గురించి ఆయనకు వివరించి ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను వీలైనంత తొందరగా పరిష్కరించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ



పాఠశాల కమిటీ చైర్మన్ శాంతమ్మ, పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులతో పాటు ఎర్రగడ్డ గ్రామ పెద్దలు మద్దులపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లమల్ల ప్రతాప్, చింతలపూడి రామారావు, నల్లమల్ల కిరణ్ కుమార్, గద్దల సుధాకర్, గుండమల్ల మోహన్ రావు, పాలకుర్తి రమేష్,గద్దల సురేష్, చెరుకుపల్లి ఇసుమదు, గోవింద బన్ను, గోవింద బిక్షం, తదితరులు పాల్గొన్నారు

# అంధుల పాఠశాల నిర్మాణానికి పక్కా ప్రణాళిక తయారు చేయాలి

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### అంధులకు స్కూల్ ఏర్పాటుపై సమీక్షించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: అంధుల పాఠశాల నిర్మాణానికి పక్కా ప్రణాళిక తయారు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అంధులకు స్కూల్ ఏర్పాటుపై జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి జెడ్పీ సిఈఓ., విద్యా శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో అంధులకు పాఠశాల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అన్నారు. అంధుల పాఠశాలలో అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని అన్నారు. టాయిలెట్స్ సమీపంలో ఉండేలా చూడాలని, అంధుల భద్రత దృష్టిలో ఉంచుకొని పాఠశాల నిర్మాణం జరగాలని, పాఠశాలల్లో అంధులకు విద్యతో పాటు కంప్యూటర్ స్కిల్స్ అందించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. పాఠశాలల్లో అంధ విద్యార్థులకు అవసరమైన లిపి పాఠ్యాంశ పుస్తకాలు అందుబాటులో పెట్టాలని, పాఠశాలల్లో



సెన్సరీ రూమ్, సెన్సరీ గార్డెన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ పైప్ లైన్ నుంచి అంధుల పాఠశాలకు త్రాగునీటికనెక్షన్ అందించాలని, పాఠశాలలో సంప్ నిర్మాణం చేపట్టాలని, మోటార్ ఏర్పాటు చేయాలని అన్నారు. అంధుల పాఠశాలకు విద్యుత్ సరఫరా పనులు పకడ్బందిగా ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా ఉండాలని అన్నారు. పాఠశాలల్లో వినియోగించే ఫర్నీచర్ అంధులకు ఉపయోగపడేలా ఏర్పాటు చేయాలని, పాఠశాలలో పూర్తి నాణ్యమైన వస్తువులు మాత్రమే వినియోగించాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో అంధులు నడిచేందుకు వీలుగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. మలక్ పేట లోని అంధుల పాఠశాలను, దేవనార్ పాఠశాలను అధికారులు సందర్శించి ఖమ్మం జిల్లాలో చిన్న స్థాయిలో అంధుల పాఠశాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, సి.ఎం.ఓ. ప్రవీణ్ , స్పెషల్ ఎడ్యుకేటర్ రాకేష్, పంచాయతీరాజ్ ఏఈ చిరంజీవి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మెగా రక్తదాన శిబిరం ఘన విజయం

### జిల్లావ్యాప్తంగా 500 మంది రక్తదానం

### రక్తదానం చేసినవారు ప్రాణదాతలుగా నిలుస్తారు

### బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు, బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత ప్రధాని నరేంద్ర మోదీ 75వ పుట్టినరోజు వేడుకలను పురస్కరించుకుని ఖమ్మం జిల్లాలో మెగా రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా జరిగిన రక్తదాన శిబిరాల్లో 500 మందికి పైగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. బుధవారం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ఈ రక్తదాన శిబిరానికి దాదాపు 225 మంది నుంచి వైద్య సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు,బీజేపీ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవరావులు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. రక్తదానం చేసిన వారంతా ప్రాణదాతలుగా నిలుస్తారని కొనియాడారు. ప్రమాదాలు, ప్రసవ సమయాల్లో రక్తం అవసరమైన వారికి దాతలు ఇచ్చిన రక్తం ప్రాణాలను కాపాడుతుందని ఆయన అన్నారు. ప్రధాని మోదీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా దేశవ్యాప్తంగా జరుగుతున్న 'సేవా సంకల్ప్ వాక్'లో భాగంగానే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశామని తెలిపారు. బీజేపీ కార్యకర్తలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తాన్ని ఇవ్వడం అభినందనీయమన్నారు. అంతేకాకుండా 1950 సెప్టెంబర్ 17న సాధారణ కుటుంబంలో పుట్టిన మోదీ, కష్టపడి ఎదిగి దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. ఎనిమిదేళ్ల వయసు నుంచే ఆర్ఎస్ఎస్‌లో చేరి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారని, అనంతరం బీజేపీలో అంచెలంచెలుగా ఎదిగి దేశానికి ప్రధాని అయ్యారని వివరించారు. ఈ శిబిరంలో ముందుగా నెల్లూరి కోటేశ్వరరావు రక్తదానం చేయగా, అటు తరువాత నాయకులు కార్యకర్తల నుంచి నోవా కేర్ బ్లడ్ సెంటర్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గంట్యాల విద్యాసాగర్, మందడపు సుబ్బారావు , దుద్దుకూరి వెంకటేశ్వర్లు , గోంగూర వెంకటేశ్వర్లు , శీలం పాపారావు, గుత్తా వెంకటేశ్వర్లు, నకరికంటి వీరభద్రం, సుదర్శన్ మిశ్రా, జ్వాలా నరసింహారావు, పమ్మి అనిత,అల్లిక అంజయ్య, మంద సరస్వతి, యార్లగడ్డ రాఘవరావు , దుద్దుకూరి కార్తీక్ , నల్లమస శ్రీనివాస్, వీరవెల్లి రాజేష్ , రజనీ రెడ్డి, శ్రీరామనేని మనీ, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, దార్ల మల్లీశ్వరి , గడిల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ గుప్తా, వంశీ వాకదాని రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






# బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

### విద్యార్థులతో మాట్లాడిన ఉప ముఖ్యమంత్రి

### డైట్ మెనూ పాటించాలి

### విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకూడదు

### తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



ఖమ్మం, వైరా, నేటి శుభోదయ ::: వైరా నియోజకవర్గం ముసలిమడుగు గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినులతో ముచ్చటించారు. అధ్యాపకులు బోధిస్తున్న పాఠ్యాంశాలు అర్థమవుతున్నాయా? మీరు బాగా చదువుతున్నారు? మౌలిక సదుపాయాలు ఎలా ఉన్నాయి? డైట్ చార్ట్ ప్రకారం ఆహారం అందిస్తున్నారా? అని బాలికలను ఉప ముఖ్యమంత్రి ప్రశ్నించారు. ఈ సందర్భంగా బాలికలు మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం నిర్ణయించిన డైట్ మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారని చెప్పారు. ప్రతిరోజు గుడ్డు, అదేవిధంగా చార్ట్ ప్రకారం చికెన్, మాంసాహార వంటలను అందిస్తున్నారని చెప్పారు. పాఠ్యాంశాలను అధ్యాపకులు చక్కగా బోధిస్తున్నారని స్టడీ అవర్స్ లో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేస్తూ చదువు చెబుతున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గురుకుల పాఠశాలలోని తరగతి గదులను, వంటశాలని తనిఖీ చేశారు. ప్రభుత్వం నిర్ణయించిన మేరకు విద్యార్థినులకు డైట్ మెనూతో పాటు బాలికలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటుగా వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ఇతర ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.







# బిజెపి ఆధ్వర్యంలో సుబ్లేడ్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం

### తెలంగాణ సాయుధ పోరాటయోధుడు తొలి తరం జర్నలిస్టు సోయబుల్లాఖాన్ విగ్రహానికి పూలమాలలు వేసి నా బిజెపి నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి.



తిరుమలాయపాలెం సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ): తిరుమలాయపాలెం సెప్టెంబర్ 17 తారీకు నుండి అక్టోబర్ రెండో తారీకు వరకు బిజెపి పార్టీ తలపెట్టిన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామం లో బుధవారం బిజెపి మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు త్యాగధనుడు నిర్భయ జర్నలిస్టు సోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాజీ జిల్లా అధ్యక్షులు భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి గల్లా సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75 వ జన్మదిన సందర్భంగా దేశవ్యాప్తంగా పది



రోజులపాటు జరపతల పెట్టిన తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా షోయబుల్లాఖాన్ సొంత గ్రామం లో తొలితరం పాత్రికేయుడు అయినందున ఈ విమోచన దినోత్సవ కార్యక్రమాలను ఇక్కడ నుంచే మొదలుపెట్టడం జరిగింది అని స్వయబుల్లాఖాన్ మొట్టమొదటిసారిగా ఇమ్రోజనే పత్రికా వ్యవస్థను స్థాపించి తెలంగాణ సాయుధ పోరాటాన్ని రజాకారుల దురగాతాన్ని తన కలం ద్వారా గళం ఇప్పి ప్రపంచానికి తెలియజేసిన తొలి తరం పాత్రికేయుడు అలాంటి పాత్రికేయులు గ్రామంలో నుండి ఈ విమోచన దినోత్సవ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం మాకు ఎంతో గర్వకారణం ఉందని కొండపల్లి లక్ష్మారెడ్డి అన్నారు నైజాం నవాబు పాలన మాకొద్దు అంటూ మొట్టమొదట గలమెత్తిన ఏకైక పత్రిక ధీరుడు స్వయబుల్లాఖాన్ రజాకారులకు వ్యతిరేకంగా తన ఇమ్రోస్ అనే పత్రిక ద్వారా వ్యతిరేక కథనాలు రాసినందుకు అత్యంత కిరాహితకంగా హైదరాబాద్ మహానగరంలో హింస పెట్టి చంపడం జరిగింది ఇలాంటి ఎంతోమంది నాయకులు తమ ప్రాణాలకు తెగించి తెలంగాణ వాదాన్ని వినిపించింది నారు కాబట్టే ఈరోజు తెలంగాణ ఇంత పటిష్టంగా హైదరాబాద్ మహానగరంతో దివ్య ప్రమాణంగా వెలుగొందుతున్నది అలాంటి త్యాగధనుల మూలంగా హైదరాబాద్ మహానగరానికి విమోచన కలిగింది దానిని దృష్టిలో పెట్టుకొని ఇప్పుడు విమోచన దినోత్సవ కార్యక్రమాలు సెప్టెంబర్ 17న ఆనాటి నుండి ఈనాటి వరకు జరుపుకోవడం జరుగుతుంది కొంతమంది మిడిమిడి జ్ఞానంతో సెప్టెంబర్ 17 అంటే ఏదో పార్టీలకు ఖచ్చితంగా జరుపుతున్నారు అనే ఆలోచనలో ఉన్నారు తప్ప నిజమైన భావన తెలుసుకోలేక తప్పుడు తప్పుడుగా మాట్లాడుతున్నారని శ్రీధర్ రెడ్డి గారు అన్నారు ఎందరో త్యాగధనుల ఫలితంతో ఏర్పడిన తెలంగాణ హైదరాబాద్ అది విలీనమైనది కాదని హైదరాబాద్ ప్రజలకు విమోచన కలిగింది కనుకనే దానిని తెలంగాణ విమోచన దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తక్కెలపల్లి నరేంద్రరావు జిల్లా ఉపాధ్యక్షులు గుండా శ్రీనివాస్ రెడ్డి వేణుగోపాల్ రెడ్డి పాలేరు అసెంబ్లీ కన్వీనర్ మేక సంతోష్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ జిల్లా యువమోర్చా అధ్యక్షులు అనంత ఉపేందర్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు పార్వతి సుధాకర్ కూసుమంచి మండల అధ్యక్షులు పుణ్యవతి జిల్లా నాయకులు ఎల్లారపు హత్య



నాయక్ అంకతి పాపారావు చంద్రశేఖర్ మల్లారెడ్డి మండే కృష్ణారావు మండల నాయకులు నల్లగట్టు శ్రీనివాస్ సందీప్ మహేష్ ఆంజనేయులు బిక్షం వీరభద్రం తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ

### ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు

### డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్.

### తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులు.

### ముస్లింలకు వ్యతిరేకంగా హిందువులు పోరాటం అని చెప్పడం సిగ్గు చేటు.

### మత పోరాటం కాదు దోపిడీ, పీడన వ్యతిరేకంగా జరిగిన పోరాటం.

### సాయుధ పోరాటంలో ఆర్ఎస్ఎస్ బీజేపీ పాత్ర ఎక్కడ?




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 17: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతంగా సాయుధ పోరాట వాస్తవాలు - వక్రీకరణ అంశంపై వెష్ణవి ఫంక్షన్ హాల్ లో సెమినార్ నిర్వహించడం జరిగింది. ఈ సెమినార్ కి ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టీ నాగరాజు, డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ విచ్చేసి మాట్లాడుతూ. తెలంగాణ రైతంగా సాయుధ పోరాటం భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ నుండి విముక్తి



కోసం, నైజాం నిరంకుశ ఆగడాలకు వ్యతిరేకంగా పోరాడింది. రజాకార్లు జాగిర్దారులు భూస్వాముల, దొరలదోపిడీ అరాచకాలను యెదిరిస్తు, బాంచన్ దొర నీ కాల్మొక్త అన్న బానిస వ్యవస్థ ఇక చెల్లదని సామాన్యులను సాయుదులుగా మార్చి నైజాం అరాచకాల పై తిరగబడి నైజామును గద్దె దించిన చారిత్రాత్మక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం.దానికి నాయకత్వం వహించింది,అనేక త్యాగాలు చేసింది, రక్తం ధార పోసింది నాటి సామాన్య ప్రజలూ, కమ్యూనిస్టులేనన్నది దాచిన దాగని సత్యం, ఇదేచరిత్రకు అసలైనసాక్ష్యం.. ఈ పోరాటంలో నాలుగువేల మంది కమ్యూనిస్టులు, ప్రజలూ ప్రాణ త్యాగాలు చేశారు. పదివేల మందికి పైగా కమ్యూనిస్టు కార్యకర్తలు ప్రజా పోరాట యోధులు మూడు నాలుగు సంవత్సరాలు కాలం నిర్బంధ శిబిరాలలో, జైల్లలో బంధించబడ్డారు.మూడు వేల గ్రామాల్లో గ్రామ స్వరాజ్య ఏర్పడ్డవి. పది లక్షల ఎకరాల భూమినీ భూస్వాములు, దొరలు, జాగీర్దార్లు, జమీందారుల నుండి స్వాధీనం చేసుకొని పేద రైతులకు పంచింది. భూమిపై హక్కు లేని సొంత ఆస్తి లేని వారిని ఆస్తిదారులుగా మార్చి దున్నేవాడికే భూమి భూ పంపకం వంటి, వ్యవసాయక విప్లవం లాంటి సమస్యలను ప్రధాన ఏ జెండాగా ముందుకు తెచ్చింది. వెట్టిచాకిరి రద్దు చేయబడింది. అట్లాంటి సాయుధ పోరాటంలో బిజెపి, ఆర్ఎస్ఎస్ స్థానమేక్కడ? సాయుధ పోరాటంలో జైలు నిర్బంధాలు,త్యాగాలు చేసింది ఎందరో చెప్పగలరా నిజాం పాలనలో ఫ్యూడల్ అరాచకాలకువ్యతిరేకంగా ప్రత్యక్షంగా నిలబడ్డ ఉదాహరణలు ఒక్కటైన చూపెట్టగలరా? వీరోచిత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని, ఆ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని పార్టీలు విమోచన, విలీనం,విద్రోహం అంటూ నేడు చరిత్రకు వక్రభాష్యాలు చెబుతున్నారు.సాయుధ పోరాటానికి మతం రంగు పులిమి గందర గోళం సృష్టిస్తున్న మతోన్మాద పార్టీ కుట్రలు కుతంత్రాలను నేటి యువతరం గుర్తించాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా బిజెపి గత కొంతకాలంగా ప్రతిష్ఠాత్మక తెలంగాణ సాయుధ పోరాటాన్ని వక్రీకరించడమే అసలు పనిగా పెట్టుకుంది.ముస్లింల నుండి విముక్తి కలిగినట్లుగా చిత్రీకరించేందుకు కుట్రలకు పాల్పడుతుంది. ఎందుకిలా జరుగుతోంది ఆర్ఎస్ఎస్ స్వాతంత్రోద్యమం లో విసుమంత భాగస్వామ్యం కూడా లేదన్నది యదార్థం. అంతేకాదు భారతదేశంలో జరిగిన అనేక ప్రజా ఉద్యమాల్లోనూ బిజెపి ఆర్ఎస్ఎస్ లు పాల్గొన్న పరిస్థితులు లేవు. తద్వారా ప్రజల చరిత్రను తిరగరాసి మతం రంగును పులిమి, చరిత్రను తమకు అనుకూలంగా మలుచుకునేందుకు తాపత్ర పడుతోంది. వారు వక్రీకరించిందే అసలైన చరిత్ర అంటూ నేటి తరాలను,ముఖ్యంగా యువతను నమ్మించేందుకు అనేక కుట్రలకు పాల్పడుతుంది.ఈ కుట్రలో భాగంగానే సెప్టెంబర్ 17 ను కూడా తమ రాజకీయ స్వభావాల కోసం వాడుకుంటుంది అనేది వాస్తవం. బిజెపి అనేక ఏళ్ల నుండి తెలంగాణ లో మతపరమైన భావోద్వేగాలు రెచ్చగొట్టి ఏదో విధంగా



రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రయత్నాలు సాగిస్తుంది. రజాకార్ సినిమా తో పాటు చరిత్రకు భాష్యాలు చెప్పడం,విభజన రాజకీయాలు వంటి అనేకా అంశాలు అందులో భాగమే.ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీ మతపరమైన వైశమ్యాలు,ఇతర అనేక అంశాలు రెచ్చ గొట్టడం ద్వారా ఏ విధంగా ఓట్లు, సీట్లు సాధించిందో తెలంగాణ సమాజానికి తెలిసిందే.ఈ విధంగా అడ్డదారుల్లో చైతన్యవంతమైన తెలంగాణ నేల మీద మతతత్వ, మతోన్మాద భావజాలాన్ని వెదజల్లి, వీరోచిత పోరాటాలు, త్యాగాలకు ప్రసిద్ధిగాంచిన తెలంగాణ గడ్డను కలుషితం చేస్తూ, మతతత్వ, మతవాద రాజకీయాలకు అడ్డాగా మార్చేందుకు ఆరాటపడుతున్న బిజెపి ఆర్ఎస్ఎస్ నైజాన్ని తెలంగాణ ప్రజలందరూ గమనించాలి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయికాడి. శంకర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పంది జగన్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బి. సామెల్, పి ఎన్ ఎం జిల్లా కార్యదర్శి గడ్డం గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు, బి.వంశీ, ఇ. తరంగ్ నాయకులు జంగయ్య, అజయ్, చరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం సంబరాలు

### త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి

### ఉత్సాహభరితంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 17(నేటి శుభోదయ): నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రజా పాలన దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి.ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఆయన,జిల్లా ప్రగతి నివేదికను వివరిస్తూ ప్రజనుద్దేశించి ప్రసంగించారు.వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు, సాధించిన ప్రగతిని వివరించారు. ప్రజాపాలన దినోత్సవం వేడుక సందర్భంగా చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను అలరింపజేశాయి.సిద్ధార్థ కళాక్షేత్ర,నవీపేట,కంజర సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల బాలికలు,బోర్గాం (పి) ఉన్నత పాఠశాల,డిచ్పల్లి మానవతా సదన్ చిన్నారులు చూడ చక్కని నృత్యాలు ప్రదర్శించి



ఆహుతుల మన్ననలు చూరగొన్నారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి,ఆర్.భూపతి రెడ్డి,రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్,నూడా చైర్మన్ కేశ వేణు,కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి,పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్, డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్,నగర పాలకసంస్థ కమిషనర్ దిలీప్ కుమార్,అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ కాగా,ప్రజా పాలన దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి హోదాలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,డిప్యూటీ సీఈఓ సాయన్న, సిబ్బంది పాల్గొన్నారు.








# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

## తలకొండపల్లి మండల కాంగ్రెస్ నాయకులు



నేటిశుభోదయ/తలకొండపల్లి : రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన వాన రాశి ఎల్లమ్మ (55)అకస్మాత్తుగా మంగళవారం సాయంత్రం మృతి చెందడం జరిగింది. విషయం స్థానిక నాయకులతో తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి,మృతురాలు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ స్థానిక నాయకులు ద్వారా 3000 మూడు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు.సీనియర్ కాంగ్రెస్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ ఎండి కాసు శ్రీనివాస్ రెడ్డి ఎల్లమ్మ కుటుంబ సభ్యులకు, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 4000 నాలుగువేల రూపాయలు స్థానిక నాయకుల మృతురాలి కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ అజీజ్ తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్,వానరాశి వెంకటేష్,నాయకులు చీపురి లింగం యాదవ్, చింతకాయల లక్ష్మి న్ లకుమల్ల అజయ్,మిడత రమేష్, కవటం శ్రీను,యాస వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞం మహోత్సవం ....



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 17(నేటి శుభోదయ): భగవాన్ శ్రీ విరాట్ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం ఐడిఓసి కార్యాలయం నందు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ



శాఖ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ హాజరై,భగవాన్ శ్రీ విశ్వకర్మ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పి.నర్సయ్య,సహాయ వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గంగాధర్,విశ్వకర్మ కులాల అధ్యక్ష,కార్యదర్శులు,ప్రతినిధులు,వివిధ కుల సంఘాల నాయకులు,జిల్లా అధికారులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరా మహిళా శక్తి పాట ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ): రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇస్తున్న ప్రాధాన్యత,మహిళా శక్తి పథకం పై డి ఆర్ డి ఎ కల్చరల్ కో ఆర్డినేటర్ ఆష్ట గంగాధర్ రచించిన పాటను బుధవారం ప్రజా పాలన కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో బోధన్ నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి,భూపతి రెడ్డి,జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణ రెడ్డి,సీపీ సాయి చైతన్య,పిడి డి ఆర్ డి ఎ సాయి గౌడ్,రాష్ట్ర ఉర్దూ అకాడమి చైర్మన్ తాహెర్ బిన్ హందాన్,గడుగు గంగాధర్ నూడా చైర్మన్ కేశవేణు,మానాల మోహన్ రెడ్డి,రాజిరెడ్డి,కవితారెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల మెగా హెల్త్ క్యాంప్ కు అపూర్వ స్పందన..




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ): నిజామాబాద్ ప్రెస్ క్లబ్ ఆద్వర్యంలో వెల్ నెస్ హాస్పిటల్ సౌజన్యంతో జర్నలిస్టుల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరానికి విశేష స్పందన లభించింది.ప్రెస్ క్లబ్ హాల్ లో జరిగిన క్యాంప్ లో వెల్ నెస్ హాస్పిటల్ వైద్య బృందం జర్నలిస్టులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు.గుండె వైద్య నిపుణులు డాక్టర్ సాయిరాం,యూరాలజీ వైద్యులు డాక్టర్ ప్రశాంత్ రెడ్డి,న్యూరో సర్జన్ డాక్టర్ కిరణ్,జనరల్ మెడిసిన్ వైద్యులు డాక్టర్ స్పందన ఆధ్వర్యంలో వైద్యం అందించారు.బీపీ,షుగర్,ఈసీజీ,2డీ ఈకో పరీక్షలు నిర్వహించారు.హెల్త్ క్యాంప్ కు సుమారు 150 మంది జర్నలిస్టులు,జర్నలిస్టుల కుటుంబాలు హాజరయ్యారు.పలువురు కుటుంబ సభ్యులకు కలిసి వచ్చి వైద్య పరీక్షలు చేయించు కున్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, భైర శేఖర్,ఆర్గనైజేషన్ సెక్రెటరీ మంద మోహన్,సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



వెల్నెస్ ఆస్పత్రి డాక్టర్లు ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సాయిరాం కార్డియాలజీ డిపార్ట్మెంట్,ప్రశాంత్ రెడ్డి యూరాలజీ డిపార్ట్మెంట్, డాక్టర్ కిరణ్ కుమార్ న్యూరాలజీ డిపార్ట్మెంట్,డాక్టర్ స్పందన,వెల్నెస్ హాస్పిటల్ వైస్ ప్రెసిడెంట్ బోడు అశోక్ కుమార్,వినోద్ కుమార్ – అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆపరేషన్స్,వెల్నెస్ హాస్పిటల్ సిబ్బంది మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా.. మహేశ్వరంలో 75 మంది యువకులు రక్తదానం

## మహేశ్వరం మండల్ అధ్యక్షులు యాదేశ్ ఆద్వర్యంలో.. రక్తదాన శిబిరాలు ఏర్పాటు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండల కేంద్రంలో.. మహేశ్వరం మండల అధ్యక్షులు యాదేశ్ మాట్లాడుతూ...భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకొని మహేశ్వరం మండలం లో మహా రక్త దాన శిబిరాన్ని బీజేపీ మండల అధ్యక్షులు యదేశ్ , యువమోర్చ మండల అధ్యక్షులు శ్రవణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకోవడం జరిగింది.. విశ్వ వేదికపై భారత గౌరవాన్ని నూతన శిఖరాలకు చేర్చిన నేత ప్రతి భారతీయుని గుండెల్లో ఆశ, విశ్వాసం నింపిన నాయకుడు, మన ప్రధాని నరేంద్ర మోదీ , జన్మదిన సందర్భంగా అతి ఘనంగా రక్త దాన శిబిరాన్ని అతి ఘనంగా నిర్వహించడం జరిగింది.75 వ జయంతి ని పురస్కరించుకొని 75 మంది యువకులు రక్తదానం ఇవ్వడం జరిగింది.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ , రంగారెడ్డి జిల్లా ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం అసెంబ్లీ ఇంచార్జ్ అందెలా శ్రీరాములు ,సేవా పక్వడా జిల్లా కన్వీనర్ కాసుల అంతయ్య గౌడ్ , కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు పాపయ్య గౌడ్ , మహేశ్వరం మండల సేవా పక్వడా కన్వీనర్ మాధవ చారి , సహ కన్వీనర్ యాదయ్య గౌడ్ , కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్ , దళిత మోర్చా రాష్ట్ర నాయకులు ముత్యం ,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్ , గిరిజన మోర్చా రాష్ట్ర నాయకులు దేశ్య నాయక్ , బీజేపీ సీనియర్ నాయకులు అశోక్ శ్రీధర్ రెడ్డి , హన్మంత నాయక్ , నాగరాజు ,మాజీ సర్పంచ్ లు రఘుపతి , శంకర్, శ్రీనివాస్ , ఎంపీటీసీ కృష్ణ నాయక్ , యువమోర్చా నాయకులు రఘు గౌడ్ , ప్రకాష్ మాధవ్, ఉపేందర్, చింటూ మరియు బూత్ అధ్యక్షులు బీజేపీ నాయకులు పాల్గొనడం జరిగింది..

# గ్రామ అభివృద్ధికి పాటుపడండి

## మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): గ్రామాలలో సేవలు అందించేందుకు నియమితులైన గ్రామ పాలనాధికారులు గ్రామాల అభివృద్ధికి పాటుపడాలని మండల మాజీ జడ్పీటీసీ శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి అన్నారు. బుధవారం నూతనంగా నియమితులైన గ్రామ పరిపాలన అధికారులను మండల కేంద్రంలో వారిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో అంకితభావంతో పనిచేస్తుందని అధికారులు నియమించినట్లు ఆమె పేర్కొన్నారు. గ్రామాలలో ఉన్న సమస్యలను గుర్తించి ప్రజలకు సేవలు అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ అజబల్, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పశువుల్లో పాలఉత్పత్తి పెంచడమే లక్ష్యంగా వైద్యశిబిరం

## జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శ్రీనివాసరావు



గోకవరం నేటి శుభోదయ:::: జాతీయ గోకుల్ మిషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని అచ్యుతాపురం గ్రామంలో పశువులకు ఉచిత గర్భకోశవ్యాధుల నిర్ధారణ,చికిత్సా శిబిరాన్ని నిర్వహించారు.జగ్గంపేట ఏఎంసీ ఛైర్మన్ అడపా భరత్ కుమార్ , గోకవరం సొసైటీ ఛైర్మన్ గాజింగం సత్తిబాబు, టిడిపి మండల కన్వీనర్ పిల్లా చంటిబాబుఈ శిబిరాన్ని ప్రారంభించారు.జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి శిబిరాన్ని సందర్శించి రైతులకు పాడి అభివృద్ధికి పలు సూచనలు చేశారు.అనంతరం విలేకరులతో మాట్లాడారు.పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స అందించి వాటిలో పునరుత్పత్తి సామర్థ్యం పెంచి తద్వారా పాల ఉత్పత్తి పెంచడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.తమ



సిబ్బంది గ్రామంలోని 65 గేదెలు,17 ఆవులకు గర్భకోశపరీక్షలు చేసి 20 వేల రూపాయలు విలువైన మందులు అందజేశామని అన్నారు .జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా గత 15వ తేదీ నుండి అక్టోబరు 14వరకు తమ సిబ్బంది ప్రతి గ్రామంలో ప్రతి రైతు ఇంటికి వెళ్ళి పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసి వాటిని సంరక్షించడం జరుగుతుందని శ్రీనివాసరావు తెలిపారు.అచ్యుతాపురం గ్రామంలో 392 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసినట్లు ఆయన తెలిపారు. స్థానిక నాయకులు డిప్యూటీ డైరెక్టర్ ఎం వెంకటేశ్వరరావు,ఏడీ ప్రభావతి గోకవరం, కోరుకొండ, సీతానగరం మండలాలకు చెందిన పశువైద్యులు డాక్టర్ జి లోకేష్, డాక్టర్ ప్రసన్న, డాక్టర్ అన్నపూర్ణ నాయుడు, డాక్టర్ వనిత, డాక్టర్ సుప్రియ ,వీఏఎస్ లు , అచ్చుతాపురం గ్రామ సర్పంచ్ ఉన్నారు కదా భక్తుల వెంకట రామకృష్ణ, కొత్తపల్లి సత్యనారాయణ,ఎస్ బాబు, పిట్ట అరుణ్, కోలా ఏసుబాబు,ఆకుల కాశి,రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రజా పాలన దినోత్సవం

## జాతీయ జెండా ఆవిష్కరించిన పంచాయతీ కార్యదర్శి విక్రం రెడ్డి

## ప్రజా ప్రభుత్వంలో ప్రజల సమస్యలు పరిష్కారం...

## ఎత్ బార్ పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేకగూడెం బిక్షపతి

## తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన దినోత్సవం ఘనంగా



చేవేళ్ల నేటి శుభోదయ ప్రతి నిది సెప్టెంబర్ 16: బుధవారం నాడు మొయినాబాద్ మున్సిపాలిటీ అదేవిధంగా మండల పరిధిలో గల ఎత్ బార్ పల్లి గ్రామంలో పంచాయతీ కార్యదర్శి విక్రమ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ప్రజా పాలన దినోత్సవం జరుపుకున్నారు ఈ సందర్భంగా జెండా ఆవిష్కరణ నిర్వహించారు అనంతరం గ్రామస్తులతో ప్రతిజ్ఞ చేయించారు ఎత్ బార్ పల్లి గ్రామ మాజీ ఉపసర్పంచ్ మేకగూడెం బిక్షపతి, ఎత్ బార్ పల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి విక్రం రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వంలో ప్రజల కోసం ఏర్పడ్డ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం ప్రజలందరికీ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా హామీలు నెరవేరుతాయి అని ఎవ్వరు కూడా అధైర్య పడవద్దని అన్నారు ఎంతోమంది అమరవీరుల త్యాగ ఫలితమే ఈరోజు మనం జీవిస్తున్నామని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాలుపంచుకోవడం సంతోషకరమని అన్నారు ఈ కార్యక్రమంలో పల్లె సత్య నారాయణ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు,కుమ్మరి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలని రాజు, మాలని దాసు,ఎత్ బార్ పల్లి గ్రామ అలిండియా అంబేద్కర్ యువజన సంఘము అధ్యక్షులు ,మహేష్,కిరణ్ కుమార్, సురేష్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

# మహేశ్వరం మండల కేంద్రంలో. వ్యవసాయ కార్యాలయం వద్ద ప్రజా పాలన దినోత్సవ వేడుకలు

## మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, వైస్ చైర్మన్ చాకలి యాదయ్య



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్ వైస్ చైర్మన్ యాదయ్య తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ యాదయ్య వెంకటరెడ్డి పాండురంగారెడ్డి ప్రశాంత్ కుమార్ విష్ణువర్ధన్ రెడ్డి సురేందర్ యుగేందర్ గౌడ్ పుష్ప దర్శన్ జావిద్ బిక్షపతి ఏఎంసీ సెక్రటరీ సుజాత ఏడిఏ సుధారాణి ఎం ఏ ఓ నాగమణి తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎన్ డి సి సి బ్యాంకు వైస్ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి ని పరామర్శించిన నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 17(నేటి శుభోదయ): ఎన్ డి సీ సీ బ్యాంకు వైస్ చైర్మన్ నల్ల చంద్రశేఖర్ రెడ్డి మాతృ మూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.మోపాల్ మండలం బోర్గం పి గ్రామంలోని చంద్రశేఖర్ రెడ్డి నివాసనికి వెళ్లి నిజామాబాదు రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పరామర్శించటం జరిగింది.వారి కుటుంబనికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యే వెంట ఎ ఏం సి చైర్మన్ ముప్పా గంగారెడ్డి,ఫిషరీ చైర్మన్ శ్రీనివాస్,పీసీసీ డెలికెట్ శేఖర్ గౌడ్,బాడ్సి సొసైటీ చైర్మన్ మోహన్ రెడ్డి,మునిపల్లి సాయరెడ్డి,మోపాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిరెడ్డి,అశోక్, తదితరులు వున్నారు.

# గుమ్మడవెల్లి గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూర్ మండల కేంద్రంలోని గుమ్మడవెల్లి గ్రామంలో సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినం సందర్భంగా గుమ్మడవెల్లి గ్రామంలో బూత్ అధ్యక్షులు తాళ్లవిష్ణు గౌడ్ నాగటి రాజు గ్రామ శాఖ అధ్యక్షులు ఏకుల మల్లేష్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది తెలంగాణ రజాకార్ల ఆగడాలకు సర్దార్ వల్లభాయ్ పటేల్ వారు అఘాట్యాలను ఎండగడుతూ భారతదేశ హైదరాబాద్ సంస్థలని సెప్టెంబర్ 17 విమోచన దినంగా ప్రకటించడం జరిగింది. కొంతమంది ఓటు రాజకీయాల కోసం వాళ్ళ ప్రభుత్వాలు ఏర్పడ్డాక ఒక మాట ఏర్పడక ముందుకు ఒక మాట మాట్లాడుతూ తొత్తులుగా మారడం జరిగింది కాబట్టి అదే విధంగా కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గత ఐదు సంవత్సరాల నుండి విమోచన దినంగా ప్రకటించాలని సూచించడం జరిగింది దానికి అనుగుణంగా గ్రామ పెద్దలు బిజెపి సీనియర్ నాయకులు సొసైటీ డైరెక్టర్ గౌర వెంకటేష్ మాజీ అధ్యక్షులు అజిలాపురం వెంకటేష్ గౌడ్ మాజీ సర్పంచ్ ప్రభాకర్ కొత్త నరసింహ ఏ కుల లింగం ఉండేల మహేందర్ ఉండేలా యాదగిరి గ్రామ పెద్దలు కార్యక్రమాన్ని పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# ప్రజాసేవే పరమావధిగా!...

## ప్రజలకు నిత్యసేవకులుగా!...

## రాష్ట్ర క్యాబినెట్ మంత్రుగా కందుల దుర్గేష్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు!....

## జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ!...



వి.ఆర్.పురం,సెప్టెంబర్17(నేటి శుభోదయ ప్రతినిధి): ప్రజాసేవే పరమావదిగా, నిజాయితీగల నాయకుడిగా తనదైన ముద్రవేసి,జిల్లాలో తనకంటూ ప్రత్యేక శైలీతో జన సైనికులని ఉత్సాహాపరుస్తూ, తన పట్టుదల, నిరంతరం కృషి, ప్రజలతో మమేకమై జనసేన పార్టీలో చురుకైన పాత్ర పోషించి ప్రజల మన్ననలు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మన్ననలు పొంది రాష్ట్ర క్యాబినెట్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి,మచ్చలేని సేవకుడిగా నేడు పుట్టినరోజు జరుపుకుంటున్న మన నిత్య సేవకులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ కి పుట్టినరోజు సందర్భంగా వి.ఆర్. పురంలో వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.కేక్ కట్, స్వీట్లుపంచి శుభాకాంక్షలు తెలిపామని జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయికృష్ణ తెలియజేశారు.ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రంప చోడవరం నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కుర్ల రాజశేఖర్ రెడ్డి, పాపోలు శ్రీనివాస్





(పి.ఆర్.పి) ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర క్యాబినెట్ మంత్రి కందుల దుర్గేష్ , ఎవ్వరికీ ఏ సహాయంకోసం వెళ్లినా!సహాయ సహకారాలు అందించే గొప్పవ్యక్తి అని వారన్నారు.మచ్చలేని నాయకులుగా పదిమందికి ఉపకారిగా పనిచేస్తున్నారని వారు చెప్పారు.జనసేన పార్టీలో జిల్లా అధ్యక్ష స్థాయి నుండి రాష్ట్ర మంత్రిగా ఉన్నారని వారు వివరించారు.ఆయన నిబద్ధత ఈ రాష్ట్ర స్థాయి నాయకులుగా!రాష్ట్ర స్థాయి మంత్రిగా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నారని,వారు స్పష్టంచేశారు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కూనవరం సర్పంచ్ మల్లంపల్లి హేమంత్ గాంధీ, మండల అధ్యక్షులు దాసరి నరేంద్ర కుమార్, మారేడుమిల్లి మండల అధ్యక్షులు మళ్లా దుర్గాప్రసాద్, ఎటపాక మండల అధ్యక్షులు మారాసు గంగాధర్, చింతూరు మండల ఉపాధ్యక్షురాలు తీగల కవిత, నాయకులు బాగుల అంజనరావు,తీగల రవి,ముంజపు సాయిరాం,బుడుగుల,వీరభద్రం, కారం దుర్గారావు,పండా కృష్ణమూర్తి, ముంజపు శ్రీరామ్, మాచర్ల వేణు,పెదపెట్ల పవన్ కళ్యాణ్,మాదిరెడ్డి శ్రీనివాస్,పోతునూరి శ్రీరామ్, పునుగుపాటి,పవన్,మాదిరెడ్డి భూషణం, పసుపులేటి వీరబాబు, యడ్ల చిన్న, గవ్వల దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార వేదిక సర్వసభ్య సమావేశం!...



## ఎం.పి.డి.వో! ఇమ్మనియల్....!

వి.ఆర్.పురం, సెప్టెంబర్17(నేటి శుభోదయ ప్రతినిధి): సమస్యల పరిష్కార వేదిక సర్వసభ్య సమావేశ వేధికని ఎం.పి.పి.కారం లక్ష్మీ, జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,స్పష్టం చేశారు. బుధవారం ఎం.పి.డి.వో, సమావేశ మందిరంలో ఎం.పి.డి.వో,ఇమానియల్ పర్యవేక్షణ లో,ఎం.పి.పి.కారం లక్ష్మీ, అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.ఈసందర్భంగా కొన్ని ఆశక్తికర విశేషాలు సమావేశం లో జరిగాయి.హౌసింగ్ జె.ఈ, శివ కుమార్,ని జీడిగుప్ప ఎం.పి.టి.సి, కొన్ని ప్రశ్నలు లేవనెత్తారు.మండలంలో హౌసింగ్ ఇల్లు నిర్మాణాల్లో అవకతవకలు జరుగుతున్నాయని మాదృష్టికి వచ్చాయని నిలదీశారు. హౌసింగ్ ఇంటి నిర్మాణాల్లో ఇంటి యజమానుల పని చేయిస్తూ వారి శ్రమను దోసుకుంటున్నారని ఆరోపించారు. కనీసం కూలి కూడా ఇవ్వకుండా వారి శ్రమను





దోసుకోవడం పై అధికారులు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. సంత్సరాలు! సంత్సరాలు!గడిచినా నిర్మాణాలు పూర్తి చేయకుండా ఏం? చేస్తున్నారని!ఆయన నిలదీశారు.అధికారులు కాంట్రాక్టర్లు కలిసి నాసిరకం నిర్మాణంచేస్తూ కమీషన్ల కోసం గిరిజన ఏజెన్సీ ప్రాంతంలో ఇష్టానుసారంగా వ్యవరిస్తున్నారని ఆరోపించారు. ఇక నుంచి పద్ధతి మార్చుకోని విధులు నిర్వహించాలని లేకుంటే జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేస్తామని తెలిపారు. పోలవరం ముంపు ప్రాంతాల్లో యూరియా ఇవ్వకుండా ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తుందని శ్రీరామగిరి సర్పంచ్ పులి సంతోష్ కుమార్,ఆరోపణలు చేశారు. ఉన్నంత వరకు ఇస్తూనే ఉన్నామని అధికారులు చెబుతున్నారు. వెలుగు సంబంధించి ఏ.పి.ఏం, స్వామి మాట్లాడుతూ నేను కొత్తగా వచ్చానని,గోదావరి ముంపు గ్రామాల్లో సేవాలందించానని చెప్పారు.గ్రామాల్లో బ్యాంక్ లోన్స్ గ్రూప్ సంఘాలు తదితర అంశాలపై వివరించారు.35 గ్రామాల్లో వి.ఓ,లు,!ఎస్.హెచ్ 589 గ్రూపులు,5893 మంది సభ్యులు ఉన్నారని అన్నీ



సంఘాలు ఎక్టీవ్గా పనిచేస్తున్నామని,రెగ్యులర్ గా యాక్టివిటీ చేస్తున్నామన్నారు.విద్యుత్ సమస్యపై! ఎ.ఈ వివరణ ఇచ్చారు. రైతులకు ఎరువులు సప్లై సరిగా లేదని ఈవిషయంపై స్పష్టత ఇవ్వాలని,చిన్నమట్టపల్లి ఎం.పి.టి.సి,పూనెం ప్రదీప్ కుమార్,డిమాండ్ చేశారు. అన్నవరం వాగుపై చప్ట్ లేక ప్రజలకు ఇబ్బందిగా మారిందని యుద్ధప్రాతిపదికన డైవర్షన్ చప్ట ఏర్పాటుకు అధికారులు సహకరించాలని ప్రజాప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. రైతుల ఇబ్బందులు దృష్టిలో వీలైనంత త్వరగా యూరియా ఇచ్చి ఆదుకోవాలని కోరారు.జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో వచ్చిన ప్రతీ సమస్య పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.ప్రభుత్వం అన్నీ విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన చెప్పారు.ఈసర్వసభ్య సమావేశంలోప్రజాప్రతినిధులు,సర్పంచ్ లు,ఎం.పి.టి.సి,లు, అధికారులు అన్నీశాఖల అధికారులు తదితరులు హాజరయ్యారు.

# జిల్లా కలెక్టర్ ని కలిసి చాలువా తో సత్కరించిన దళిత బహుజన సంఘాలు



మాచర్ల ఆర్సి ఇంచార్జ్ సెప్టెంబర్ 17:( నేటి శుభోదయ): పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం మాచర్ల పట్టణంలో జరిగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనలో భాగంగా ఈనెల 20 తారీఖున మూడో శనివారం జరిగే స్వచ్ఛభార త్ మరియు పలు అభివృద్ధి పనులు కార్యక్రమాలకు సంబంధించి వివిధ శాఖ అధికారులతో పనుల ఏర్పాట్లను పర్యవేక్షించడానికి బుధవారం మాచర్ల పట్టణానికి వచ్చిన పల్నాడు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ కృతిక శుక్లను దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు మాచర్ల పట్టణంలోని కెసిపి గెస్ట్ హౌస్ నందు మర్యాదపూర్వకంగా కలిసి శాలవాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో సెప్టెంబర్ 20వ తారీకు జరిగే స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నటువంటి ఆంధ్రప్రదేశ్ముఖ్యమంత్రినారా చంద్రబాబునాయుడు



తో కలిసి మాట్లాడేందుకు వేదిక పైకి దళిత ప్రజా సంఘాల నాయకులను ఆహ్వానించాలని ఎన్డీఏ ప్రభుత్వం దళితులకు అందిస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి పై మాట్లాడటానికి అవకాశం కల్పించాలని కలెక్టర్ ను కోరారు. కలెక్టర్ కృతిక శుక్లాకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపకులు రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ దళిత బహుజన భీమ్సేన రాష్ట్ర అధ్యక్షులు పేరుపోగు జార్జి పల్నాడు జిల్లా మాజీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు పట్టపు మరియదాసు దళిత మహిళ కడియం శారమ్మ టిడిపి ఎస్టి నాయకులు రమావత్ హరినాయక్, రమావత్ పంక్తి నాయక్ తదితరులు ఉన్నారు.

## ఘనంగాప్రధాని మోడీ 75వ జన్మదిన వేడుకలు



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 17 నేటి శుభోదయ: మాచర్ల పట్టణంలో భారత ప్రధానమంత్రి, విశ్వ నాయకుడు, భరతమాత ముద్దుబిడ్డ నరేంద్ర మోడీ గారి 75వ జన్మదినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలను పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో స్థానిక పార్క్ సెంటర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి, స్వీట్స్, పులిహోర పంపిణీ చేయడం జరిగింది. సేవా పక్వాడ్ కార్యక్రమ ఇన్చార్జి జాన్ బాబు, కన్వీనర్ బొగ్గవరపు మస్తాన్ రావు, నియోజకవర్గ నాయకులు పోకురి కాశీపతి తదితరులు మాట్లాడుతూ, గుజరాత్ ముఖ్యమంత్రిగా 14 సంవత్సరాలు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన మోడీ గారు, భారత ప్రధానిగా దేశాన్ని ఆర్థికంగా 11వ స్థానం నుంచి 4వ స్థానానికి తీసుకువచ్చారని పేర్కొన్నారు. 370 ఆర్టికల్ రద్దు, అయోధ్యలో రామమందిర నిర్మాణం, 80 కోట్ల మందికి ఉచిత బియ్యం పంపిణీ, జాతీయ రహదారుల నిర్మాణం, రైల్వే విద్యుదీకరణ, వందే భారత్ రైళ్లు, ఇస్రోకు భారీ నిధులు, ప్రతి పౌరుడికి బ్యాంకు ఖాతాలు వంటి కీలక సంస్కరణలను అమలు చేసిన మోడీ గారి నాయకత్వం ప్రశంసనీయం అని చెప్పారు. అలాగే చట్టసభల్లో మహిళలకు 33% రిజర్వేషన్, ముస్లిం మహిళలకు ఉపశమనం కలిగించిన త్రిపుల్ తలాక్ రద్దు వంటి చారిత్రక నిర్ణయాలు ఆయన పాలనలోనే జరిగాయని వారు గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఆలేటి సజ్జనయులు, విజయ్, ప్రధాన కార్యదర్శి ఏచూరి సురేష్, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి ఈశ్వరయ్య, మారం వంశీకృష్ణ, ఇందిరా కార్యదర్శులు ప్రసన్న, అన్నవరపు ఏడుకొండలు మరియు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అనంతరం వాజ్పేయి కాలనీ ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా స్కూల్‌ను శుభ్రపరచి, విద్యార్థులకు బిస్కెట్లు పంపిణీ చేశారు.

## రాష్ట్రస్థాయి ఫోటోఎక్స్ పోకు రావాలని కేఎల్ఆర్ కు ఆహ్వానం

**మామిడిపల్లి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ కమిటీతో భేటీ**

**బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా చూడాలి: లక్ష్మారెడ్డి**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుక్కుగూడ లో కేఎల్ఆర్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియా గ్రాఫర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరగనున్న హైదరాబాద్ ఫోటోట్రేడ్ ఎక్స్ పోకు ముఖ్య అతిథిగా రావాలని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించారు. తుక్కుగూడ కార్యాలయంలో... హైదరాబాద్ ఫోటో ఎక్స్ పో రాష్ట్ర సదస్సు పోస్టర్ ను కేఎల్ఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఫోటో, వీడియా గ్రాఫర్స్ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని అన్నారు. ఈనెల 19,20,21 తేదీల్లో నార్సింగి ఓం కన్వెన్షన్ జరిగే వర్క్ షాపులో ఫోటోగ్రఫిలో వచ్చే ఆధునాతన మార్పులను వివరిస్తామని అసోసియేషన్ సభ్యులు తెలిపారు. అంతకు ముందు... బడంగ్ పేట కార్పొరేషన్ మామిడిపల్లి గ్రామంలో ఈనెల 22 నుంచి 27వరకు జరిగే శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాలకు రావాలని ఆలయ కమిటీ సభ్యులు లక్ష్మారెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వేదపండితులు కిచ్చెన్నగారికి ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన దినోత్సవ వేడుకలు

**పోలీస్ కమిషనర్ వెల్లడి**





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరించిన నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పీ.ఎస్ఎ., జండా ఎగురవేయడం జరిగింది.అనంతరం పోలీస్ లైన్ ప్రభుత్వ స్కూల్ విద్యార్థులకు స్వీట్ ప్యాకెట్స్,నోట్ బుక్స్ లు,పెన్ లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి(అడ్మిన్ )బస్వారెడ్డి,అదనపు డి.సి.పి(ఏ ఆర్) రాంచంధర్ రావ్,సైబర్ క్రైమ్ ఏ.సి.పి.వై.వెంకటేశ్వర్లు,సి.సి.ఎస్,ఎ.సి.పి.నాగేంద్ర చారి,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం,సి.ఐ లు,ఆర్.ఐ లు,ఎస్.ఐ లు జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది,ఐటి కోర్,సెంట్రల్ కాంప్లె సెల్,స్పెషల్ బ్రాంచ్,సిసిఆర్బి సైబర్ క్రైమ్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రంగరెడ్డి జిల్లాలో స్వచ్ఛతా హి సేవ-2025 ప్రారంభం

**స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా స్వచ్ఛతా హి సేవ-2025 కార్యక్రమం.**

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 17: బుధవారం ప్రారంభించడం .ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,స్వచ్ఛతతో పల్లెలు మెరవాలని, అన్నీ కార్యక్రమాలు పకడ్బందీగా జరగాలని తెలిపారు. స్వచ్ఛోత్సవ్ ఇతివృత్తంతో కార్యక్రమాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు, 15 రోజుల పాటు జిల్లాలోని అన్నీ మండలాలు, అన్నీ గ్రామాలలో జరపాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజలను



పెద్ద ఎత్తున భాగస్వాములను చేయడం అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఈ 15 రోజుల్లో అన్నీ గ్రామాలలో నిర్వహించాల్సి ఉంటుందని, అందులో ముఖ్యంగా చెత్త పేరుకుపోయిన ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచడం, అన్ని ప్రభుత్వ కార్యాలయాలు మరియు విద్యా సంస్థలు మరియు ఇతర ప్రాంతాలను శుభ్రపరచడం, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం, పారిశుద్ధ్య కార్మికులకు కిట్ లను అందజేసి , సఫాయి మిత్ర సూరక్షా శిబిర్ కార్యక్రమం, శ్రమదాన కార్యక్రమాలు, చెత్త నుంచి కళాకృతులు తయారు చేయడం, ప్లాస్టిక్ నిర్మూలన కార్యక్రమాలు మరియు పాఠశాలలు, గ్రామాలలో స్వచ్ఛతా ర్యాలీలు, స్వచ్ఛతా ప్రతిజ్ఞలు, విద్యార్థులు, మహిళా సంఘాలతో కలిసి అన్ని శాఖలు సమ న్వయంతో చేపట్టాలని ఆదేశించారు.పాఠశాల విధ్యార్థులకు వ్యాసరచన , స్వచ్ఛత పై చిత్రలేఖన పోటీలు , ఇట్టి కార్యక్రమాన్ని అన్ని గ్రామ పంచాయతీలలో యువత, స్వయం సహాయక సంఘాలు, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో చేపట్టాలని, మండల స్థాయిలో మండల అభివృద్ధి అధికారులు మరియు మండల పంచాయతీ అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో కె.శ్రీనివాస్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలుశ్రీలత డి.ఆర్.డి.ఓ, సిహెచ్. కృష్ణారెడ్డి, సిఇఓ జడ్.పి,సురేష్ మోహన్-డి.పి.ఓ, యన్.సుభాషిణి అడిషనల్.డి.ఆర్.డి.ఓ, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలు!...

**కేక్ కట్ చేసిశుభాకాంక్షలు తెలిపిన నాయకులు!...**

**జడ్పీ.టి.సి.వాళ్ళ రంగారెడ్డి!...**

**సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు!...**

**మాజీ జడ్పీ.టి.సి, ముత్యాల రామారావు!...**

**బి.జె.పి,పార్టీ సీనియర్ నాయకులు కడుపు రాజు!...**



వి.ఆర్.పురం,సెప్టెంబర్17(నేటి శుభోదయ ప్రతినిధి)దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, పుట్టినరోజు వేడుకలు, బి.జె.పి.పార్టీ, సీనియర్ నాయకులు కడుపు రాజు,వరరామచంద్రాపురంలోని స్వగృహంలో ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్పీ.టి.సి,ముత్యాల రామారావు, తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు బొర్రా నరసింహారావు, మాట్లాడుతూ!భారత దేశ ప్రతిష్టను,ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, ప్రపంచ దేశాల్లో పెంచారని గుర్తు చేశారు. దేశంలో నరేంద్రమోదీ, పాలన పట్ల రాష్ట్ర ప్రజలు నీరాజనాలు పడుతున్నారని చెప్పారు.75 సంత్సరాలు పూర్తి చేసుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజల వరరామచంద్రాపురం, మండల ప్రజల,కూటమి నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మా సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్,బొర్రా సూరి,నోముల రామారావు,జనసేన పార్టీ అధ్యక్షులు ములకాల సాయి కృష్ణ, మాచర్ల వేణు బాబు, ముంజపు సాయిరాం,బాగుల అంజన్ రావు,తదితరులు పాల్గొని స్వీట్లు పంచిపెట్టారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ కి శుభాకాంక్షలు తెలియజేశారు.



## మోదీ 75వ యేట 75 మంది రక్తదాతలు - కేశంపేట్‌లో విశేషం

**మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా కేశంపేట్‌లో రక్తదాన శిబిరం**

**రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి**



( నేటి శుభోదయ ప్రతినిధి కేశంపేట్ సెప్టెంబర్ 17:): కేశంపేట్ మండల కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,మోదీ 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంలో 75 మంది రక్తదానం చేయడం ద్వారా ప్రత్యేకతను చాటారు.మండలంలోని అన్నివర్గాలవారు రక్తదానంలో పాల్గొని,దాన్ని మోదీకి అంకితం చేశారు.అదేవిధంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ:-తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం జరపకపోవడం విడ్డూరమని,అయితే కేంద్ర ప్రభుత్వం జరపడం సంతోషకరమని పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హోంశాఖ తన వద్ద ఉంచుకుని కూడా పోలీస్ స్టేషన్లలో జాతీయ పతాకాన్ని ఎగరేయకపోవడం విచిత్రమని విమర్శించారు.సర్దార్ వల్లభాయ్ పటేల్ నాటి నిజాం పాలన ముగిసిన చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేస్తూ,ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

**మోడీ జన్మదినోత్సవ సందర్భంగా మెగా రక్తదాన శిబిరం**

**రక్త దానం చేయండి ప్రాణ దాతలు అవ్వండి**




కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): భావి భారత ప్రధాని నరేంద్ర మోదీ 75 వ జన్మదినోత్సవ సందర్భంగా 75 మంది రక్త దానం చేశారు. మండల కేంద్రంలో రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు.మండల అధ్యక్షురాలు రొల్లు రాధికా గౌడ్ మాట్లాడుతూ.. దేశం కోసం దేశ అభివృద్ధి కోసం 18 గంటలు పనిచేస్తున్న నికాసైన నాయకుడు దేశం కోసం సర్వం అర్పిస్తూ ప్రపంచంలో భారతదేశాన్ని అగ్రగామిగా నిలిచిన మహోన్నతమైన వ్యక్తి మహనీయ మోడీ కోసం రక్త దానమే కాదు ప్రాణ త్యాగనికైన వెనుకడ బొమ్ము అన్ని తెలుపారు.ముఖ్య అతిథులుగా విచ్చేసిషాద్నగర్ అసెంబ్లీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సేవ పక్వాడ్ మండల ఇంచార్జ్, అందే బాబన్న,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,మండల సేవా పక్వాడ్ కన్వీనర్ కొక్కళ్ళ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో మరియు సుచిత్ర బ్లడ్ బ్యాంక్ హైదరాబాదు మరియు షాద్నగర్ బ్లడ్ బ్యాంక్ వారిచే రక్త దాన శిబిరం నిర్వహించారు.ఈ కార్ర్యమంలో కంచుకోట మహేష్, పసుల నరసింహా సొప్పరి నరసింహా , పల్లె అంజయ్య, రఘురామ్ గౌడ్ , నరేందర్ రెడ్డి,ఉదయ్ కుమార్, తిరుపతి,నరసింహ, ఐల్లయ,నరసింహ, యుగేందర్, పవన్ కుమార్ రెడ్డి,మరియురాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు, మండల పదాధికారులు , శక్తీ కేంద్ర ఇన్చార్జి లు మరియు ప్రభరీలు జిల్లా నాయకులు , బూత్ అధ్యక్షులు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని హుటాహుటిన అంబులెన్స్ లో తరలించిన పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ): బుధవారం మధ్యాహ్నం సమయంలో డిచ్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నడిపల్లి గ్రామ శివారులో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న అశోక్ గాబ్రీ (35) సంవత్సరాలు అనే వ్యక్తి అదుపుతప్పి రోడ్డు ప్రక్కన పడి పోవడం జరిగింది.అట్టి వ్యక్తికి తలకు బలమైన గాయాలు అయి తీవ్రంగా రక్తస్రావంతో బాధపడుతున్నటువంటి వ్యక్తిని అటువైపు నుంచి వెళుతున్నటువంటి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య,ఐ.పీ.ఎస్., గమనించి తన కారు ఆపి ఆ వ్యక్తిని పరామర్శించి సత్వరముగా అంబులెన్స్ కు ఫోన్ చేసి అంబులెన్స్ లో ఆ వ్యక్తిని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.ఈ సందర్భంగా డిచ్పల్లి ఎస్సై ఎం.డి.షరీఫ్,పోలీస్ సిబ్బంది తదితరులు గలరు.

## సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలకు బస్సు సౌకర్యం కల్పించిన శ్రీరాముల యాదవ్

**రామకృష్ణ రెడ్డికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసిన సుల్తాన్ పూర్ గ్రామ ప్రజలు**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం సరూర్నగర్ మండల కేంద్రంలోని సుల్తానపూర్ గ్రామ ప్రజలకు శుభవార్త!గత 6 సంవత్సరాలుగా అందుబాటులో లేని ఆర్టీసీ బస్సు సౌకర్యం ఈ రోజు నుండి తిరిగి ప్రారంభమైంది. ఈ బస్సు ప్రారంభం కోసం గ్రామ ప్రజల తరపున అనేకసార్లు ప్రయత్నాలు జరిగాయి. ముఖ్యంగా 10 రోజుల క్రితం మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్ అందెల శ్రీరాములు మిదని డిపోను అధికారులతో మాట్లాడి గ్రామ ప్రజల అవసరాన్ని వివరించారు. దాని ఫలితంగా బస్సు సౌకర్యం కల్పించడం జరిగింది. అలాగే ఈ కార్యక్రమం విజయవంతం కావడంలో రాళగుండం రామకృష్ణ రెడ్డి ప్రత్యేక చొరవ ఎంతో కీలకమైంది. ఆయన నిరంతర కృషి, పట్టుదల వల్లే ఈ రోజు సుల్తానపూర్ గ్రామానికి ఆర్టీసీ బస్సు తిరిగి వచ్చింది. గ్రామ ప్రజల తరపున అందరికీ కృతజ్ఞతలుతెలుపుతున్నాము ముఖ్యంగా మిదని డిపో మేనేజర్ కి, ఈ సౌకర్యం కల్పించడంలో సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు.సుల్తానపూర్ ప్రజల సౌలభ్యం కోసం ఇది ఒక పెద్ద విజయం!

## భవిష్యత్లో వారిపై చర్యలు తప్పవు: పిన్నెల్లి



మాచర్ల ఆర్సి ఇంచార్జ్ సెప్టెంబర్ 17:( నేటి శుభోదయ): మాచర్ల నియోజకవర్గం బుధవారం తన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వరికిపూడి సెల ప్రాజెక్టు విషయంలో టీడీపీపై తీవ్ర విమర్శలు చేశారు. జగన్ ప్రభుత్వం హయాంలోనే ప్రాజెక్టుకు అన్ని అనుమతులు వచ్చాయని, అయితే టీడీపీ దీనిని తమ ఘనతగా ప్రచారం చేసుకుంటోందని ఆరోపించారు. బ్రహ్మారెడ్డి తనపై అక్రమ కేసులు పెట్టించారని, భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమంలో

**శ్రీరాములు యాదవ్**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ - భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం అత్యంత ఘనంగా, దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, “జై తెలంగాణ %-% జై భారత్” నినాదాలతో వేదిక మార్మోగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం అనేది తెలంగాణ ప్రజల త్యాగం, పోరాటం, ధైర్యానికి చిరస్మరణీయ దినం, నిజాం పాలనను ముగించి స్వేచ్ఛ సాధించిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవాల్సిన రోజు,ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి నిలబడాలని ప్రభావవంతంగా పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి మాజీ కార్పొరేటర్ అనిత ప్రభాకర్ రమాదేవి శ్రీనివాస్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొంతం ప్రకాష్ రెడ్డి నవార్ శ్రీనివాస్ రెడ్డి కొంతం సంపత్ రెడ్డి కళ్లెం లక్ష్మారెడ్డి రావుల మల్లేష్ రాష్ట్ర నాయకులు దాల సందీప్ జిల్లా నాయకులు కుంటి భాస్కర్ అగ్రిసెట్టి సైదులు కొంత మురళీధర్ రెడ్డి జగదీశ్వర్ రాజు లోకం నర్మదా పద్మ లోకం శ్రీనివాస్ గౌడ్ మంగపతి నాయక్ సామ సుధాకర్ రెడ్డి శీను నాయక్ బంగారు రాహుల్ క్యారగారి అరవింద్ కందికంటి కిరణ్ గౌడ్ రమేష్ నాయక్ నవారు బంగారు సురేష్ రోహిత్ రెడ్డి బిట్టు చైతన్య అభిలాష్ రెడ్డి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్పొరేషన్ ప్రతినిధులు, శక్తి కేంద్రం - బూత్ అధ్యక్షులు, మహిళా మోర్చా, బీజేవైఎం నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవం తెలుపుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ భవన్ నందు జాతీయ జెండా ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ): బుధవారం ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిసిసి ప్రధాన కార్యదర్శి రామ్ భూపాల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ ను నిజాం చేరనుండి విడిపించి తెలగాణలో విలీనం చేసినందున ఈ రోజును జరుపుకుంటున్నామని,నిజాం అరాచకాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ ప్రభుత్వం పోరాడటం జరిగింది అని తెలిపారు.అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాపాలన జరుగుతుంది అని,ప్రజలకు ఎల్లప్పుడూ సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గౌడ్,జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు లింగం,జిల్లా ఎస్టి సెల్ అధ్యక్షులు యాదగిరి,జెండా గుడి చైర్మన్ ప్రమోద్,మార్కెట్ కమిటీ మెంబర్ ఈసా,మాజీ కార్పొరేటర్లు కుద్దుస్,రాజేంద్ర ప్రసాద్,నరేందర్ గౌడ్,శ్రీశైలం,ముష్ప పటేల్,నరేంద్ర సింగ్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ విమోచన దినోత్సవం కార్యక్రమంలో శ్రీరాములు యాదవ్




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ - భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బడంగ్పేట్ గ్రామంలో తెలంగాణ విమోచన దినోత్సవం అత్యంత ఘనంగా, దేశభక్తి ఉత్సాహంతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొనడం జరిగింది కార్యక్రమంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, “జై తెలంగాణ %-% జై ,ారత్” నినాదాలతో వేదిక మార్మోగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విమోచన దినోత్సవం అనేది తెలంగాణ ప్రజల త్యాగం, పోరాటం, ధైర్యానికి చిరస్మరణీయ దినం, నిజాం పాలనను ముగించి స్వేచ్ఛ సాధించిన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకోవాల్సిన రోజు,ప్రజాస్వామ్యం, స్వాతంత్ర్యం కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి నిలబడాలని ప్రభావవంతంగా పిలుపునిచ్చారు.మహేశ్వరం నియోజకవర్గం కన్వీనర్ దేవేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి రాష్ట్ర నాయకులు నడికుడ యాదగిరి మాజీ కార్పొరేటర్ అనిత ప్రభాకర్ రమాదేవి శ్రీనివాస్ పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి కొంతం ప్రకాష్ రెడ్డి నవార్ శ్రీనివాస్ రెడ్డి కొంతం సంపత్ రెడ్డి కళ్లెం లక్ష్మారెడ్డి రావుల మల్లేష్ రాష్ట్ర నాయకులు దాల సందీప్ జిల్లా నాయకులు కుంటి భాస్కర్ అగ్రిసెట్టి సైదులు కొంత మురళీధర్ రెడ్డి జగదీశ్వర్ రాజు లోకం నర్మదా పద్మ లోకం శ్రీనివాస్ గౌడ్ మంగపతి నాయక్ సామ సుధాకర్ రెడ్డి శీను నాయక్ బంగారు రాహుల్ క్యారగారి అరవింద్ కందికంటి కిరణ్ గౌడ్ రమేష్ నాయక్ నవారు బంగారు సురేష్ రోహిత్ రెడ్డి బిట్టు చైతన్య అభిలాష్ రెడ్డి రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ నాయకులు, కార్పొరేషన్ ప్రతినిధులు, శక్తి కేంద్రం - బూత్ అధ్యక్షులు, మహిళా మోర్చా, బీజేవైఎం నాయకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాకు గౌరవం తెలుపుతూ, కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బదిలీపై వెళ్తున్న తహాసిల్దార్ ను సన్మానించిన

**మాజీ జెడ్పిటిసి విశాల శ్రావణ్ రెడ్డి**



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): బదిలీపై వెళుతున్న కేశంపేట తహాసిల్దార్ ఆజాం అలీని మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రావణ్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన అధికారి తహాసిల్దార్ ఆజాం అలీ అని అన్నారు.. రెవిన్యూ సమస్యల పరిష్కారంలో విశేషమైన సేవలు అందించారన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, కేశంపేట మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన సందర్బంగా రూట్ మ్యాప్ పరిశీలించిన మాచర్ల ఎమ్మెల్యే



మాచర్ల ఆర్సి ఇంచార్జ్ సెప్టెంబర్ 17:( నేటి శుభోదయ): ఈ నెల 20, శనివారం "స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా విజనరీ లీడర్, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాచర్ల నియోజకవర్గంలో పర్యటించనున్నారు..! అందుకు సంబంధించిన ఏర్పాట్లను రూట్ మ్యాప్ ను పల్నాడు జిల్లా కలెక్టరు కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ తో



కలిసి కూటమి పార్టీల శ్రేణులు, అధికార యంత్రాంగం ముందస్తు ఏర్పాట్లపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగు సూచన చేయడం జరిగినది అనంతరం మాచర్ల లోని కస్తూర్బా గాంధీ స్కూల్ కి వెళ్లి స్కూల్ లో



స్టూడెంట్స్ ని అడిగి వారి సమస్యలను తెలుసుకొని కిచెన్ లోని వంట సరుకులు గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు ఈకార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల పట్టణ టిడిపి అధ్యక్షులు కోమెర దుర్గారావు, మార్కెట్ యార్డ్ చైర్మన్, ఆర్ డి ఒ మురళీ, మాచర్ల తహసీల్దార్ కిరణ్ కుమార్, మునిసిపల్ కమీషనర్ వేణుబాబు, యువనాయకులు అక్కిరెడ్డి జూలకంటి, మునిసిపల్ చైర్మన్ మధర్ సాహెబ్, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## శ్రీ విరాట్ విశ్వకర్మ వేడుకలలో పాల్గొన్న దంతోజి నరసింహ చారి

### రాచూలూరు గ్రామంలో.. విశ్వకర్మ వేడుకలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని రాచులురు గ్రామంలో.. డైనమిక్ లీడర్ దంతోజి నరసింహ చారి మాట్లాడుతూ... విశ్వకర్మ భగవానుడు వేదాలలో ప్రపంచ సృష్టికర్త, దేవశిల్పి, విశ్వనిర్మాతగా వర్ణించబడ్డారు. ఆయన్ని విశ్వకర్మ (అంటే విశ్వాన్ని నిర్మించేవాడు) అని పిలుస్తారు. ఋగ్వేదం (రిజివేద) ఋగ్వేదంలో విశ్వకర్మ సూక్తం (10వ మ???లము, 81%-%82 సూక్తాలు) విశ్వకర్మునికి అంకితమైంది.ఆయన్ని "విశ్వకర్మణే పూరుషాయ" అని పిలుస్తూ, సర్వవిశ్వానికి మూలకారణం, దేవతల పితామహుడుగా గౌరవించారు.వేదం ఆయన్ని ఒకే ఒక సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, సర్వకర్త అని పేర్కొంటుంది. యజుర్వేదం యజుర్వేదంలో విశ్వకర్మను విశ్వాన్ని ఐదు మూలభూతాల రూపంలో నిర్మించినవాడు అని చెబుతుంది.దేవతలకు శిల్పం, యజ్ఞవేదికలు,దివ్యాయుధాలు అందించిన శిల్పి ఆయన. అథర్వవేదం అథర్వవేదం విశ్వకర్ముని సర్వశక్తిమంతుడు, విశ్వ రూపి అని వర్ణిస్తుంది. ఆయన్ని ప్రథమ శిల్పి (ఫస్ట్ ఆర్కిటెక్ట్)గా, విశ్వ రూప దర్శనం కలిగిన వాడిగా పేర్కొంటుంది.సామవేదం సామవేదంలో ఆయన్ని ప్రజాపతి స్వరూపుడు, సృష్టి ధాతాగా గుర్తించారు. విశ్వాన్ని నిర్మించడమే కాకుండా, దానిని కాపాడేవాడిగా కూడా వర్ణించారు.వేద సారాంశం: విశ్వకర్ముడు సృష్టి, స్థితి, లయలకు మూలాధారం. దేవతలకు యుద్ధాయుధాలు, విమానాలు, రథాలు, వాసాలు ఇచ్చిన దేవశిల్పి. వేద వాక్కులే ఆయన్ని స్తుతించే యజ్ఞాలు. విశ్వకర్ముడు ఒకే ఒక సత్యస్వరూపుడు, ఆయన నుండి విశ్వం ఉద్భవించింది. కాబట్టి, వేదాలు శ్రీ విరాట్ విశ్వకర్మ భగవానుని సర్వకార్యాల మూలకర్త, విశ్వనిర్మాణ శిల్పి, దేవతలకన్నా పై స్థాయిలో ఉన్న మహా శక్తిగా ప్రతిపాదిస్తున్నాయి.

## జాతీయ నిరుద్యోగ దినోత్సవంలో యువజన కాంగ్రెస్ ప్రత్యేక నిరసన

### తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి ఇచ్చిన పిలుపునకు స్పందిస్తూ యువజన కాంగ్రెస్ రాజేంద్రనగర్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గొట్టె గోపాల కృష్ణ యాదవ్ ఒక ప్రత్యేక నిరసన ప్రదర్శన.






రాజేంద్ర నగర్,సెప్టెంబర్ 17(నేటిశుభోదయ): నిరసనలో భాగంగా,ఆయన టీ వడ్డించారు,పకోడీలు మరియు సమోసాలు తయారు చేశారు.నిరుద్యోగ సమస్యను ఎత్తిచూపడానికి ఆటోరిక్షా నడిపారు.ఈ సందర్భంగా గోపాల కృష్ణ యాదవ్ మాట్లాడుతూ.. దేశంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగింది. ప్రధానమంత్రి మోడీ ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలను హామీ ఇచ్చి,దేశ యువతను మోసం చేశారు.కానీ వాస్తవానికి, యువత నిరాశలో మునిగిపోయారు.యువత ఉద్యోగాలు డిమాండ్ చేసినప్పుడు,'పకోడీలు అమ్మమని' చెప్పడం చాలా అనుచితం,ఈ బిజెపి ప్రభుత్వ ఉదాసీనతను ప్రతిబింబిస్తుంది. ప్రభుత్వం తన వాగ్దానాలను విస్మరించడం కొనసాగిస్తే మరియు సరైన ఉపాధి అవకాశాలను సృష్టించడంలో విఫలమైతే,రాబోయే రోజుల్లో యువజన కాంగ్రెస్ తన నిరసనలను తీవ్రతరం చేస్తుందని ఆయన హెచ్చరించారు.

## తుమ్మలూరు గ్రామంలో... ఘనంగా విశ్వకర్మ పూజ వేడుకలు

### ముఖ్య అతిథులుగా కదారి జంగయ్య యాదవ్, మద్ది కరుణాకర్ రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని తుమ్మలూరు గ్రామంలో...జై విశ్వకర్మ జై జై విశ్వకర్మ బుధవారం విశ్వకర్మ మనుమయ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ విశ్వకర్మ పూజ మహోత్సవం నిర్వహించడం జరిగింది ఈ పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కదారి జంగయ్య యాదవ్ మద్ది కరుణాకర్ రెడ్డి కబడి చైర్మన్ ఆమనగంటి ప్రశాంత్ రెడ్డి సిహెచ్ మహేందర్ రెడ్డి పులిగిల్ల గోవర్ధన చారి కటికల శ్రీహరి విద్యాసాగర్ రెడ్డి తుమ్మలూరు సెక్రటరీ అలివేలు ఏఎస్ఐ రమేష్, ఎం.డి. మెహబూబ్, అలాగే ఇతరులు ప్రముఖులు భక్తులు గ్రామస్తులు నాయకులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి అన్న ప్రసాద దాతలుగా వేములకొండ కృష్ణాచారి వేములకొండ కలమ్మ పాలోజు కుమార చారి పాలోజు సంధ్య ఉన్నారు ఇట్టి కార్యక్రమం సంఘం అధ్యక్షుడు పాలోజు శంకరాచారి ప్రధాన కార్యదర్శి వేములకొండ ప్రసాద్ చారి ఉపాధ్యక్షుడు పాలోజు అశోక్ చారి కోశాధికారి పాలోజు వీరాచారి ప్రచార కార్యదర్శి పాలోజు యాదయ్య చారి అధ్యక్షుడు పాలోజు రవీందర్ చారి పాలోజు కృష్ణ చారి వేములకొండ బాలా చారి పాలోజు మధు చారి పాలోజు శివచారి, పాలోజు మాధవాచారి మరియు తదితరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు

# తెలంగాణ పోరాట యోధుల పటిమను భావి తరాలకు తెలియజేయాలి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ): తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో అధ్యక్షులు దినేష్ కులాచారితో కలిసి అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ





త్రివర్ణ పతకాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు 1947 ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్రం లభించి దేశం నలుమూలల సంబరాలు జరుపుతుంటే దేశం నడిబొడ్డున ఉన్న హైదరాబాద్ సంస్థానం మాత్రం ఆనాడు నిజాం నిరంకుశ పాలనలో బందీగా ఉండటం జరిగిందన్నారు.కాసిం రాజ్వీ లాంటి క్రూర మృగాలు మన తెలంగాణ ఆడబిడ్డల మానాలు దోచుకుని బట్టలిప్పి బతుకమ్మ ఆడించిన సందర్భంలో ఎదురు తిరిగిన ఎందరో తెలంగాణ సాయుధ పోరాట వీరులను సజీవంగా దహనం చేసిన దుర్మార్గుడు నిజాం నవాబు అని అన్నారు.పోరాడితే పోయేది ఏమీ లేదని,భూమి కోసం,భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కోసం,నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రాంజీగోండ్,దొడ్డి కొమురయ్య,చాకలి ఐలమ్మ,దాశరథి కృష్ణమాచార్యులు,షోయబుల్లా ఖాన్ ఎందరో మహనీయులు నిజాంకు ఎదురుతిరిగి ప్రాణాలు అర్పించారని అన్నారు.తెలంగాణ బిడ్డల ఆత్మగోషాను అర్థం చేసుకున్న సర్దార్ వల్లభాయ్ పటేల్ 1948 సెప్టెంబర్ 13న ఆపరేషన్ పోలో (పోలీస్ యాక్షన్ )తో నిజాం మేడలు వంచి,నిజాం కబంద హస్తల నుండి తెలంగాణ ప్రజలకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. తెలంగాణ బిడ్డలకు 1948 సెప్టెంబర్ 17న నిజమైన స్వాతంత్రం ల బి ం చి ం ద ని పేర్కొన్నారు.తెలంగాణ బిడ్డల ఆత్మగౌరవనికి ప్రతీక అయినా సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపకుండా గత ప్రభుత్వం బి ఆర్ ఎస్,ఇప్పటి కాంగ్రెస్ తెలంగాణ బిడ్డల ఆత్మ గౌరవాన్ని ఓ వర్గం దగ్గర తాకట్టు పె డ ు తు న్నా య ని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం తెలంగాణ సాయుధ పోరాట యోధుల త్యాగాలను గుర్తించి,తెలంగాణ బిడ్డల ఆత్మ గౌరవాన్ని కాపాడేందుకు సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు అధికారికంగా నిర్వహించడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేసారు.నిజాం నవాబు నిరంకుశ పాలనకు ఎదురుతిగిన తెలంగాణ పోరాట వీరుల పటిమను భావి తరాలకు తెలియజే యాలన్నారు. నిజాం ఆనవాళ్ళను పూర్తిగా చేరిపివేయాలి అందులో భాగంగా నిజామాబాదును ఇందూర్ జిల్లాగా పేరు మార్చాలని డిమాండ్ చేసారు.తెలంగాణ ఉద్యమానికి ఉపిరి పోసిన ఉస్మానియా యూనివర్సిటీ,నిజాం కళాశాల పేర్లు మార్చి నిజాంకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలు అర్పించిన తెలంగాణ బిడ్డల పేర్లు పెట్టాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బీజేపీ నాయకులు న్యాలం రాజు,జిల్లా ఉపాధ్యక్షులు పాలేపు రాజు,జిల్లా కార్యదర్శి జోతి,జిల్లా బీజేపీ నాయకులు,బీజేపీ మండల అధ్యక్షులు,నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆనాటి దొరలకు వ్యతిరేకంగా దొరల గడీలను కూల్చిన పోరాటం

### సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి వర్గ సభ్యుడు ఆలంపల్లి జంగయ్య. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, వారోత్సవాలు చింతపట్ల గ్రామంలో నిర్వహించారు.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి సెప్టెంబర్ 17: యాచారం మండల పరిధిలోని చింతపట్ల గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నిర్వహించిన సందర్భంగా ఆలంపల్లి జంగయ్య మాట్లాడుతూ. భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి నుంచి విముక్తి కోసం నాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం జరిగిందని ఈ పోరాటాన్ని మతోన్మాద బిజెపి, ఆర్ఎస్ఎస్ లు వక్రీకరిస్తూ హిందూ-ముస్లిం వివాదంగా ప్రచారం చేయటం సరైనది కాదని అన్నారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అనేక విజయాలు సాధించారని కానీ నేడు బిజెపి ఆర్ఎస్ఎస్ లు పోరాట వాస్తవాలను వక్రీకరిస్తున్నాయి. అలా చేస్తే తిరుగుబాటు తప్పదని అన్నారు .తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో అనేక విజయాలు సాధించింది. 3000 గ్రామాల్లో గ్రామ రాజ్యాలు నిర్మించింది. పది లక్షల ఎకరాల భూములు పంచారు. కూలి పెంచారు .వెట్టి చాకిరి విముక్తి చేశారు. వడ్డీ అప్పులు రద్దు చేశారు. ఎందరో మహానుభావులు అసమాన ధైర్య సాహసాలు త్యాగాలు చేశారు. ఈ ప్రాంత ప్రజలు నేడు కొంతైనా మెరుగైన జీవితం గడుపుతున్నారంటే నాటి ఆ పోరాటమే కారణమని అన్నారు. నిజాం కు జామిందార్లు, జాగిర్దారులు, దేశ్ముకులు, పటేళ్లు, పట్వారిలు ఊడిగం చేశారు. వీరి దౌర్జన్యాలు పరాకాష్టకు చేరడం వల్లే తెలంగాణ సాయుధ పోరాటం ఆవిర్భవించింది అన్నారు. చాకలి ఐలమ్మ పోరాటం నేడు అందరికీ ఆదర్శమని నాడు ఐలమ్మ భూ పోరాటం అనేక గుణపాటాలను నేర్పిందని ధైర్య సాహసాలతో వీర వనిత ఆ ఉద్యమానికి ఒక గుర్తుగా మిగిలింది అన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు మాచర్ల పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్17:( నేటి శుభోదయ): స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20న మాచర్లకు విచ్చేయనున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటన దృష్ట్యా ముందస్తు ఏర్పాట్లను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా బుధవారంపరిశీలించారు. అనంతరం మున్సిపల్‌శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి, సీఎం పర్యటనకు సంబంధించి శుభ్రత, రహదారులు, భద్రత, వసతి తదితర



ఏర్పాట్లు సమయానికి పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఉన్నత అధికారులు పాల్గొన్నారు

## యుగపురుషుడు నరేంద్ర మోదీ - అర్బన్ ఎమ్మెల్యే



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: సెప్టెంబర్ 17 (నేటి శుభోదయ): భారతదేశ ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా ఇందూర్ జిల్లా కేంద్రంలో బిజెపి శ్రేణులు నిర్వహించిన పలు సేవా కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా ఇందూర్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.అనంతరం మీడియాతో మాట్లాడుతు భారతమాత ముద్దుబిడ్డ మూడోసారి భారతదేశ ప్రధానిగా సేవాలాందిస్తున్న నరేంద్రమోదీ నేడు ప్రపంచ స్థాయి నాయకునిగా ఎదగడం భారతీయులంతా గర్వించదగ్గ విషయం అని అన్నారు.ఆ మహనీయుని జన్మదినం సందర్భంగా భారతీయ జనతా పార్టీ సేవ పక్వాడ కార్యక్రమాలు దేశమంతట నిర్వహించడం జరుగుతుందన్నారు.అందులో భాగంగా ఇందూర్ జిల్లాలో మొదటి రోజు జిల్లా పార్టీ కార్యాలయంలో రక్తదాన శిబిరం,ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు,రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు.భారతదేశన్ని విశ్వగురువుగా నిలబెట్టలనే



సంకల్పంతో,భారతదేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్న నరేంద్రమోడీ జన్మదినానికి జిల్లా వ్యాప్తంగా సేవకార్యక్రమాలు నిర్వహించి నరేంద్రమోడీకి బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.నిరంతరం భారతమాతకు సేవలాందిస్తున్న ఆ మహనీయులు ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతో భగవంతుని ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగోళ్ళ లక్ష్మి నారాయణ,బీజేపీ నాయకులు న్యాలం రాజు,రానాదీష్,మండల అధ్యక్షులు నాగరాజు,బీజేపీ ఓబీసీ నాయకులు స్వామి యాదవ్,గిరి బాబు,డాక్టర్ రాఘవేంద్ర,ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది,బీజేపీ నాయకులు ఆనంద్,పవన్ ముందడ,సంజయ్ పురోహిత్,చిరంజీవి,మరవర్ కృష్ణ,మఠం పవన్,నరేష్ గౌడ్,మున్నా,తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట లో ఘనంగా ప్రజాపాలన దినోత్సవ వేడుకలు



### హాజరైన మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, అధికారులు

కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): ప్రజా పాలన దినోత్సవం సందర్భంగా కేశంపేట మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ మరియు తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించిన ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, తహశీల్దార్ ఆజాం అలీ ఖాన్ పాల్గొన్న మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, మాజీ సర్పంచులు యెన్నం శ్రీధర్ రెడ్డి, తలసాని వెంకట్ రెడ్డి, అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీఓ అధికారులు, నాయకులు.

## స్వస్త్ నారీ.. స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో మాచర్ల ఎమ్మెల్యే



మాచర్ల ఆర్ సి ఇంచార్జ్ సెప్టెంబర్ 17:( నేటి శుభోదయ): " స్వస్త్ నారీ.. స్వశక్త్ పరివార్ అభియాన్ " కార్యక్రమంలో భాగంగా మాచర్ల ప్రభుత్వాసుపత్రిలో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో పాల్గొని, మహిళలకు అందుతున్న వైద్య



సేవలు గురించి వైద్యులను అడిగి తెలుసుకుని అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్ ని పరిశీలించి స్టాల్స్ వారితో కలిసి మతమానతిలో మన మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఈకార్యక్రమంలో వడ్డెర వెల్ఫేర్ మరియు కార్పొరేషన్ డైరెక్టర్ కొమెరా దుర్గారావు రాష్ట్ర ఎస్ టి సెల్ కార్యదర్శి ధారు నాయక్ హాస్పిటల్ సూపరింటెండెంట్ చారి మరియు హాస్పిటల్ సిబ్బంది టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీవిరాట్ విశ్వ కర్మ,యజ్ఞ జయంతి మహోత్సవ వేడుకలో

### డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి.





రాజేంద్రనగర్,సెప్టెంబర్17(నేటి శుభోదయ): మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని శ్రీవిరాట్ విశ్వ కర్మ,యజ్ఞ జయంతి మహోత్సవ వేడుకలను పురస్కరించుకొని శాంతి నగర్ లో విశ్వ కర్మ దేవాలయంలో ప్రత్యేక పూజ,హోమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి దేవాలయాల కమిటీ సభ్యులతో కలిసి పాల్గొనడం జరిగింది.ప్రజలందరికీ విరాట్ విశ్వ కర్మ యజ్ఞ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.విశ్వకర్మ జయంతి ఉత్సవాలను దేశ వ్యాప్తంగా ఘనంగా జరుపుకునే విధంగా ఒక పండుగ వాతావరణ కల్పించింది ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు.అదే విధంగా స్వామి చల్లని ఆశీస్సులు,దీవెనలు ఎల్లపుడు ప్రజలందరి పై ఉండాలని ఆకాంక్షించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాసాచారి,ఆలయ ప్రధాన కార్యదర్శి కసోజు మాధవ చారి,దేవాలయ కమిటీ సభ్యులు పులిగిల్ల జ్ఞానేశ్వర్ చారి,రాంపల్లి రవీందర్ చారి తదితరులు పాల్గొన్నారు.

## కందుకూరు మండల కేంద్రంలో.. నిరసన కార్యక్రమం

### నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా 11 సంవత్సరాల లో రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేయని కారణంగా నిరసనలు మండల అధ్యక్షులు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిరసనలు



**( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం సెప్టెంబర్ 17:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ కందుకూరు మండల అధ్యక్షుడు సౌడపు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా 11 సంవత్సరాల లో రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వనందుకు యువతను మోసం చేసినందుకు నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో నాయకులు బంటారం శ్రీనివాస్ గౌడ్. రాజశేఖర్ రెడ్డి. ఫయాజ్.యూత్ కాంగ్రెస్ కందుకూరు కొత్తగూడ గ్రామ శాఖ అధ్యక్షులు బురాన్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.**

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620